# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 249 | హైదరాబాద్ | శనివారం 28-03-2026 | పేజీలు : 12 | వెల : 1.00



11లో

ఇరాన్‌తో యుద్ధంలో
మేం పూర్తిగా గెలిచాం: ట్రంప్



## భద్రాచలంలో ఘనంగా సీతారాముల కళ్యాణం..

- భద్రాచలంలో సీతారాముల కళ్యాణానికి సతీసమేతంగా హాజరైన సీఎం రేవంత్ స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పణ ఆలయ విస్తరణలో భాగంగా రూ.351 కోట్ల పనులకు శంకుస్థాపన

11లో

## సీఎంలతో ప్రధాని మోదీ సమావేశం... టీమిండియా స్ఫూర్తితో పనిచేయాలని దిశానిర్దేశం

- పశ్చిమాసియా సంక్షోభంపై సీఎంలతో ప్రధాని మోదీ సమీక్ష
- ఇంధన సరఫరా, నిత్యావసరాలపై రాష్ట్రాల సన్నద్ధతపై చర్చ
- ఎన్నికల కోడ్ కారణంగా పలు రాష్ట్రాల సీఎంలు భేటీకి దూరం

11లో




11లో

పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ వ్యాఖ్యలపై


## భారత్ మండిపాటు

- పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ వ్యాఖ్యలపై భారత్ తీవ్ర అభ్యంతరం
- ఇరాన్ సానుభూతిపరులు అక్కడికే వెళ్లాలంటూ మునీర్ వ్యాఖ్యలు
- ఇది మైనారిటీలను అణచివేసే చర్యేనన్న భారత విదేశాంగ శాఖ
- పాక్‌లో మైనారిటీల సంఖ్య తగ్గడమే ఇందుకు నిదర్శనమని స్పష్టీకరణ

## లఢఖ్ లో భారీగా మంచు తుపాను.. ఆరుగురి మృతి

- జోజిలా పాస్ వద్ద విరిగిపడిన మంచు చరియలు
- హిమపాతంలో చిక్కుకుని ఆరుగురు మృతి, ఐదుగురికి గాయాలు
- శ్రీనగర్‌లేహ్ జాతీయ రహదారిపై నిలిచిపోయిన రాకపోకలు
- సహాయక చర్యల్లో ఐదుగురిని కాపాడిన అధికారులు

11లో




11లో

డ్రోన్లు, క్రూయిజ్ క్షిపణులను వేటాడే

## 'తుంగుస్కా'


- రష్యాతో రూ. 445 కోట్ల విలువైన రక్షణ ఒప్పందం కుదుర్చుకున్న భారత్
- సైన్యం కోసం అదనపు తుంగుస్కా క్షిపణి వ్యవస్థల కొనుగోలు
- డ్రోన్లు, హెలికాప్టర్ల నుంచి రక్షణకు ఈ వ్యవస్థల వినియోగం
- వాయు రక్షణ సామర్థ్యాన్ని మరింత పెంచుకోవడంపై భారత్ దృష్టి



## ఇరాన్‌పై దాడులు తీవ్రతరం చేస్తాం

- పౌర ప్రాంతాలపై దాడులు వద్దని కోరుతున్నామన్న కాట్జ్
- ఇరాన్ మాత్రం దాడులు ఆపడం లేదని ఆగ్రహం
- అందుకే దాడులు తీవ్రతరం చేస్తామని కాట్జ్ హెచ్చరిక

11లో



11లో

## అయోధ్యలో అద్భుతం బాలరాముడి నుదుటిపై 'సూర్య తిలకం'

- సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు నుదుటిపై ప్రసరించిన సూర్య కిరణాలు
- అద్దాలు, కటకాల వ్యవస్థతో ఈ ఘట్టాన్ని సాకారం చేసిన శాస్త్రవేత్తలు
- అద్భుత దృశ్యాన్ని వీక్షించేందుకు తరలివచ్చిన లక్షలాది భక్తులు

## చమురు కంపెనీలకు చెక్ పెట్టిన కేంద్రం..

ఇంధన ఎగుమతులపై పన్ను భారీగా పెంపు


11లో


11లో

## కఠిన సమయాల్లోనే.. నాయకత్వ పటిమ తెలుస్తుంది

- పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం తగ్గింపు
- కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించిన సీఎం చంద్రబాబు
- ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రశంసల వర్షం

భారతశక్తి

# మహిళా లీడర్లు కావలెను

తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక భారీ మార్పు రాబోతోంది. నియోజకవర్గాల పునర్విభజనతో పెరగనున్న సీట్లు , మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులోకి రానుండటంతో, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాజకీయ యవనికపై మహిళా నేతల హవా మొదలుకానుంది. ఇప్పటి వరకు పురుషాధిక్య రాజకీయాల్లో అవకాశాల కోసం ఎదురుచూసిన ఎంతో మంది చైతన్యవంతులైన మహిళలకు ఇది నిజంగానే గోల్డెన్ టైమ్ అని చెప్పవచ్చు. ప్రతి ముగ్గురు ఎమ్మెల్యేలలో ఒకరు కచ్చితంగా మహిళా నేతే ఉండబోతుండటంతో, ఇరు రాష్ట్రాల్లోని ప్రధాన పార్టీలు ఇప్పటి నుంచే మహిళా కేడర్‌ను సిద్ధం చేసే పనిలో పడ్డాయి. 2029 అసెంబ్లీ ఎన్నికలు.. నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే జరగడం ఖాయంగా కనిపిస్తోంది. దీంతోపాటు 33 శాతం మహిళా రిజర్వేషన్లు కూడా అమలు కానున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. ముఖ్యంగా అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో ఏ ఇద్దరు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసినా పెరగబోయే స్థానాలు, మహిళా రిజర్వేషన్? కింద దక్కబోయే సీట్లపైనే చర్చించుకుంటున్నారు. నియోజకవర్గాల పునర్విభజనతో రాష్ట్రంలో ఇప్పుడున్న 119 అసెంబ్లీ సీట్లు 179కి పెరగనున్నాయి. 33 శాతం విమెన్ ?రిజర్వేషన్ అమలైతే తెలంగాణలో వారికి ఏకంగా 59 సీట్లు దక్కనున్నాయి. మహిళలకు ఇంత పెద్ద సంఖ్యలో అసెంబ్లీ సీట్లు రిజర్వుకానుండడంతో పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు తమ కుటుంబాల్లోని మహిళలకు రెండో సీటుపై ఇప్పటి నుంచే కన్నేస్తున్నారు. ఆ దిశగా భార్య, కూతు రు, కోడలుతో రాజకీయ పరిచయ కార్యక్రమం చేయిస్తున్నారు. పండుగలు, పబ్బాలు, ఇతర శుభ కార్యాలను పురస్కరించుకొని ఆయా నియోజకవర్గాల్లో ప్రజలకు శుభాకాంక్షలు చెపుతూ ఫ్లెక్సీలు, హోర్డింగ్?లు, కటౌట్లు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో వీటిపై జనాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. ప్రస్తుత అంచనాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ సీట్లు 50 శాతం పెరిగితే అందులో సుమారు 80 స్థానాలు మహిళలకే కేటాయించాల్సి ఉంటుంది. అలాగే తెలంగాణలో 60 స్థానాలు మహిళలకు రిజర్వ్ అవుతాయి. అంటే రెండు రాష్ట్రాల్లో కలిపి సుమారు 140 మందికి పైగా మహిళా ఎమ్మెల్యేలు చట్టసభల్లో అడుగుపెట్టబోతున్నారు. గతంలో కేవలం 10 నుంచి 15 శాతం లోపే ఉన్న మహిళా ప్రాతినిధ్యం, ఇప్పుడు ఏకంగా 33 శాతానికి పెరగడం రాజకీయ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేయనుంది. గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు ఉన్నప్పటికీ, చాలా చోట్ల భర్తలు లేదా కుటుంబ సభ్యులు ప్రాక్సీ లుగా పాలన సాగించేవారు. కానీ, అసెంబ్లీ స్థాయికి వచ్చేసరికి పరిస్థితి భిన్నంగా ఉండబోతోంది. ప్రస్తుతం సోషల్ మీడియా వాడకం, పెరిగిన విద్యావంతుల సంఖ్య, మహిళల్లో వచ్చిన రాజకీయ చైతన్యంతో సొంతంగా ఎదిగే నేతలకే ప్రాధాన్యత పెరగనుంది. పార్టీలు కూడా కేవలం డమ్మీ అభ్యర్థులను కాకుండా, ప్రజల్లో పట్టున్న, సొంతంగా గెలవగల సామర్థ్యం ఉన్న మహిళా నేతలకే టికెట్లు ఇచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన పార్టీలైన టీడపీ, వైఎస్సార్‌సీపీ, జనసేన, బీఆర్ఎస్, కాంగ్రెస్ , బీజేపీలలో ద్వితీయ శ్రేణి మహిళా నాయకత్వం బలంగా ఉంది. నియోజకవర్గాల్లో పార్టీ కార్యకలాపాలు నిర్వహించడం, ప్రజా సమస్యలపై గళం విప్పడం వంటి పనుల్లో మహిళలు చురుగ్గా పాల్గొంటున్నారు. రాబోయే ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖచ్చితం కావడంతో, ఇప్పటి వరకు తెర వెనుక ఉండి పనిచేసిన మహిళా నేతలు ఇప్పుడు నేరుగా ప్రజల ముందుకు వచ్చి తమ నాయకత్వ లక్షణాలను నిరూపించుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఇది రాజకీయాల్లో ఒక రకమైన వడపోతకు దారితీసి, అసలైన సమర్థులైన మహిళా నేతలను బయటకు తీస్తుంది. మహిళా రిజర్వేషన్ల వల్ల కేవలం లింగపరమైన ప్రాతినిధ్యమే కాకుండా, సామాజిక సమీకరణాలు కూడా మారుతాయి. రిజర్వ్‌డ్ నియోజకవర్గాల్లో మహిళా నేతల ఎంపిక కోసం పార్టీలు కొత్త వ్యూహాలను రచించాల్సి ఉంటుంది. మహిళా ఓటర్లు అత్యధికంగా ఉన్న తెలుగు రాష్ట్రాల్లో, ఒక మహిళా నేత ఎన్నికల బరిలో ఉంటే మహిళా ఓటింగ్ శాతం పెరగడమే కాకుండా, విద్య, ఆరోగ్యం, తాగునీరు వంటి మౌలిక సమస్యలపై చర్చ ఎక్కువగా జరుగుతుంది. ఇది రాజకీయాల్లో క్వాలిటీ ని పెంచుతుందనడంలో సందేహం లేదు. తెలుగు రాష్ట్రాల్లో మహిళా నేతలకు రాబోయే ఐదేళ్లు అత్యంత కీలకం. అవకాశాల కోసం ఎదురుచూసే దశ నుంచి, అవకాశాలను శాసించే దశకు వారు చేరుకోబోతున్నారు. పార్టీలు కూడా తమ గెలుపు గుర్రాలను వెతుక్కునే క్రమంలో మహిళా అనుబంధ విభాగాలను బలోపేతం చేస్తున్నాయి. చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం వల్ల పాలనలో మానవత్వం, పారదర్శకత పెరుగుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ మార్పు కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, సమాజంలోని అన్ని రంగాల్లో మహిళల సాధికారతకు బాటలు వేయనుంది.

# రాజధానిగా రాజముద్ర..

అమరావతి, మార్చి 27,

వేల కోట్లతో నవ్యాంధ్ర రాజధాని నిర్మాణం. మిషన్ మోడ్‌లో పనులు. పెద్ద పెద్ద టవర్లు. ఇంటర్నేషనల్ లెవల్ స్టాండర్డ్స్‌తో నిర్మాణాలు. ఇలా ఏడాదిన్నరగా అమరావతి అన్‌స్టాపబుల్ అన్నట్లుగా దూసుకెళ్తోంది. గతానికి మించి కొత్త కలతో కళకళలాడటమే కాదు..సరికొత్తగా రూపుదిద్దుకుంటోంది. కానీ




ఒక్కటే బాకీ ఉంది. అదే రాజధాని రాజముద్ర. రాజముద్ర పడితే ఇక నో ప్రాబ్లమ్. ఇటు రైతులు..అటు సీఎం చంద్రబాబు అందరి మదిలో ఉన్నమాట ఇది. ఇందుకోసం కూటమి సర్కార్ చేసిన ప్రయత్నాలన్నీ ఫైనల్ స్టేజ్‌కు చేరి..అమరావతికి హోదా దక్కేందుకు రూట్ క్లియర్ అవుతోంది. కూటమి సర్కార్ ప్రెజర్..కేంద్ర ప్రభుత్వ చర్యలు అన్నట్లుగా డెవలప్‌మెంట్ నడిచింది. కానీ సడెన్‌గా ఏపీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం అంటూ నోటిఫికేషన్ రిలీజ్ అయింది. ఈ నెల 28న ఏపీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశమై..ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని గుర్తించాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానం చేయనుంది. ఆ తీర్మానానికి గవర్నర్ ఆమోదం తెలిపిన వెంటనే నోటిఫికేషన్ జారీ కానుంది. దాన్ని కేంద్రానికి పంపించనుంది ఏపీ సర్కార్. ప్రస్తుత పార్లమెంట్ సెషన్‌లోనే విభజన చట్ట సవరణ బిల్లు పెట్టి..అమరావతిని ఏపీ రాజధానిగా బిల్ పాస్ చేయనున్నారు. అయితే రాజధానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపితే చాలు అంటున్నారు. కానీ ఫ్యూచర్‌లో సమస్యలు రాకుండా ఉండాలంటే అసెంబ్లీలో తీర్మానం చేయడమే బెటర్ అని భావిస్తున్నారట. పీఎంవో నుంచి అందిన సూచనల ప్రకారమే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు పెట్టి తీర్మానం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారట. అమరావతిని రాజధానిగా గుర్తిస్తూ రాష్ట్ర విభజన చట్టంలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి కేంద్రం ఇప్పటికే సానుకూలంగా స్పందించింది. కేంద్రం డౌట్స్ అన్నింటిని క్లారిఫై చేసిన ఏపీ ప్రభుత్వం పూర్తి సమాచారాన్ని అందజేసింది. ఈ క్రమంలోనే ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే రాష్ట్ర విభజన చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం..ఏపీ అసెంబ్లీ నుంచి ప్రత్యేక తీర్మానం కోరినట్లు తెలుస్తోంది. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం విభజిత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే కొత్త రాజధానిని ఎంచుకోవాలి. 2014 జూన్ 2ను అపాయింటెడ్ డేగా నిర్ణయిస్తూ, రెండు రాష్ట్రాలకు పదేళ్ల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంటుందని చెప్పారు. ఇప్పటికే నిర్దేశిత పదేళ్ల కాలం పూర్తయింది. ఈలోపే ఏపీ ప్రభుత్వం కొత్త రాజధాని ఏర్పాటు చేసుకుంది. అయితే దానికి చట్టబద్ధత లేదని అపోహలున్నాయి. 2015 ఏప్రిల్ 23నే అప్పటి ప్రభుత్వం రాజధాని అమరావతి అంటూ జీవో 97ను జారీ చేసింది. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల పేరిట హైడ్రామా నడిచింది. 2024 ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చాక..మళ్లీ రాజధాని పనులు స్పీడ్ అయ్యాయి. ఈ క్రమంలోనే రాజధాని రైతుల నుంచి ప్రధాన డిమాండ్ ఒకటి వినిపిస్తూ వస్తోంది. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తే..ఫ్యూచర్‌కు ఢోకా ఉండదని వాళ్లు సీఎం చంద్రబాబును రిక్వెస్ట్ చేశారు. భవిష్యత్‌లో ఎవరు అధికారంలో ఉన్నా..రాజధానిని మార్చడానికి వీల్లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. అయితే అమరావతిని రాజధానిగా గుర్తించే చట్టసవరణ బిల్లును ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఆమోదింపజేయాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలుస్తోంది. మొన్నటి కేంద్ర క్యాబినెట్ సమావేశంలోనే ఏపీ రాజధాని బిల్లును ఆమోదిస్తారని ప్రచారం జరిగింది. కానీ అసెంబ్లీ తీర్మానం లేకుండా బిల్లును ఆమోదించలేమని కేంద్ర న్యాయశాఖ చెప్పడంతో..లాస్ట్ మినిట్‌లో పక్కన పెట్టినట్లుగా టాక్ నడుస్తోంది. 28న అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి పంపిన తర్వాత..ఏప్రిల్ 1న కేంద్ర క్యాబినెట్ భేటీలో బిల్లును ఆమోదించి అదే రోజు పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ఆ తర్వాత రాష్ట్రపతి రాజముద్రతో గెజిట్ రిలీజ్ చేస్తారని అంటున్నారు.

# కొత్త నేతల కోసం పార్టీల ఎదురుచూపులు

విజయవాడ, మార్చి 27,

ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరమైన పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఒకవైపు వైసీపీలో నాయకత్వాన్ని ప్రశంసించే వారు కొందరైతే, క్షేత్రస్థాయిలో కష్టపడి పని చేసే వారు మరో వర్గంగా కనిపిస్తున్నారు. అదే పరిస్థితి టీడీపీ లో కూడా కనిపిస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురించి, మంత్రి నారా లోకేష్ గురించి ఎక్కువగా పొగిడే నాయకులు ఒకవైపు ఉంటే, నిశ్శబ్దంగా పని చేసే వారు మరోవైపు ఉన్నారుఇటీవల చంద్రబాబు నాయుడు కూడా ఈ విషయంపై స్పందిస్తూ, మాటలకంటే పని చేసే వారినే పార్టీ గుర్తిస్తుందని స్పష్టం చేశారు. మీడియా ముందు విమర్శలు చేయడం, ప్రత్యర్థి పార్టీలపై దాడి చేయడం ద్వారా మైలేజ్ పొందే ప్రయత్నాలను ఆయన తప్పుపట్టారు. ఇదే సమయంలో వైసీపీ)లో ఇలాంటి మందలింపులు బయటకు రావడం లేదు అనే అభిప్రాయం వినిపిస్తోంది. ఇక దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన అంశం కూడా ఇప్పుడు కీలకంగా మారింది. దాదాపు 50 శాతం వరకు నియోజకవర్గాలు పెరిగే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా సుమారు 88 అసెంబ్లీ స్థానాలు, 12 పార్లమెంట్ స్థానాలు పెరిగే అవకాశముందని వార్తలు వస్తున్నాయి. ఈ మార్పుల నేపథ్యంలో పార్టీలకు కొత్త నాయకుల అవసరం తప్పనిసరిగా మారింది. అయితే ఇక్కడే అసలు సమస్య కనిపిస్తోంది. బాగా చదువుకున్న నాయకులను ఎంపిక చేయాలని అనుకుంటే, అలాంటి వారి సంఖ్య చాలా తక్కువగా ఉంది. మరోవైపు సాధారణ స్థాయి నాయకులు ఉన్నా, వారిలో సామర్థ్యం ఎంత అనే ప్రశ్న ముందుకు వస్తోంది. కేవలం పొగడ్తలు చెప్పే వారిని ప్రోత్సహిస్తే భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. క్షేత్రస్థాయిలో జెండా మోస్తూ పని చేసే కార్యకర్తలకు అవకాశాలు ఇవ్వాలనే ఆలోచన కూడా ఉంది. కానీ అక్కడ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇచ్చే సిఫారసులు కూడా కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ కారణంగా సరైన వ్యక్తిని ఎంపిక చేయడం పార్టీలకు సవాల్‌గా మారింది. ప్రతి నియోజకవర్గంలో పరిస్థితులు ఒకేలా లేకపోవడం కూడా సమస్యను పెంచుతోంది. కొన్ని జిల్లాల్లో నాయకుల సంఖ్య ఎక్కువగా ఉండగా, మరికొన్ని ప్రాంతాల్లో సరైన నాయకత్వం కొరతగా ఉంది. ఈ అసమతుల్యత కారణంగా పార్టీలకు నిర్ణయాలు తీసుకోవడం కష్టం అవుతోంది. భవిష్యత్తులో బలమైన నాయకత్వం అవసరం పెరుగుతుందని స్పష్టంగా కనిపిస్తోంది. మొత్తంగా చూస్తే, రాజకీయ పార్టీలకు ప్రస్తుతం నాయకుల ఎంపిక ఒక కీలక పరీక్షగా మారింది. సరైన వ్యక్తులను గుర్తించి అవకాశాలు ఇవ్వడం ద్వారా మాత్రమే భవిష్యత్తులో విజయాన్ని సాధించగలవు. ఇంకా రెండు సంవత్సరాల సమయం ఉన్న నేపథ్యంలో, నాయకులు తమ సామర్థ్యాన్ని నిరూపించుకునే అవకాశం ఉంది. అదే సమయంలో పార్టీలు కూడా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# ఫ్యాన్ కింద ఉక్కపోతేనా

కడప, మార్చి 27,

నియోజకవర్గాల పునర్విభజనతో వైసీపీ వైపు చూసే నేతల సంఖ్య పెరిగే అవకాశాలున్నాయన్నఅంచనాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతమున్న 175 నియోజకవర్గాల నుంచి 263కు, ఏపీలో లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి పెరగనున్నాయి. అంటే ప్రస్తుతమున్న నేతలకు తోడు అదనంగా మరో వంద మందికి పైగా నేతలకు వచ్చే ఎన్నికలలో టిక్కెట్లు దక్కనున్నాయి. అదే వైసీపీలో ఉంటే అడ్వాంటేజీ ఉంటుందన్న భావన నేతల్లో కలుగుతుంది. కూటమి కంటే ఫ్యాన్ పార్టీలో ఉంటేనే బెటర్ అని ఎక్కువ మంది సీట్లు ఆశిస్తున్న నేతలు భావిస్తున్నారు. కూటమిలో ఉండి టిక్కెట్ కోసం ప్రయత్నాలు చేస్తే సీటు వస్తుందో లేదో చివరకు వరకూ టెన్షన్ తప్పదు. ఎందుకంటే కూటమిలో టీడీపీ, బీజేపీ, జనసేన మూడు పార్టీలుండటంతో ఎవరికి ఏ స్థానం కేటాయిస్తారన్నది ఎవరికీ అంతుచిక్కదు. చివరి నిమిషంలో కూటమిలో ఏ పార్టీ అయినా పట్టుబడితే తాము ఆశించిన సీటు చేజారి పోయే అవకాశముంది. మొన్నటి ఎన్నికల్లోనూ అనేక మంది సీనియర్ నేతలకు, ఆశావహులకు టిక్కెట్లు దక్కకపోవడానికి కూటమిలో పొత్తుల వల్లనేనని చాలామంది రాజకీయ నేతలు అభిప్రాయపడుతున్నారు. నియోజకవర్గంలో కష్టపడ్డ తమకు గుర్తింపు రావాలంటే వైసీపీ అయితే బెటర్ అని భావించే అవకాశముంది. అదే వైసీపీలో చేరితే తాము గట్టిగా ప్రయత్నిస్తే టిక్కెట్ దక్కడం సులువవుతుందని ఎక్కువ మంది నేతలు నమ్ముతున్నారు. 263 శాసనసభ, 38 పార్లమెంటు నియోజకవర్గాల్లో పాత నేతలు కొందరు వెళ్లినా కొత్త వారికి అవకాశాలు వైసీపీలోనే దక్కుతాయని అప్ కమింగ్ లీడర్లు భావిస్తున్నారు. వైసీపీ సింగిల్ గా పోటీ చేస్తున్నందున పోటీ తక్కువగా ఉంటుందన్న ఆలోచనలో ఉన్నారు. అందుకే ఇప్పుడు రానున్న కాలంలో ఎక్కువ మంది నేతలు వైసీపీ వైపు వచ్చే అవకాశముందన్న అంచనాలు కూడా వినపడుతున్నాయి. టిక్కెట్ దక్కాలంటే ఫ్యాన్ కంటే పదిలం మరేది ఉండదన్న భావన ఎక్కువ మందిలో కలుగుతుంది. మరి రానున్న కాలంలో వైసీపీలో చేరికలు ఏ మాత్రం ఉంటాయన్నది చూడాలి.

# మాటలు సరే... చేతలు ఎక్కడా

కడప, మార్చి 27, (

జగన్ మోహన్ రెడ్డి రాజకీయ ప్రస్థానంలో 2024 ఎన్నికల ఓటమి ఒక పెద్ద కుదుపు. అయితే, ఓటమి తర్వాత ఆయన కేడర్‌లో ధైర్యం నింపడానికి, ప్రజల్లోకి వస్తానని పదేపదే చేస్తున్న ప్రకటనలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రేపు మాపు అంటూ కాలం గడుపుతున్న తీరుపై సొంత పార్టీలోనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 2024 జూన్ 4న ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు వైఎస్ జగన్ చేసిన ప్రకటనలను గమనిస్తే, ఆయన యాక్షన్ ప్లాన్ కేవలం ప్రకటనలకే పరిమితమైందని స్పష్టమవుతోంది. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత తొలిసారి పార్టీ నేతలతో మాట్లాడిన జగన్, "ప్రజల పక్షాన పోరాడతాం, త్వరలోనే జిల్లాల పర్యటనలు చేపడతాను" అని ప్రకటించారు. కానీ ఆ తర్వాత ఆయన పర్యటనలు కేవలం బెంగళూరు ప్యాలెస్‌కు, తాడేపల్లి క్యాంప్ ఆఫీసుకే పరిమితమయ్యాయి. అక్టోబర్ 2024 నుంచి జిల్లాల బాట పడతానని కేడర్ ను కలుస్తానని చెప్పారు. కానీ ఆ దసరా కూడా దాటిపోయింది. దసరా అనంతరం మీడియా ముందుకొచ్చిన జగన్, సంక్రాంతి తర్వాత జిల్లాల పర్యటనలు చేస్తానన్నారు. నియోజకవర్గాల నేతలు, కార్యకర్తలతో సమావేశమవుతానన్నారు. వారంలో రెండ్రోజులు పాటు జిల్లాల్లోనే ఉంటానన్నారు. అది కూడా దాటిపోయింది. 2025 ఉగాది తర్వాత క్షేత్రస్థాయి పర్యటనలు ఉంటాయని, బస్సు యాత్ర చేసే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. కానీ అది కూడా దాటిపోయింది. ఇప్పటికే ఏడాది అయింది. కానీ ఆయన జనంలోకి మాత్రం రాలేదు. ఇప్పుడేమో వచ్చే ఏడాది నుంచి పాదయాత్ర ప్రారంభిస్తానని జగన్ చెప్తున్నారు. అంతేకాదు.. పాదయాత్రలో చంద్రబాబుకు సినిమా చూపిస్తానంటున్నారు. ఇలాంటి ప్రకటనలు కేడర్ లో తాత్కాలిక ఉత్సాహం నింపుతున్నాయి కానీ, ఇలాంటి వాటి వల్ల పార్టీకి కలిగే ప్రయోజనం ఏమీ ఉండదు. గతంలో ఆయన ఇచ్చిన స్టేట్ మెంట్లలో ఒక్కటి కూడా నెరవేర్చలేదు. దీంతో ఇప్పుడు పాదయాత్ర కూడా స్టేట్ మెంట్ కు పరిమితమైపోయే అవకాశం ఉందనే ఊహాగానాలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఇదిగో వచ్చేస్తున్నా, అదిగో వచ్చేస్తున్నా అని చెప్పిన మరుసటి రోజే జగన్ బెంగళూరు వెళ్లిపోతున్నారు. దీంతో కేడర్ కి ఇలాంటి స్టెంట్ మెంట్స్ వినడం అలవాటైపోయింది. వాళ్లు కూడా పెద్దగా పట్టించుకోవడం మానేస్తున్నారు. ఈ సారైనా చెప్పిన మాట మీద నిలబడితే బాగుంటుందని కేడర్ కోరుకుంటోంది. జగనన్న మాట తప్పడు, మడమ తిప్పడు అని కేడర్ చెప్పుకుంటూ ఉంటుంది. కానీ ఇప్పుడు ఆయన చేతలు స్టేట్ మెంట్స్ కే పరిమితం అవుతుండడంతో కేడర్ లోనే అనుమానాలు మొదలవుతున్నాయి.

## గిరిజననేతలపై ఎమ్మెల్యే బూతుపురాణం

శ్రీకాకుళంఏం చేయాలో నాకు తెలుసు.. నేను ఏంచేయాలో నువ్వు నాకు చెప్తావా అంటూ గిరిజనులపై ఇచ్చాపురం టీడీపీ ఎమ్మెల్యే బెందాళం అశోక్ బూతులు లంఘించుకున్నారు. గిరిజననేతలు తమ సమస్యలు చెప్పుకునేందుకు టీడీపీ ఎమ్మెల్యే అశోక్ను కలిసారు. అసెంబ్లీలో ఆదివాసీల సమస్యలపై మాట్లాడాలని ఎమ్మెల్యేను కోరారు.

# టీడీపీ నేతల రాసలీలలు

నెల్లూరు మార్చి 27,

నెల్లూరు, చిల్లకూరు మండలం టీడీపీ నాయకుల రాసలీలల వీడియోలు వైరల్ కావడం కలకలం రేపాయి. తమ్మినపట్టణం కోదండ రామస్వామి ఆలయ చైర్మన్ సతీష్ యాదవ్, బొల్లవోలు టీడీపీ నాయకుడు దువ్వూరు వినయ్ రెడ్డి దుస్తులు విప్పుతూ రెచ్చిపోతూ రాసలీలలు వైరల్ అయ్యాయి. మరో టీడీపీ నాయకుడు తూర్పు కనుపూరు చెందిన ఒబ్బాయి శివ కుమార్ (ముత్యాలమ్మ తల్లి ఆలయ బోర్డు మెంబర్) కామలీలలు బయటపడ్డాయి. సోషల్ మీడియాలో టీడీపీ నాయకుల రాసలీలల వీడియోలు వైరల్ గా మారాయి. ఓ మహిళతో గెస్ట్ హౌస్ లో అశ్లీల గానా బజానా శృతి మించింది. పవిత్ర ఆలయ చైర్మన్ పదవిలో ఉంటూ అసభ్యకర ప్రవర్తన అంటూ నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు.

# ఇతర రాష్ట్రాలకు జనసేన

పవన్ కళ్యాణ్ తన పార్టీని కేవలం ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం చేయకుండా, ఇతర రాష్ట్రాల్లోనూ విస్తరించే దిశగా అడుగులు వేస్తున్నారు. ముఖ్యంగా పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో మాజీ ఎమ్మెల్యే పి.ఎస్. ప్రకాష్ వంటి నేతలు పార్టీలో చేరడం జనసేన జాతీయ విస్తరణ ప్రయత్నాలకు ప్రారంభం అనుకోవచ్చు. జనసేన పార్టీ ప్రస్థానంలో 2024 ఎన్నికలు ఒక మైలురాయిగా నిలిచాయి. ఆంధ్రప్రదేశ్‌లో 100% స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించిన తర్వాత, పవన్ కళ్యాణ్ ఇప్పుడు తన రాజకీయ దృష్టిని పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణ . తమిళనాడు వైపు మళ్లిస్తున్నారు. బెంగళూరులోని చిక్‌పేట్ మాజీ ఎమ్మెల్యే పి.ఎస్. ప్రకాష్ పార్టీలో చేరడం ద్వారా కర్ణాటకలో ఉన్న తెలుగు జనాభా మరియు, పవన్ కళ్యాణ్ అభిమాన గణం మద్దతును ఓటు బ్యాంకుగా మార్చుకోవాలని ఆయన భావిస్తున్నారు. ఇది కేవలం ఒక చేరిక మాత్రమే కాదు, కర్ణాటక రాజకీయాల్లో జనసేన ముద్ర వేయడానికి వేసిన తొలి అడుగుగా విశ్లేషకులు భావిస్తున్నారు.పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన త్రిశూల్ వ్యూహంలో పార్టీ విస్తరణ ఒక కీలకమైన భాగం. ఈ వ్యూహం ప్రకారం.. పార్టీ కేవలం ఒక వ్యక్తి చరిష్మాపై ఆధారపడకుండా, ఇతర రాష్ట్రాల్లో కూడా క్షేత్రస్థాయి నాయకత్వాన్ని నిర్మించడమే లక్ష్యం. కర్ణాటకలోని బళ్లారి, రాయచూరు, బెంగళూరు వంటి ప్రాంతాల్లో తెలుగు మాట్లాడే ప్రజలు అధికంగా ఉండటం జనసేనకు కలిసొచ్చే అంశం. గతంలోనే కర్ణాటక ఎన్నికల సమయంలో పవన్ నిర్వహించిన ప్రచారానికి వచ్చిన స్పందనను చూసి, అక్కడ సొంతంగా క్యాడర్‌ను నిర్మించుకుంటే భవిష్యత్తులో కింగ్ మేకర్‌గా ఎదిగే అవకాశం ఉందని ఆయన అంచనా వేస్తున్నారుకేవలం ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో భాగస్వామిగా ఉండటమే కాకుండా, దక్షిణాది రాష్ట్రాల్లో ఒక బలమైన ప్రాంతీయ శక్తిగా ఎదగాలన్నది పవన్ దీర్ఘకాలిక లక్ష్యం. సనాతన ధర్మం, సామాజిక న్యాయం వంటి అంశాలపై ఆయన చేస్తున్న ప్రసంగాలు ఇతర రాష్ట్రాల్లోని యువతను కూడా ఆకర్షిస్తున్నాయి. కర్ణాటకలో మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ చేరికతో అక్కడ జనసేన జెండా అధికారికంగా ఎగరడం ప్రారంభమయింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లేదా తదుపరి అసెంబ్లీ ఎన్నికల్లో కర్ణాటకలోని కొన్ని స్థానాల్లో పోటీ చేయడం ద్వారా తన సత్తా చాటాలని జనసేనాని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.కర్ణాటక తర్వాత పవన్ చూపు తెలంగాణ , తమిళనాడుపై ఉంది. తెలంగాణలో ఇప్పటికే జనసేనకు బలమైన అనుచరగణం ఉంది, అక్కడ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాలను కూడా ముమ్మరం చేశారు. పొరుగు రాష్ట్రాల్లోని నేతలు జనసేన సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై పార్టీలోకి రావడం అనేది పవన్ కళ్యాణ్ రాజకీయ పరిణతిని , పెరుగుతున్న ఆయన జాతీయ స్థాయి ఇమేజ్‌ను సూచిస్తోంది. ముఖ్యంగా బీజేపీతో ఉన్న మిత్రధర్మం . కేంద్రంలో ఆయనకు ఉన్న ప్రాముఖ్యత ఈ విస్తరణకు మరింత తోడ్పడుతున్నాయి. ఇతర రాష్ట్రాల్లో విస్తరణ అనేది అంత సులభమైన విషయం కాదు. అక్కడ ఇప్పటికే స్థిరపడిన ప్రాంతీయ పార్టీలను, జాతీయ పార్టీలను ఢీకొని నిలబడాలంటే కేవలం అభిమానం సరిపోదు, బలమైన ఆర్థిక వనరులు, క్షేత్రస్థాయి యంత్రాంగం అవసరం. పి.ఎస్. ప్రకాష్ వంటి సీనియర్ నేతల అనుభవం కర్ణాటకలో పార్టీ పునాదులు వేయడానికి ఉపయోగపడవచ్చు. పవన్ కళ్యాణ్ తన సినిమాలను పక్కన పెట్టి పూర్తిస్థాయిలో ఇతర రాష్ట్రాలపై దృష్టి సారిస్తేనే ఈ విస్తరణ కల సాకారమయ్యే అవకాశం ఉందని ఎక్కువ మంది నమ్మకం.

# అడగడుగునా లోపాలే...

ఒంగోలు, మార్చి 27,

మార్కాపురం జిల్లాలో జరిగిన ఘోర ప్రమాదానికి బస్సు కండిషన్ కూడా ఒక కారణమన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.దారి మధ్యలో ప్రమాదానికి గురైన బస్సు రిపేరుకు గురయిన విషయాన్నిబాధితులు చెబుతున్నారు. యర్రగొండపాలెం సమీపంలో బస్సు రిపేర్ కావడంతో దానిని అరగంట సేపు మరమ్మతులు చేసి తిరిగి బయలుదేరాశారని ప్రయాణికులు చెబుతున్నారు. ఈరోజు తెల్లవారు జామున 4.20 గంటలకు టోల్ గేట్ బస్సు దాటింది. టోల్ గేట్ దాటిన యాభై నిమిషాలకు ప్రమాదం జరిగిందని, 5.20 గంటలకు బస్సు ప్రమాదానికి గురయిందని బాధితులు తెలిపారు.మార్కాపురం జిల్లాలో జరిగిన ఘోర ప్రమాదం బాధిత కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఇప్పటి వరకు 13 మంది మృతదేహాలను వెలికితీశారు. ప్రమాదం నేపథ్యంలో కీలక విషయం వెల్లడైంది. బస్సు కండీషన్‌పై అందులోని ప్రయాణికులు ముందుగానే ఆందోళన వ్యక్తం చేశారు. కండీషన్ సరిగా లేదని డ్రైవర్‌తో చెప్పారు. దీంతో బస్సు సిబ్బంది యర్రగొండపాలెం వద్ద గంటసేపు నిలిపి మరమ్మతులు చేశారు. అనంతరం బయల్దేరిన కొంత సమయం తర్వాత మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద ఈ ఘోరం జరిగిపోయింది. బస్సు డ్రైవర్‌ను అధికారులు విచారిస్తే స్టీరింగ్ స్ట్రక్ అయిందని చెప్పినట్లు తెలిసింది.స్టీరింగ్ కూడా స్ట్రక్ అయిందని చెబుతున్నారు. అలాగే బస్సు కండిషన్ కూడా బాగా లేదని తాము గమనించినట్లు ప్రయాణికులు అంటున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షణాల్లో మంటలు అంటుకోవడంతో ఎవరూ తప్పించుకోలేకపోయారని, ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం నలభై ఒక్క మంది ప్రయాణికులున్నారని చెబుతున్నారు. అందులో పదమూడు మంది చనిపోగా, 26 మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉందని చెబుతున్నారు. మృతదేహాలు గుర్తు పట్టలేని విధంగా ఉండటంతో నెల్లూరు నుంచి ఫోరెన్సిక్ నిపుణులను రప్పిస్తున్నారు. ఆరోగ్యం విషమంగా ఉన్న వారిని ఒంగోలు ఆసుపత్రికి తరలించారు.

================

# స్టీల్ ప్లాంట్ క్రెడిట్ వార్

విశాఖపట్టణం మార్చి 27,

అనకాపల్లి జిల్లా నక్కపల్లి రాజయ్యపేట లో ఏర్పాటు కానున్న ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ చుట్టూ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెద్ద క్రెడిట్ వార్ నడుస్తోంది. మార్చి 23, 2026న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ మెగా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయగా, దీనిపై మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు, దానికి టీడీపీ ఇచ్చిన కౌంటర్లు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయితాడేపల్లిలో అద్దంకి పార్టీ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో జగన్ మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టుకు పునాది పడింది తన హయాంలోనే అని స్పష్టం చేశారు. 2022లో దావోస్ పర్యటనలో తాను ఆదిత్య మిట్టల్‌తో చర్చలు జరిపానని, నక్కపల్లితో పాటు పలు ప్రాంతాలను వారికి చూపించామని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందే ఈ ప్లాంట్ ఖరారైందని, ఇప్పుడు చంద్రబాబు దీనిని తన ఖాతాలో వేసుకోవాలని చూడటం క్రెడిట్ చోరీ అని విమర్శించారు. జగన్ వ్యాఖ్యలపై టీడీపీ నేతలు ఘాటుగా స్పందిస్తున్నారు. గతంలో జగన్ ఒక ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ.. ఆర్సెలార్ మిట్టల్ ప్లాంట్ ఒడిశాలో వస్తోంది.. బాబు మాత్రం ఏపీకి వస్తుందంటూ జనం చెవిలో పూలు పెడుతున్నారు అని అన్న విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు. ఒడిశాకు వెళ్తుందన్న ప్లాంట్ ఇప్పుడు ఏపీకి ఎలా వచ్చింది? మీ హయాంలో ఒప్పందం జరిగితే అప్పుడే ఎందుకు శంకుస్థాపన చేయలేదు? అంటూ సోషల్ మీడియా వేదికగా నిలదీస్తున్నారు.సుమారు 1.36 లక్షల కోట్ల పెట్టుబడితో రానున్న ఈ ప్లాంట్, విశాఖ స్టీల్ ప్లాంట్ కంటే పెద్దదని ప్రభుత్వం చెబుతోంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉపాధి లభిస్తుందని అంచనా. 2028 డిసెంబర్ నాటికి ఉత్పత్తి ప్రారంభం కావచ్చని అధికారులు వెల్లడించారు.ఒకవైపు వైఎస్సార్‌సీపీ మేము తెచ్చిన ప్రాజెక్టును బాబు వాడుకుంటున్నారు అని ప్రచారం చేస్తుంటే, మరోవైపు టీడీపీ జగన్ హయాంలో పరిశ్రమలు పారిపోయాయి.. కూటమి ప్రభుత్వం వల్లే పెట్టుబడులు వస్తున్నాయి అని కౌంటర్ ఇస్తోంది. ఈ క్రెడిట్ వార్ ప్రస్తుతం ఏపీ పాలిటిక్స్‌లో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారింది.

## డేంజర్ లో ఆంధ్ర

# విజయనగరం టూ విజయవాడ

# బెజవాడలో ఉగ్రమూలాలు

విజయవాడ, మార్చి 27,

ఏపీలో ప్రశాంత వాతావరణం ఉంటుందని అంతా భావిస్తారు. ఉగ్రవాద జాడలు, మతోన్మాదం అనేది లేకుండా ఇక్కడ ప్రజలు ప్రశాంతంగా ఉంటారని మిగతా రాష్ట్రాల వారి భావన. అన్ని మతాలవారు పరస్పరం గౌరవించుకుంటారని కూడా మంచి పేరు ఉంది. ముఖ్యంగా మిగతా రాష్ట్రాల మాదిరిగా ఇస్లామిక్ ఉగ్రవాద జాడలు అస్సలు లేవు అనేది గత కొన్నాళ్లుగా ఉన్న మాట. పక్కనే ఉన్న తెలంగాణలో, కర్ణాటక తో పాటు తమిళనాడులో ఉగ్రవాద కార్యకలాపాలు ఎప్పటికప్పుడు బయటకు వస్తూ వచ్చాయి. కానీ ఏపీలో మాత్రం ఆ పరిస్థితి లేదు అని అందరూ ఒక అంచనాకు వచ్చారు. అయితే ఆ అంచనాలు తప్పు అని ఇప్పుడు తేలుతోంది. గత ఏడాదిగా జరుగుతున్న పరిణామాలు చూస్తే మాత్రం ఏపీలో కూడా ఇస్లామిక్ ఉగ్రవాదం శరవేగంగా విస్తరిస్తోందని అర్థం అవుతోంది. ఆపరేషన్ సింధూర్ తర్వాత పాకిస్తాన్ మూలాలు ఉన్న 21 మంది ఉగ్రవాద సానుభూతిపరులు పట్టు పడడం ఆందోళన కలిగిస్తోంది.ఇతర ప్రాంతాల్లో విద్వేషాలు రెచ్చగొట్టి.. మతోన్మాదంతో ఇస్లామిక్ ఉగ్రవాదం పై నడిచిన చాలామందికి ఏపీ ఇప్పుడు సేఫ్ సెంటర్ గా మారింది. అప్పుడెప్పుడో కోయంబత్తూర్ పేలుడుకు సంబంధించి ఉగ్రవాదులైన నిందితులు మన ఏపీలోనే తలదాచుకున్నారు. స్థానిక యువతులతో వారి వివాహం కూడా జరిగింది. సాధారణ పౌరులు మాదిరిగా టైలర్లు, మాంసం విక్రయించే వారిగా చలామణి అవుతున్నారు. కడప, కర్నూలు, నెల్లూరు జిల్లాల్లో పెద్ద ఎత్తున ఉగ్రవాద సానుభూతిపరుల అరెస్టులు కూడా జరిగాయి. ఎక్కడెక్కడో విద్వేషాలకు పాల్పడి ఏపీకి వస్తున్నారు. ఇక్కడి వారితో ఇట్టే కలిసిపోతున్నారు.గత ఏడాది విజయనగరంలో ఉగ్ర మూలాలు వెలుగులోకి వచ్చాయి. ఇద్దరు అరెస్టయ్యారు. అందులో ఒకరు సాఫ్ట్వేర్ ఇంజనీర్ కూడా. ఆయన తండ్రి పోలీస్ శాఖలో పని చేస్తున్నారు. ఆయన సోదరుడు పోలీస్ శాఖలో పని చేస్తున్నారు. ఉద్యోగ నిమిత్తం హైదరాబాద్ వెళ్ళిన ఆ యువకుడు మతోన్మాద ఉగ్రవాదానికి ఆకర్షితుడయ్యాడు. పాకిస్తాన్ ఉగ్రవాదం మూలాలు ఉన్న సంస్థలో సభ్యుడిగా చేరాడు. విధ్వంసాలకు అవసరమైన బాంబులు తయారు చేసే పనిలో కుదిరాడు. విజయనగరం కేంద్రంగా మారుమూల ప్రాంతాల్లో ఆ బాంబు ప్రయోగాలు కూడా చేశాడు. కానీ జాతీయస్థాయిలో నిఘా వర్గాల సమాచారంతో పట్టుబడ్డాడు. జాతీయస్థాయిలో ఉన్న నెట్వర్క్ అంత దొరికిపోయింది. గత ఏడాది కాలంగా ఏపీలో పరిణామాలు చూస్తుంటే మాత్రం శరవేగంగా మతోన్మాద ఉగ్రవాదం విస్తరిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

విజయవాడలోముగ్గురు ఉగ్ర మూలాలు ఉన్న వ్యక్తులు పట్టుబడ్డారు. వారు ఒక సామాన్య వ్యక్తులు. ఒకరు ఓలా డ్రైవర్ గా ఉన్నారు. మరొకరు బిర్యాని పాయింట్ లో సేల్స్ మ్యాన్. ఇంకొకరు ఆటో గ్యారేజీలో పనిచేసే చిరు ఉద్యోగి. విజయవాడ వింజ్ పేటలో ఉండే మహమ్మద్ రహమతుల్లా? అబ్దుల్ రజాక్ వీధిలో ఉండే మిర్జా సోహైల్ బేగిని, భవానిపురం లో మహమ్మద్ తానిష్ ఇలా ఈ ముగ్గురు విజయవాడలో వేరువేరు ప్రాంతాల్లో పట్టుబడ్డారు. వీరిని కలిపింది ఆల్ మాలిక్ ఇస్లామిక్ యూత్ అనే సోషల్ మీడియా గ్రూప్. ఈ ఆల్ మాలిక్ ఇస్లామిక్ యూత్ కు ఆల్ ఖైదాతో పాటు తిబనిజూ తో సంబంధాలు ఉన్నాయి. ఒకటి కాదు రెండు కాదు దాదాపు అన్ని రాష్ట్రాల్లో విస్తరించి ఉంది ఈ గ్రూపు. కేవలం మొత్తం అనే ఉన్మాదాన్ని చూపించి పెద్ద ఎత్తున యువతను ఆకర్షించాలన్నది ప్రణాళిక. విజయవాడలో ఈ ముగ్గురు అరెస్ట్ అయినప్పుడు దేశవ్యాప్తంగా 12 మంది అరెస్టు అయ్యారు అంటే అర్థం చేసుకోవచ్చు. గత ఏడాది విజయనగరం, కడప, కర్నూలు, నెల్లూరు,, ఇప్పుడు విజయవాడ.. ఇలా చూసుకుంటే ఏపీలో కూడా మతోన్మాద శక్తులు ప్రవేశించాయి. ఉగ్రవాద విస్తరణకు ప్రయత్నిస్తున్నాయి. మారుమూల గ్రామాల నుంచి గల్ఫ్ దేశాలు వెళ్లే యువతను టార్గెట్ చేసుకుని.. వారి అవసరాలను గుర్తించి ఈ మతోన్మాద శక్తులు వారిని ఆకర్షిస్తున్నాయి. వారిని తక్కువగా చూస్తే మాత్రం భవిష్యత్తులో మిగతా రాష్ట్రాల మాదిరిగా ఉగ్రవాద జాడలతో ఏపీకి ఇబ్బందికరమే.

# పెట్రో కష్టాలు తీరినట్టే



న్యూఢిల్లీ, మార్చి 27,

ఇరాన్, అమెరికా యుద్ధం కారణంగా ఇరాన్ హర్మూజ్ జలసంధిని మూసివేసింది. వాటర్‌మైన్స్ అమర్చింది. దీంతో 25 రోజులుగా హర్మూజ్ వద్ద వందల చమురు, సురుకు రవాణా నౌకలు నిలిచిపోయాయి. అయితే భారత ప్రభుత్వం ఇరాన్‌తో జరిపిన చర్చలతో భారత నౌకలు హర్మూజ్ దాటుతున్నాయి. ఇప్పటికే 8 నౌకలు భారత్‌కు చేరుకున్నాయి. తాజాగా ఇరాన్ అమెరికా, ఇజ్రాయెల్ నౌకలు మినహా అన్నింటికీ అనుమతి ఇచ్చింది. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ, భారత్‌తో పాటు చైనా, రష్యా, ఇరాక్, పాకిస్తాన్‌లా ఉన్న మిత్ర దేశాల నౌకలు హర్మూజ్ జలాంతర్గతాన్ని దాటుతూ ప్రయాణించేందుకు అనుమతి ఇస్తామని ప్రకటించారు. ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ ఈమేరకు 'ఎక్స్'లో పోస్టు చేశారు.హర్మూజ్‌లో చిక్కుకున్న భారత నౌకలు, ముఖ్యంగా ఐదు గ్యాస్ ట్యాంకర్లు రెండు మూడు రోజుల్ల భారత్‌కు చేరుకోనున్నాయి. ఇది భారత వాణిజ్యానికి ఊతం ఇవ్వనున్నాయి. గ్యాస్ కొరత తీరనుంది. ఇరాన్‌తో యుద్ధం చేస్తున్న దేశాల నౌకలకు మాత్రం అనుమతి ఇవ్వమని స్పష్టం చేసింది.హర్మూజ్ డ్రాక్‌లో ప్రయాణించే నౌకలపై ఫీజు వసూలు చేసే చట్టాన్ని ఇరాన్ పార్లమెంట్ ఆమోదించే దశలో ఉంది. బదులుగా భద్రతా సంరక్షణ అందిస్తామని అధికారిక ఫార్స్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది. బ్లూమ్బెర్గ్ ఈ అంశాన్ని హైలైట్ చేసింది. ఫీజు వసూలు చేస్తే ఆయిల్, గ్యాస్ ధరలు పెరిగే అవకాశం ఉంది. ఇరాన్ ఆర్థిక అవసరాల కోసం ఫీజు ఆలోచన చేస్తోంది. అయితే అంతర్జాతీయ చట్టాలు మాత్రం దీనిని అంగీకరించవుఅనుమతి మధ్యప్రాచ్య ఉద్రిక్తతల మధ్య శాంతి సంకేతంగా కనిపిస్తుంది. భారత్‌లాంటి దేశాలకు ప్రయోజనం చేకూరినా, టోల్ విధానం గ్లోబల్ షిప్పింగ్ ఖర్చులను పెంచే అవకాశం ఉంది. ఇది ఇరాన్ ఆర్థిక బలోపేతానికి దోహదపడుతుంది.

తగ్గిన పెట్రోలు, డీజిల్ ధరలు

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఇంధన సంక్షోభం, పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో భారత ప్రభుత్వం వాహనదారులకు భారీ ఊరటనిచ్చే వార్తను ప్రకటించింది. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని భారీగా తగ్గిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తాజా నిర్ణయం ప్రకారం, పెట్రోల్‌పై లీటరుకు రూ. 10 ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించారు. దీనితో పెట్రోల్‌పై గతంలో ఉన్న రూ. 13 సుంకం ఇప్పుడు రూ. 3కి చేరింది. అలాగే, డీజిల్‌పై గతంలో ఉన్న రూ. 10 ఎక్సైజ్ సుంకాన్ని పూర్తిగా రద్దు చేస్తూ, దానిని సున్నాకు తగ్గించారు. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని సమాచారం.అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా ప్రపంచ ముడిచమురు సరఫరాలో ఐదో వంతు వాటా కలిగిన స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్‌పై ఇరాన్ ఆంక్షలు విధించడంతో ముడిచమురు ధరలు ఆకాశాన్ని తాకాయి. ఈ యుద్ధానికి ముందు భారత్ తన చమురు అవసరాల్లో 12 నుంచి 15 శాతం వరకు ఈ మార్గం ద్వారానే దిగుమతి చేసుకునేది. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరుగుతున్నప్పటికీ, దేశీయంగా సామాన్యులపై ఆ భారం పడకుండా ఉండాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఎక్సైజ్ సుంకం తగ్గింపు వల్ల నిత్యావసర వస్తువుల రవాణా ఖర్చులు తగ్గి, ద్రవ్యోల్బణం నియంత్రణలోకి వచ్చే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.

# రేవంత్ మార్క్ పాలిటిక్స్

హైదరాబాద్, మార్చి 27

తెలంగాణ గడ్డపై పాలనతో బిజీగా ఉండే సీఎం రేవంత్ రెడ్డి హస్తినలో అడుగుపెట్టగానే రూటు మారుస్తున్నారు. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పేందుకు ఆయన ఎంచుకున్న సరికొత్త ఆయుధం.. 'డీలిమిటేషన్' (నియోజకవర్గాల పునర్విభజన).




దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలే పరమావధిగా ఆయన వినిపిస్తున్న నినాదం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే జనాభా ప్రాతిపదికన సీట్ల సంఖ్య పెరుగుతుంది. ఇక్కడే రేవంత్ రెడ్డి ఒక బలమైన పాయింట్‌ను తెరపైకి తెచ్చారు. దక్షిణాది రాష్ట్రాలు దశాబ్దాలుగా కేంద్రం చెప్పినట్లు కుటుంబ నియంత్రణను పాటించి జనాభాను అదుపు చేశాయి. కానీ, ఇప్పుడు జనాభా పెరిగిన ఉత్తరాది రాష్ట్రాలకే (యూపీ, బీహార్ వంటివి) ఎక్కువ ఎంపీ సీట్లు కేటాయిస్తే, అది క్రమశిక్షణ పాటించిన దక్షిణాదికి అన్యాయం చేసినట్లే అవుతుంది. "అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు శిక్ష.. జనాభా పెంచిన వారికి బహుమతా?" అన్న రేవంత్ ప్రశ్న ఇప్పుడు దక్షిణ భారతాన్ని ఆలోచింపజేస్తోంది. రేవంత్ రెడ్డి తీస్తున్న ఈ 'సౌత్ సెంటిమెంట్' కాంగ్రెస్ అధిష్టానాన్ని ఇరకాటంలో పడేస్తోంది. నార్త్ వర్సెస్ సౌత్ గా పరిస్థితి మారుతోంది. రేవంత్ వ్యాఖ్యలను గట్టిగా సమర్థిస్తే.. ఉత్తరాది రాష్ట్రాల్లోని ఓటర్లు తమను కించపరుస్తున్నారని భావించే ప్రమాదం ఉంది. ముఖ్యంగా రాహుల్ గాంధీ ఉత్తరాదిన పార్టీని బలోపేతం చేయాలని చూస్తున్న తరుణంలో ఈ ప్రాంతీయ భేదాలు పార్టీ జాతీయ ప్రతిష్టకు విఘాతం కలిగించవచ్చు. అందుకే రేవంత్ దూకుడుపై అధిష్టానం ఇప్పటివరకు ఎటువంటి అధికారిక ముద్ర వేయకుండా ఆచితూచి అడుగులు వేస్తోంది. గతంలో కేసీఆర్ కూడా జాతీయ రాజకీయాల కోసం 'బీఆర్ఎస్' పెట్టి చేతులు కాల్చుకున్నారని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. అయితే రేవంత్ వ్యూహం భిన్నంగా ఉంది. ఆయన కేవలం పార్టీ లైన్ కాకుండా ప్రాంతీయ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారు. దక్షిణాది ఎంపీల సంఖ్య తగ్గితే భవిష్యత్తులో కేంద్రం నుంచి వచ్చే నిధులు, రాజకీయ ప్రాతినిధ్యం కూడా తగ్గిపోతాయని ఆయన హెచ్చరిస్తున్నారు. కేసీఆర్ మాదిరిగా ఉత్తరాదిలో పార్టీని విస్తరించడం కంటే, దక్షిణాది నేతలను ఏకం చేసి కేంద్రంపై ఒత్తిడి తేవడమే రేవంత్ అసలు ప్లాన్ అని అర్థమవుతోంది. ఉత్తరాదిన తిరుగులేని బలం ఉన్న బీజేపీకి, రేవంత్ లేవనెత్తిన ఈ అంశం పెద్ద తలనొప్పిగా మారే అవకాశం ఉంది. ఒకవేళ దక్షిణాది రాష్ట్రాలు నిజంగానే ఏకతాటిపైకి వస్తే, అది బీజేపీకి దక్షిణాదిన అడ్డుగోడగా మారుతుంది. అయితే, ఇదే సమయంలో రేవంత్ వ్యాఖ్యలను బీజేపీ తమకు అనుకూలంగా మలుచుకుని "కాంగ్రెస్ దేశాన్ని విభజిస్తోంది" అనే ప్రచారాన్ని నార్త్ ఇండియాలో మొదలుపెట్టే ఛాన్స్ కూడా ఉంది. రేవంత్ రెడ్డి ఎంచుకున్న ఈ 'దక్షిణ సెంటిమెంట్' రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తోంది. ఇది కేవలం సీట్ల పెంపు అంశమే కాదు.. భవిష్యత్తు భారత రాజకీయాల గమనాన్ని మార్చే కీలక పరిణామం. రేవంత్ రెడ్డి ఈ పోరాటంలో దక్షిణాది రాష్ట్రాలను ఏకం చేయగలరా? లేదా జాతీయ రాజకీయాల ఒత్తిడిలో తన స్వరాన్ని తగ్గించుకుంటారా? అనేది కాలమే నిర్ణయించాలి.

# బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పోటీ ప్రచారం

హైదరాబాద్, మార్చి 27,

తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగే అవకాశం లేదు. అయినా పొత్తుల ఊహాగానాలు మాత్రం ఊపందుకున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నాయంటూ కొంతకాలంగా గుసగుసలు జోరందుకున్నాయి. ఇందుకు కొంతమంది నేతల వ్యాఖ్యలు కూడా కారణం. అయితే పొత్తుపై అటు బీజేపీ కానీ, ఇటు బీఆర్ఎస్ కానీ అధికారికంగా ఎలాంటి ప్రకటనలూ చేయట్లేదు. నేతల మాటలతో ఇలాంటి ఊహాగానాలు మాత్రం




రోజురోజుకూ బంధంపై బలపడుతున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. అనంతరం జరిగిన మున్సిపల్, లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్, కాంగ్రెస్ పై పైచేయి సాధించలేకపోయింది. దీంతో కాంగ్రెస్ ను ఎదుర్కోవాలంటే బీజేపీతో కలిసి పోటీ చేస్తే బాగుంటుందని కొందరు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇప్పటివరకూ బీఆర్ఎస్ నుంచి అధికారికంగా ఎలాంటి సంకేతాలూ లేవు. మరోవైపు బీజేపీలో కూడా కొంతమంది నేతలు బీఆర్ఎస్ తో పొత్తుపై కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి ఈ తరహా కామెంట్స్ చేశారు. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు కానీ, శాశ్వత శత్రువులు ఉండరన్నారు. గతంలో టీడీపీతో పొత్తు పెట్టుకుని, విడిపోయి, మళ్ళీ కలిసిన ఉదాహరణలను ఆయన గుర్తు చేస్తున్నారు. "నడవడానికి ఒక కాలు ఇబ్బందిగా ఉన్నప్పుడు మరో కాలు సాయం తీసుకోవడంలో తప్పులేదు" అనే సిద్ధాంతాన్ని ఆయన తెరపైకి తెచ్చారు. బీఆర్ఎస్ తో కలిస్తే తెలంగాణలో అధికారంలోకి రావడం సులభం అవుతుందనేది ఈ వర్గం ఆలోచన. అయితే బీజేపీలోనే బీఆర్ఎస్ తో పొత్తును వ్యతిరేకించే వాళ్లు కూడా ఉన్నారు. పాయల్ శంకర్ వంటి నేతలు ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. బీఆర్ఎస్ ను ఒక చచ్చిన శవంతో పోలుస్తూ, ఆ పార్టీ మళ్ళీ కోలుకునే అవకాశం లేదంటున్నారు. అటువంటి పార్టీతో పొత్తు అవసరం లేదని వారు ఖరాకండిగా చెబుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ మాత్రం బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని చాలాకాలంగా విమర్శిస్తోంది. బీఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్ పైన బీజేపీ ఎమ్మెల్యే పిటిషన్ వేయడం, ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితకు క్లీన్ చీట్ ఇవ్వడం లాంటి వాటిని కాంగ్రెస్ ఇందుకు ఉదాహరణలుగా చెప్తోంది. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి కూడా వచ్చే ఎన్నికల్లో ఆ రెండూ జట్టుకట్టి వచ్చినా కూడా ఓడిస్తానని ప్రకటించారు. అంతేకాదు.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడించేందుకు ఆ రెండూ తప్పకుండా కలుస్తాయని హస్తం నేతలు గట్టిగా భావిస్తున్నారు. మరోవైపు బీజేపీలోని కొంతమంది కీలక నేతలు, బీఆర్ఎస్ తో పొత్తుకు అనుకూలంగా ఉన్నారని సమాచారం. బీఆర్ఎస్ కోసమే బీజేపీని ఎదగకుండా అడ్డుకుంటున్నారని కమలం పార్టీలోనే కొంతమంది నేతలు అధిష్టానానికి ఫిర్యాదులు సైతం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో బీఆర్ఎస్ తో పొత్తుకు బీజేపీ ఏ మేరకు ఒప్పుకుంటుందనేది ఆసక్తికరం. కానీ రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం. అవసరాలకోసం ఎవరైనా, ఎప్పుడైనా, ఎవరితోనైనా కలిసే అవకాశం ఉంటుంది. కాబట్టి బీజేపీ ? బీఆర్ఎస్ కలవచ్చు.. కలవకపోవచ్చు. ఇవన్నీ ఎన్నికల లెక్కలు, సమీకరణాలపై ఆధారపడి ఉంటుంది. అయితే ఇప్పటికిప్పుడు ఎన్నికలు లేవు కాబట్టి ఈ పొత్తుపై ఇప్పుడే అంచనాకు రాలేం. మున్ముందు ఏం జరుగుతుందో వేచి చూడాలి.

# పెట్రోల్ కష్టాలకు కారణం ఎవరు?

హైదరాబాద్, మార్చి 27

హైదరాబాద్ నగరంలో గత కొన్ని రోజులుగా ఇంధన సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడటం సామాన్య వాహనదారులను ఇబ్బంది పెడుతోంది. రాష్ట్రంలోనూ, దేశంలోనూ తగినంత ఇంధన నిల్వలు ఉన్నాయని అటు కేంద్ర పెట్రోలియం శాఖ, ఇటు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ చెబుతున్నప్పటికీ, బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు దర్శనమివ్వడం గందరగోళానికి దారితీస్తోంది. ప్రభుత్వ లెక్కల్లో నిల్వలు పుష్కలంగా ఉన్నా, అవి వినియోగదారుడి వాహనం దాకా చేరకపోవడమే అసలు సమస్యగా మారింది. ఉన్నప్పటికీ బంకులకు చేరకపోవడానికి ప్రధాన కారణం 'సప్లై చైన్' లేదా రవాణా వ్యవస్థలో తలెత్తిన లోపాలేనని తెలుస్తోంది. చమురు కంపెనీల డిపోల నుండి బంకులకు ఇంధనాన్ని చేరవేసే ట్యాంకర్ల లభ్యత తగ్గడం లేదా రవాణా కాంట్రాక్టర్ల మధ్య తలెత్తిన సమన్వయ లోపం వల్ల సకాలంలో లోడింగ్ జరగడం లేదని చెబుతున్నారు. అయితే ముందుగానే డబ్బులు చెల్లించాలని మార్చిన నిబంధనల వల్ల కూడా.. పెట్రోల్ బంకులకు తగినంత ఇంధనం అందడం లేదనిచెబుతున్నారు. కొరత ఉందన్న చిన్నపాటి వదంతులు సోషల్ మీడియాలో వ్యాపించగానే, వాహనదారులు తమ అవసరానికి మించి ఇంధనాన్ని నింపుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. సాధారణంగా రోజూ 5 వేల లీటర్లు అమ్ముడయ్యే బంకులో, ఒకేసారి 15 వేల లీటర్ల డిమాండ్ రావడం వల్ల నిల్వలు త్వరగా అయిపోతున్నాయి. ఇదే క్రమంలో కొంతమంది బంకు నిర్వాహకులు ధరలు పెరుగుతాయన్న ఆశతో లేదా ముందస్తు జాగ్రత్తగా స్టాక్ ఉన్నా లేదని చెబుతూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారనే ఆరోపణలు కూడా వస్తున్నాయి. నిల్వలు ఉన్నాయని ప్రకటనలు ఇవ్వడానికే పరిమితమైన ప్రభుత్వ యంత్రాంగం, క్షేత్రస్థాయిలో తనిఖీలను విస్మరించిందన్న విమర్శలు వస్తున్నాయి. పౌరసరఫరాల శాఖ అధికారులు బంకుల్లోని నిల్వలను తనిఖీ చేసి, స్టాక్ ఉండి కూడా అమ్మని వారిపై చర్యలు తీసుకోవడం లేదని అంటున్నారు. డిపోల వద్ద ట్యాంకర్ల క్లియరెన్స్‌ను వేగవంతం చేసేలా చమురు కంపెనీలతో సమన్వయం చేసుకోవడంలో విఫలమవ్వడం వల్లే ఈ అనిశ్చితి కొనసాగుతోంది. ప్రస్తుత సంక్షోభం తొలగాలంటే కేవలం ప్రకటనలు సరిపోవు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను రంగంలోకి దింపి, ప్రతి బంకులో ఉన్న నిల్వలపై పారదర్శకత తీసుకురావాలి. ట్యాంకర్ల రవాణాను యుద్ధ ప్రాతిపదికన క్రమబద్ధీకరించి, రాత్రిపూట కూడా లోడింగ్ జరిగేలా చూడాలి. ప్రజల్లో ధైర్యం నింపేలా ప్రతి బంకు వద్ద అందుబాటులో ఉన్న స్టాక్ వివరాలను డిజిటల్ బోర్డుల ద్వారా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని అంటున్నారు.

=====================

# ఉచిత హామీలతో తడిసి ముద్దవుతున్న ఓటర్లు

చెన్నై, మార్చి 27,

ఎన్నికల వేళ ఓటర్లను ప్రసంగం చేసుకునేందుకు రాజకీయ పార్టీలు అనేక తాయిలాలు ప్రకటిస్తూ ఉంటాయి.. అందులోనూ ఉచిత పథకాలకు పుట్టినిల్లు లాంటి తమిళనాడు ఎన్నికలంటే ఉచితాల జోరు మామూలుగా ఉండదు. ఇప్పటికే పదుల సంఖ్యలో ఉచిత పథకాలను అక్కడి ప్రభుత్వాలు గతంలో అమలు చేసే ప్రస్తుత ప్రభుత్వం కూడా అమలు చేస్తూ ఉంది. 2026 అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావడంతో రాజకీయ పార్టీలు పొత్తుల ఏర్పాటు అంశం పూర్తి కాగానే ఓటర్లను ఆకట్టుకునేందుకు ఉచిత వరాల జల్లులు కురిపిస్తున్నాయి.. అందులో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న అన్నాడిఎంకె బీజేపీతో కలిసి కూటమిగా ఏర్పాటై ఎలాగైనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని గట్టిగా ప్రయత్నాలు చేస్తోంది. దీంతో ఓటర్లను ఆకట్టుకునేందుకు ఉచిత పథకాలను ప్రకటిస్తోంది. ఇప్పటికే అన్నాడీఎంకే చీఫ్ ఎడపాడి పళని స్వామి డీఎంకే అమలు చేస్తున్న పలు పథకాలకు కొనసాగింపుగా హామీలను ప్రకటించారు. డిఎంకె ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తుండగా.. అన్నా డీఎంకే అధికారంలోకి వస్తే పురుషులకు కూడా ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. డీఎంకె ప్రభుత్వం 1200 వృద్ధులకు ఇస్తున్న పెన్షన్ రెండు వేలకు పెంచుతామని అన్నా డిఎంకె హామీ ఇచ్చింది. వేయి రూపాయలుగా ఉన్న మహిళలకు ఇచ్చే ఆర్థిక సహాయాన్ని 2000 చేస్తామని మేనిఫెస్టోలో చేర్చింది. అలాగే.. ఇంటింటికి రూ. 10వేలు ఇస్తామని పేర్కొంది. తాజాగా అన్నాడీఎంకే మ్యానిఫెస్టోలో మరికొన్ని ఉచితాలను ప్రకటించింది. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికీ రిఫ్రిజిరేటర్ ఉచితంగా అందిస్తామని అన్నా డీఎంకే చీఫ్ పళనిస్వామి చెప్పారు. మహిళలు స్కూటీ కొనుగోలు కోసం 25 వేలు సాయం అందిస్తామని చెప్పారు. సొంతిల్లు లేని పేదలకు అమ్మ ఇంటి నిర్మించి ఇవ్వడం కూడా అన్నా డీఎంకే మ్యానిఫెస్టోలో ఉంది. ఉచిత రేషన్ బియ్యంతో పాటు, కిలో నూనె, కిలో కందిపప్పు ఉచితంగా ఇవ్వనున్నట్లు చెప్పారు. అయితే అన్నా డీఎంకే మానిఫెస్టో ఇంతటితో పూర్తి కాలేదట.. మరిన్ని ఉచితాలను త్వరలోనే ప్రకటించనున్నట్లు అన్నా డీఎంకే ముఖ్యనేతలు చెబుతున్నారు. ఇంకా డీఎంకే పూర్తి స్థాయి మానిఫెస్టో ప్రకటించలేదు.. విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ మేనిఫెస్టో కూడా రావాల్సి ఉంది. ఇవన్నీ వచ్చాక అందులో ఎలాంటి ఉచితాలు ఉంటాయి.. ఆ ఉచితలను చూసి అన్నాడీఎంకే ఇంకా ఎలాంటి యాడ్ ఆన్ పథకాలను ప్రకటిస్తుందో చూడాల్సి ఉంద

## సింహాచలం ఆలయ సెక్యూరిటీ గార్డుపై కత్తితో దాడి

విశాఖపట్నంవిశాఖ సింహాచలం దేవస్థానం సెక్యూరిటీ గార్డుపై గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో దాడి చేసారు. సింహాద్రి అప్పన్న అనుబంధ దేవాలయం కొండ దిగువన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద గురువారం రాత్రి ఘటన జరిగింది. గార్డు లక్ష్మణరావు విధులు నిమిత్తం వెళ్తుండగా కొందరు గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో ముఖం మీద తల పైన దాడికి దిగారు. దాంతో లక్ష్మణరావు అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. తల, ముఖం పై కత్తితో దాడి చేయడంతో సుమారుగా 30కుట్లు పడ్డాయని వైద్యులు వెల్లడించారు.

# ఇప్ప పువ్వు ఎక్కడ దొరుకుంది? ఎలా సేకరిస్తారు..?

హైదరాబాద్, మార్చి 27

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు వాడివేడిగా సాగుతున్న పీక్ టైమ్‌లో ఇప్ప పువ్వు ప్రస్తావన, సభలో రేపిన దుమారం తెలంగాణ రాజకీయాలను షేక్ చేసింది. అధికార ప్రతిపక్షాల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు, క్షమాపణల డిమాండ్‌లతో నిండు సభలో ఇప్ప చేసిన రాద్ధాంతం అంతా ఇంతా కాదు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్ప పువ్వు ప్రత్యేకత చాలా మందికి తెలియదు. ఇప్ప సారా పేరు వినే ఉంటారు, కొంతమంది ఇప్ప సారా రుచిని ఆస్వాదించి ఉంటారు. కానీ ఇప్ప పువ్వు అంటే కేవలం సారా మాత్రమే కాదు. ఇప్ప పువ్వు అంటే తెలంగాణ గిరిజనుల జీవనాధారం, ఆకలితో కడుపు మాడ్చుకునే అడవి బిడ్డలకు ప్రకృతి ప్రసాదించిన అమృతాహారం. తెలంగాణలోని ములుగు, ఆదిలాబాద్ వంటి జిల్లాల్లోని గిరిజన తండాలు, దట్టమైన అటవీ ప్రాంతాల్లో ఇప్ప పువ్వు విరివిగా దొరుకుతుంది. ముఖ్యంగా ఉట్నూరు ఏజెన్సీలో ఇప్ప పువ్వుకు ఉండే క్రేజే వేరు. వేసవి కాలంలో ఇప్ప చెట్ల నుంచి ఇప్ప పువ్వులు రాలుతుంటాయి. అందుకే వేసవిని గిరజనులు ఇప్ప సీజన్‌గా పిలుస్తుంటారు. ఇప్ప చెట్లు చూసేందుకు మర్రి చెట్టు మాదిరి మహా వృక్షాల్లా ఉంటాయి. ప్రతీ కొమ్మకూ ఇప్పపువ్వులు విరగబడి పూస్తుంటాయి. చెట్టు ఎక్కకుండా నేలపై రాలిన ఇప్ప పువ్వులను మాత్రమే గిరిజనులు ఏరుతుంటారు. రాత్రంతా చెట్ల నుంచి రాలిన ఇప్ప పువ్వులను ఏరేందుకు వందల మంది గిరిజనులు ,భార్య పిల్లలతో కలసి తెల్లవారుజామున 4గంటలకు నిద్రలేచిన వెంటనే ఖాళీ కడుపుతో అడవి లోపలికి వెళతారు. సుమారు 8 నుంచి 10 కిలోమీటర్లు అడవిలోకి వెళితే తప్ప ఇప్ప చెట్లు కనిపించవు. అలా చెట్ల కింద రాలిన పువ్వులను ఏరుకుని , తిరిగి మధ్యాహ్నం 2గంటల సమయానికి ఇంటికి చేరుకున్న తరువాత మాత్రమే భోజనం చేస్తారు. అలా నెలలో 20రోజులపాటు ఇప్ప దొరికితేనే ఆరోజు గిరిజన బిడ్డల కడుపునిండేది.

కిలో ఇప్ప పువ్వు ధర ఎంతంటే..?

ఇప్ప పువ్వును సేకరించిన తరువాత నాలుగు నుంచి ఐదు రోజులపాటు ఎండబెట్టి, ఎండు ద్రాక్ష రంగులోకి మారిన తరువాత బస్తాలలో తొక్కి పెట్టి నిల్వ ఉంచుతారు. అలా ఎండబెట్టిన పువ్వు సంవత్సరంపాటు నిల్వ ఉంటుంది. అడవిలో నిర్వహించే సంతల్లో ఒక్క కిలో ఇప్ప పువ్వు 40 నుంచి 50 రూపాయలకు అమ్ముతుంటారు గిరిజనులు. క్వింటా ఇప్ప పువ్వు 5 నుంచి 6వేల రూపాయలకుపైగా ధర పలుకుతుంది.

ఇప్ప పువ్వు ప్రయోజనాలు ఏంటి?

ఇప్ప పువ్వుతో అనేక ఆరోగ్య ప్రయోజనాలుంటాయంటున్నారు ఆయుర్వేద నిపుణులు. వివిధ ఆయుర్వేద మందుల తయారీలోనూ ఇప్ప పువ్వును ఎక్కువగా వినియోగిస్తుంటారు. ఇప్ప పువ్వు రసం తీసుకోవడం వల్ల కడుపులో అల్సర్, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు తొలిగిపోతాయి. ఇప్ప పువ్వును నీటిలో మరిగించి, ఆ నీటిని నోటిలో పుక్కిలి పట్టడం వల్ల నోటి పూత తగ్గుతుంది. ఇప్ప పువ్వు ఆయిల్ కీళ్ల నొప్పికి అద్భుతంగా పనిచేస్తుంది. పాలతో కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి మంచి పోషకాలు అందుతాయి. ఇప్ప పువ్వు రసంతో చర్మంపై దద్దుర్లు, దురద తగ్గుతాయి. ఇప్ప పువ్వుతో చేసే లడ్డూ, కుడుములతోపాటు వివిధ రకాల స్వీట్స్, గిరిజన వంటలు రుచిలో అద్భుతంగా ఉండటమే కాదు ఆరోగ్యానికి ఓ వరం.

ఇప్ప సారా తయారీ విధానం, ఆరోగ్యంపై ప్రభావం

అటవీ ప్రాంతాల్లో నిత్యం ఇప్పసారా కాయడం గిరిజన గ్రామాల్లో సర్వసాధారణం. వారం వారం నిర్వహించే గిరిజన సంతల్లో ఇప్ప సారాకు ఉండే ప్రత్యేకతే వేరు. మహానగరాలు, పట్టణాలతోపాటు దూర ప్రాంతాలను నుంచి సైతం ఇప్పసారా తాగేందుకు గిరిజన గ్రామాలకు క్యూ కడుతుంటారు. అంతలా ప్రత్యేకమైన ఇప్పసారా తయారీ విధానం వినూత్నంగా ఉంటుంది. ఎండబెట్టిన ఇప్ప పువ్వులను కడిగి రెండు లేదా మూడు రోజుల పాటు ఓ పాత్రలో నానబెడతారు. ఏ మాత్రం కదలకుండా ఇప్ప నీటిని పులయబెట్టిన తరువాత , ఓ పెద్ద పాత్రలో ఉంచి కట్టెల పొయ్యిపై కుండపైన కుండ పెడతారు. పులయబెట్టిన ఇప్పపువ్వు నీటి ఉంచిన పాత్ర కింద మంటపెడుతూ, ఆ పాత్రపైన మరో ఖాళీ కుండకు మధ్యలో సారా బయటకు వెళ్లేలా పైపు అమరుస్తారు. మట్టిపాత్రపైన మరో నీటి కుండను పెట్టి మంటపెడతారు. పులియబెట్టిన ఇప్ప పువ్వునీరు ఆవిరిగా మారి మధ్య కుండకు ఏర్పాటు చేసిన పైపు ద్వారా బయటకు వస్తుంది. అలా వచ్చే ఇప్పసారాను ఫైనల్ గా మరో పాత్రలోకి సేకరిస్తారు. ఇలా సేకరించిన ఇప్పసారా రుచి అద్భుతంగా ఉంటుంది. ఆరోగ్యంపై ఇప్పసారా చెడు ప్రభావం చూపనప్పటికీ, సారా సేవించడం ఆరోగ్యానికి మంచిది కాదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. కానీ ఇక్కడ ఇప్ప సారా తాగడకుండా గిరిజనులే ఉండలేరు. ఇప్పసారా అంటే వీరి సంస్కృతిలో భాగం.

## తల రాతను మార్చలేం కానీ.. తలకు హెల్మెట్ పెట్టి చావును తప్పించవచ్చు

జొన్నాడ (ఆలమూరు)హెల్మెట్ భారం కాదు.. మన ప్రాణానికి రక్షణ కవచమని మన కోసం ఇంట్లో ఎదురుచూసే ప్రాణాలున్నాయని, హెల్మెట్ ధరించడం మర్చిపోకూడదని, తల రాతను మార్చలేం కానీ... తలకు హెల్మెట్ పెట్టి చావును తప్పించుకోవచ్చునని రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ అన్నారు. ఆలమూరు మండలం జొన్నాడ నుండి మడికి వరకు 216ఏ జాతీయ రహదారిపై వెళ్ళు ద్విచక్ర వాహనదారులకు ఆలమూరు ఎస్సై జి నరేష్ తో కలిసి హెల్మెట్ దారణపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ విద్యాసాగర్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించి మీ ప్రాణాలు కాపాడుకోవాలని, రహదారి ప్రమాదాల నివారణే లక్ష్యంగా హెల్మెట్లు ధరించాలని అన్నారు. స్టైల్ కోసం హెల్మెట్ వదలద్దని, మన లైఫ్ కోసం హెల్మెట్ మరువద్దని, బైక్ రేస్ కాదు.. హెల్మెట్ లేకపోతే నీజీవితం లాస్ అని మీ తల మీ కుటుంబానికి ఆస్తిని దానిని జాగ్రత్తగా చూసుకోండని హెచ్చరించారు. అనంతరం హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రధాన ఉపయోగాలను వివరిస్తూ ప్రాణాపాయం నుండి రక్షణ రోడ్డు ప్రమాదాల్లో సంభవించే మరణాలలో 80% పైగా తలకు తగిలిన గాయాల వల్లే జరుగుతాయని, హెల్మెట్ ధరించడం వల్ల మెదడుకు గాయం అయ్యే ప్రమాదం 70% నుండి 80% వరకు తగ్గుతుందని, కంటి రక్షణ హెల్మెట్ ముందు ఉండే గ్లాస్ ప్రయాణ సమయంలో గాలి, ధూళి, పురుగులు, ఇసుక రేణువులు కంట్లో పడకుండా కాపాడుతుందని, దీనివల్ల దృష్టి మళ్ల కుండా ప్రశాంతంగా వాహనం నడపవచ్చునని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వల్ల జరిమానాలు కట్టాల్సిన అవసరం ఉండదుని, ఇది మీ ఆర్థిక పొదుపుతో పాటు బాధ్యతా యుతమైన పౌరుడిగా గుర్తింపునిస్తుందని అన్నారు.

# టర్మ్ ఇన్సూరెన్స్ తో రికార్డ్ క్రియేట్ చేస్తారా...

హైదరాబాద్, మార్చి 27,

తెలంగాణ ప్రభుత్వ బడ్జెట్‌లో అత్యంత ఆకర్షణీయమైన ప్రకటన "ఇందిరమ్మ ఫ్యామిలీ లైఫ్ ఇన్సూరెన్స్ స్కీమ్". డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం ప్రకారం, 2026 జూన్ 2 నుంచి రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. పేదలు, మధ్యతరగతి, ధనికులు అనే తేడా లేకుండా అందరికీ ఈ పథకం వర్తిస్తుందనడం వల్ల ఈ హామీ సాధారణ సంక్షేమ పథకాన్ని మించిన రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పథకం కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం ఒక్కసారిగా ఆర్థికంగా కుంగిపోకుండా రక్షించే సోషల్ సెక్యూరిటీ స్కీం అనొచ్చు. ఉపముఖ్యమంత్రి బడ్జెట్ ప్రసంగంలో చెప్పినట్టు తెలంగాణ యే దేశంలో మొదటిదా అంటే కాదని చెప్పొచ్చు. ఎందుకంటే నాగాలాండ్ ఇప్పటికే పేరుతో 2024 ఆగస్టు 15న ఒక రాష్ట్రవ్యాప్త కుటుంబ-ఆధారిత బీమా మోడల్‌ను ప్రారంభించింది. ఆ పథకంలో కుటుంబ పోషకుడు మరణించినప్పుడు రూ.2 లక్షల జీవిత బీమా కల్పించింది. అయితే లబ్దిదారుల సంఖ్యాపరంగా చూస్తే కేవలం 2.5 లక్షల కుంటుంబాలు మాత్రమే అంటే తెలంగాణ లబ్దిదారుల్లో అవి కేవలం 2.1 శాతం మాత్రమే.. అందువల్ల తెలంగాణ మొట్టమొదటి రాష్ట్రం కాదు కానీ కోటీ పదిహేను లక్షల కుటుంబాలు లక్ష్యంగా ఇంత పెద్ద స్థాయి పథకం మాత్రమే తెలంగాణ మాత్రమే అని చెప్పొచ్చు. ఇప్పటికే కేంద్రం అమలు చేస్తున్న ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనతో పోల్చితే... ఖఓఏఏఃజ వ్యక్తిగత జీవిత బీమా పథకం. దానిలో ఏదేని కారణంతో బీమా పొందిన వ్యక్తి మరణిస్తే రూ.2 లక్షల కవరేజ్ ఉంటుంది. అందులో చేరేందుకు 18 నుంచి 50 ఏళ్ల మధ్య వయస్సు వారై ఉండాలి. ఈ పథకం బ్యాంక్ లేదా పోస్టాఫీస్ ఖాతా ద్వారా, ప్రతి సంవత్సరం రూ.436 ప్రీమియం మన బ్యాంకు ఖాతా నుంచి ఆటో-డెబిట్ అవుతోంది. అంటే ఇది అందరికీ అందే సార్వత్రిక పథకం కాదు; వ్యక్తిగతంగా నమోదు చేసుకుని పథకంలో చేరితేనే వర్తిస్తుంది. తెలంగాణ ప్రకటించిన పథకం మాత్రం మరింత విస్తృతమైంది. ఇది కుటుంబం ఒక యూనిట్‌గా, రూ.5 లక్షలు బీమా కవరేజీ వర్తిస్తుంది. పైగా ప్రభుత్వం దీన్ని సంక్షేమ హామీగా ప్రకటిస్తోంది, ప్రీమియం కూడా ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఈ తేడా చిన్నది కాదు ఒకరకంగా చెప్పాలంటే ప్రజాసంక్షేమ విధానంలో చాలా పెద్ద ముందడుగు. "ఇందిరమ్మ ఫ్యామిలీ లైఫ్ ఇన్సూరెన్స్ స్కీమ్"కు సంబంధించిన పూర్తి విధి విధానాలింకా రూపొందించలేదు. కేంద్ర పథకం ఖఓఏఏఃజతో తెలంగాణ స్కీమ్‌ను కలపగలరా అనే ఆలోచనపై ఇప్పటికెలాంటి స్పష్టతా లేదు. అయితే రాష్ట్ర ప్రభుత్వం పలు వెసులుబాట్లు పరిశీలించొచ్చు. ఒకటి, రాష్ట్రమే సొంతంగా ఒక గ్రూప్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకం నడపడం. రెండోది, ఖఓఏఏఃజని ఆసరా చేసుకుని దానికి రాష్ట్రం టాప్-అప్ కవరేజ్ ఇవ్వడం. మూడోది, అర్హులైన వారికి ప్రీమియం రాష్ట్రం చెల్లించి, మిగిలిన వర్గాలకు వేరుగా పథకం అమలుచేయడం. కానీ ఒక సమస్య ఉంది. ఖఓఏఏఃజలో వయో పరిమితి, బ్యాంక్ ఖాతా, ఇఃనీనిబవనిబి, జీనినిబీజీశ్రీ తీవనివలిజీశ్రీ వంటి షరతులు ఉన్నాయి. తెలంగాణ బడ్జెట్ ప్రసంగంలో మాత్రం "అందరికీ" అనే మాట ఉంది. కాబట్టి రాష్ట్రంపై భారం మాత్రం భారీగానే వుండొచ్చు. పేదల కోసం, గ్రామీణ భూమి లేని కుటుంబాల కోసం, అసంఘటిత కార్మికుల కోసం, ప్రమాద బీమా అవసరమున్న వర్గాల కోసం గతంలో ఇలాంటి పథకాలు వచ్చాయి. కానీ "ప్రతి కుటుంబానికి జీవిత బీమా" అనే స్థాయిలో, రాష్ట్రం అధికారికంగా పెద్ద ఎత్తున హామీ ఇవ్వడం మాత్రం తెలంగాణనే మొదటి రాష్ట్రం. అందుకే తెలంగాణ ప్రకటన రాజకీయంగా కూడా ప్రాధాన్యత సంతరించుకోనుంది. పైగా కేవలం పేదలకే పరిమితం కాకుండా మధ్యతరగతి, ఎగువ తరగతుల వారికీ బీమా అందించడం సంక్షేమ పథకాల అమలులో ఓ పెద్ద మలుపు.

ఐదు ప్రధాన సవాళ్లు

మొదటిది కుటుంబ నిర్వచనం- కుటుంబం అంటే ఎవరెవరు?

రెండోది కుటుంబ పోషకుడు గుర్తింపు- ఒక కుటుంబంలో ఇద్దరు సంపాదిస్తే? మహిళే ప్రధాన ఆదాయ వనరు అయితే?

మూడోది వయస్సు, రిస్క్, ప్రీమియం భారం ? వయస్సు పరిమితి లేకుండా పెద్ద ఎత్తున కవరేజ్ ఇస్తే ప్రీమియం ఖర్చు గణనీయంగా పెరగొచ్చు.

నాలుగోది లబ్ధిదారుల జాబితా ? లబ్ధిదారుల డేటాబేస్ బలంగా లేకపోతే క్లెయిమ్‌ల వద్ద వివాదాలు మొదలవుతాయి.

ఐదోది, అంతకంటే ముఖ్యమైనది క్లెయిమ్ సెటిల్‌మెంట్ వేగం. ఇప్పటికే ఇలాంటి పథకం అమలవుతున్న నాగాలాండ్‌లో ఎదురవుతున్న ప్రధాన సవాలు.

మొత్తానికి పథకం విజయవంతంగా అమలైతే ఆరోగ్యశ్రీ పథకంతో రాజశేఖర్ రెడ్డికి, రైతు భీమా, రైతు బందుతో కేసీఆర్‌కి వచ్చిన మంచి గుర్తింపు రేవంత్ రెడ్డికీ వస్తుంది. గ్రామీణ ఉపాధి హామీ పథకం లాగా తెలుగు రాష్ట్రం మరోసారి దేశానికి ఆదర్శంగా నిలవగల స్థాయి ఈ అందరికీ ఉచిత జీవిత బీమా పథకానికుంది. కాబట్టి అవరోధాలు లేకుండా అమలు చేయడంలోనే రేవంత్ సర్కార్ సత్తా నిరూపితమౌతుంది.

# తెనాలిలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

గుంటూరు.. మార్చి 27,

తెనాలి పట్టణంలో శ్రీరామ నవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు,. తెనాలి పట్టణంలోని వాడవాడలలో భక్తులు ఉత్సాహంగా పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. తెనాలి గాడిబావి సెంటర్ల వద్ద సీతారాముల కళ్యాణ ఉత్సవం వైభవంగా జరిగింది. వేదమంత్రాల నడుమ అర్చకులు నిర్వహించిన ఈ దివ్య కళ్యాణ కార్యక్రమాన్ని చూడటానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. కళ్యాణం అనంతరం భక్తమహాసైనులకు నుచ్చాలా తరంపరాలను ప్రసాదంగా అందించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే తెనాలి హనుమాన్ చౌక్ ప్రాంతంలోని రామమందిరంలో కూడా సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగింది. ఆలయ ప్రాంగణం పుష్పాలతో అలంకరించి పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ వేడుకల ద్వారా పట్టణంలో భక్తి, ఆధ్యాత్మికత మరింత పెరిగింది. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అందరూ పాల్గొని పండుగను ఆనందంగా జరుపుకున్నారు. స్థానిక నిర్వాహకులు, ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంపై భక్తులు అభినందనలు తెలిపారు. మొత్తంగా తెనాలి పట్టణం భక్తిరసంలో మునిగిపోయింది.

# రామనవమి శోభా యాత్ర ఏర్పాట్లను పరిశీలించిన సీపీ




హైదరాబాద్

శ్రీరామనవమి శోభాయాత్రను పురస్కరించుకుని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, శుక్రవారం సీతారాం బాగ్ పరిసరాల్లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మీడియాతో మాట్లాడుతూ, నగరంలో జరగనున్న శ్రీరాముడి శోభాయాత్ర ప్రశాంతంగా సాగేందుకు పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని వెల్లడించారు. ఈ యాత్ర ఇవాళ మధ్యాహ్నం 2 గంటలకు సీతారాం బాగ్ ఆలయం నుంచి ప్రారంభమై, రాత్రి 10 గంటల కల్లా ముగిసేలా పక్కా రూట్ మ్యాన్ సిద్ధం చేశామని తెలిపారు. ఇప్పటికే పలు శాఖల అధికారులతో కలిసి యాత్ర సాగే మార్గాలను క్షుణ్ణంగా పరిశీలించామని, ఎక్కడా ఎటువంటి ఆటంకాలు కలగకుండా డ్రోన్లు, సీసీ టీవీ కెమెరాల ద్వారా నిరంతరం నిశితంగా పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. ఈ భారీ శోభాయాత్ర కోసం దాదాపు 3 వేల మంది సిబ్బందితో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు వివరించారు. అంతకుముందు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, కలిసి ఆయన శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# సమృద్ధిగా వర్షాలు పడాలి పంటలు పండాలి:

## ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి: మంత్రి పొన్నం ప్రభాకర్

వేములవాడ మార్చి 27,

శ్రీ సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తలంబ్రాలు వేములవాడలో అందజేత. శ్రీ సీతారాముల ఆశీస్సులతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు పడాలి, పంటలు పండాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. శ్రీ రామ నవమి సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న శివార్చన స్టేజి వద్ద శ్రీ సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తలంబ్రాలు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. శ్రీ సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించామని తెలిపారు. శ్రీ సీతారాముల ఆశీస్సులతో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలన్నారు. వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం: ప్రభుత్వ విప్‌వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న శివార్చన స్టేజీ వద్ద శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆయన మాట్లాడుతూ. వేములవాడలో శ్రీ సీతారాముల కల్యాణం సంప్రదాయంగా వస్తుందని వివరించారు. కల్యాణానికి 50వేల భక్తులు వస్తారనే అంచనా మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. పందిళ్లు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయించామని పేర్కొన్నారు. నూతన వేదిక వద్ద శ్రీ శివ, శ్రీ సీతారాముల కల్యాణం వేడుకలు దేవాదాయ శాఖ ఆద్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు అవుతున్నాయని వివరించారు. శ్రీ సీతారాముల ఆశీస్సులు రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.

# పలు ఆలయాలలలో ఎంపి ఈటల శ్రీరామనవమి పూజలు



సికింద్రాబాద్.. మార్చి 27,

శ్రీరామనవమిని పురస్కరించుకుని కంటోన్మెంట్ లోని పలు రామ మందిరాలలో జరిగిన శ్రీసీతారామ కళ్యాణ మహోత్సవంలో మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించారు. వివిధ రకాల పూలు పండ్ల అలంకరణలతో రామాలయాలు శోభాయామానంగా ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. శ్రీ సీతారాముల కళ్యాణాన్ని చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు.

# శ్రీ కోదండరామాలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

తిరుపతి 2026 మార్చి 27

తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఉదయం మూలవర్లకు అభిషేకం చేశారు. ఉదయం 8 నుండి 9 గంటల వరకు ఊంజల్ మండపంలో శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. సాయంత్రం 3 నుండి 4 గంటల వరకు శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామివారి మఠం నుండి అర్చకులు నూతన వస్త్రాలను తీసుకొని విమాన ప్రదక్షిణగా వచ్చి స్వామివారి మూలవర్లకు, ఉత్సవర్లకు సమర్పించారు. ఆ తరువాత శ్రీరామ జన్మపురాణం, ఆస్థానం నిర్వహించారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు శ్రీరామచంద్రమూర్తి తన ప్రియభక్తుడైన హనుమంత వాహనాన్ని అధిష్టించి ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షిస్తారు.

# తాడిపత్రిలో కాల్పుల కలకలం

తాడిపత్రి మార్చి 27

ఏడేళ్ల బాలుడిని దారుణంగా చంపిన సర్వేష్పై పోలీసులు ఆరు రౌండ్లు కాల్పులు జరిపారు. కోన ఉప్పలపాడులో ఏడేళ్ల బాలుడు హేమచంద్రను డబ్బు కోసం కిడ్నాప్ చేసి సర్వేష్ హత్య చేసిన విషయం తెలిసిందే. పోలీసులు నిందితుడు సర్వేష్ను అదుపులోకి తీసుకున్నారు.

సీన్ రీకన్ స్ట్రక్షన్ చేస్తుండగా నిందితుడు సర్వేష్ పారిపోయేందుకు యత్నం చేసాడు. సీఐ రామసుబ్బయ్య, మరో కానిస్టేబుల్పై బీరు బాటిల్తో దాడి చేశాడని పోలీసులు అంటున్నారు. ఆత్మరక్షణ కోసం సర్వేష్పై ఆరు రౌండ్ల కాల్పులు జరిపామని అంటున్నారు. ఇందులో నాలుగు రౌండ్లు గాలిలోకి రెండు రౌండ్లు మోకాళ్ళ కిందకు కాల్చారు. ఘటనలో సిఐ రామసుబ్బయ్య, మరో కానిస్టేబుల్ వెంకటేష్ నాయక్ కు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం పోలీసులు, నిందితుడు తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన సీఐ, కానిస్టేబుల్ను ఎస్పీ, అడిషనల్ ఎస్పీ రోహిత్ చౌదరీపరామర్శించారు.

# కడప టీడీపీలో మొదలైన ఆధిపత్య పోరు

## దాడులకు దారితీస్తున్న డివిజన్ ఇంచార్జి వ్యవహారం

కడప మార్చి 27

కడప తెలుగు దేశం పార్టీలో ఆధిపత్య పోరు శృతి మించుతోంది. తాజాగా పరస్పర దాడులకు దారితీసింది. 4వ డివిజన్ పరిధిలో పాత టీడీపీ నేతలకి, వైసీపీ నుంచి వచ్చిన వలస నేతల వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. కర్రలతో దాడులు జరిగాయి. ఘటనలో టీడీపీ డివిజన్ ఇంచార్జి ఆవుల వెంకటేష్కు తీవ్ర గాయాలు అయ్యాయి. మూకుమ్మడిగా 20 మందిగా దాడి చేసినట్లు వెంకటేష్ అరోపణ.

ఇటీవల వైసీపీని వీడి టీడీపీలో ఒర్సు బాలకొండయ్య చెరాడు. ఎమ్మెల్యే మాధవి రెడ్డి సమక్షంలో బాలకొండయ్య పార్టీ కండువా కప్పుకున్నాడు. అప్పటి నుంచి పాత నేతల మధ్య ఆధిపత్య పోరు ముదిరింది. మాట్లాడాలని పిలిచి 20 మంది తనపై కర్రలతో దాడి చేశారని వెంకటేష్ ఆరోపించాడు.

# జిన్నారం మున్సిపల్ కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవం



జిన్నారం మున్సిపల్ (భారత శక్తి న్యూస్) మార్చి 27:

సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ కేంద్రంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం రామాలయ దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ ఎర్రంతగారి ఆంజనేయులు ఆధ్వర్యంలో వందలాది భక్తుల, గ్రామ ప్రజల మధ్య కన్నుల పండుగగా అత్యంత వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం ప్రధాన అర్చకులు లక్ష్మణ్ పంతులు నేత్రుత్వంలో నిర్వహించారు.

ఉత్సవ కమిటీ, గ్రామ పెద్దల సమక్షంలో సీతారాములను కల్యాణ సందర్భంగా ప్రత్యేక ఊరేగింపుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పలువురు దంపతులు కళ్యాణ మహోత్సవ కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం పెద్దమగుడం గ్రామ ప్రజలు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని తిలకించి భగవంతుని కృపకు పాత్రులు అయ్యారు.


# జగ్గారెడ్డి ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు

**-రామ్ మందిర్ లోని సీతారాముల విగ్రహాలకు రెండున్నర కోట్ల విలువైన బంగారు వెండి ఆభరణాలు తయారు చేయించి అలంకరించిన జగ్గారెడ్డి కుటుంబం**

**- కల్యాణోత్సవంలో పాల్గొన్న పలువురు పీఠాధిపతులు**

**- కళ్యాణం తిలకించడానికి క్యూ కట్టిన భక్తులు**


**- సీతారాముల కళ్యాణం తో దద్దరిల్లిన సంగారెడ్డి పట్టణం**



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, మార్చి 27:

సంగారెడ్డి పట్టణంలోని రామ్ మందిర్ లో శ్రీరామనవమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాలను రంగంపేట పీఠాధిపతి మాధవనంద సరస్వతీ స్వామి జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు మహేశ్వర శర్మ సిద్ధాంతి సమక్షంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సీతారాముల అలంకరణ కోసం జగ్గారెడ్డి కుటుంబం విలువైన బంగారు ఆభరణాలను ఉత్సవాల నేపథ్యంలో స్వామివారికి బహుకరించి అలంకరించారు. ఉదయం నుంచి వేడుకల్లో పాల్గొనేందుకు పట్టణానికి చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వీక్షించేందుకు క్యూ కట్టారు. సీతారాముల కోసం జగ్గారెడ్డి 2.50 కోట్ల రూపాయల విలువైన బంగారు వెండి ఆభరణాలను చేయించారు. కర్ణభరణాలతో కూడిన కిరీటాలు కంఠాభరణాలు వడ్డాణాలు పద్మ పాదాలు ధనుస్సు బాణం యజ్ఞోపవేతం నయనాలు తిలకాలు ముక్కు పోగు శంకు చక్రాలు అమ్మవారికి మంగళసూత్రం అమ్మవారికి కమలహస్తం రాములవారికి శరంతో కూడిన హస్తం తో పాటు పది కిలోల వెండితో ఆదిశేషుడు వెండి కళ్యాణపీఠ తో జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు భారీ ఊరేగింపు మేళా తాళాల మధ్యన ఆలయానికి చేరుకున్నారు. ఆభరణాలకు ప్రత్యేక పూజలు అనంతరం సీతారాముల విగ్రహాలకు అలంకరించి రాములోరి కల్యాణాన్ని అత్యంత వైభవంగా భక్తజన సమక్షంలో కన్నుల పండుగ జరిపించారు. సీతారాముల విగ్రహాలకు అలంకరించిన బంగారు వెండి ఆభరణాలను చూసిన భక్త జనాలు వేనోళ్ల పొగిడారు. వేడుకల్లో పాల్గొని కళ్యాణాన్ని తిలకించిన భక్తుల కోసం జగ్గారెడ్డి అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. వందలాదిగా తరలివచ్చిన భక్తజనంతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. రామ్ మందిర్ ప్రాంగణం తో పాటు పట్టణంలో పూర్తిగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవ నిర్వాహకులు ప్రజా ప్రతినిధులు మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ కోదండ సీతారామచంద్ర స్వామి వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు



పటాన్ చెరువు (భారత శక్తి న్యూస్) మార్చి 27:

శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రఖ్యాత శ్రీ కోదండ సీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్వహించనున్న కళ్యాణ మహోత్సవం పురస్కరించుకొని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి యాదమ్మ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు.

శుక్రవారం ఉదయం భాజా భజంత్రీలు, ఉత్సవ కమిటీ సభ్యులు, కుటుంబ సభ్యులతో కలిసి తమ నివాసం నుండి రామాలయం వరకు భక్తి భావంతో బయలుదేరి స్వామివార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ రోజు మధ్యాహ్నం అభిజిత్ లగ్నంలో సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబోతున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, గూడెం పల్లవి విక్రమ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అశోక్, నరసింహ చార్యులు, వెంకటేష్. ధనరాజ్ గౌడ్, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# బీరంగూడ డివిజన్లో అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణ వైభోగం

**-సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలకు హాజరైన బి జె పి రాష్ట్ర నాయకులు ఎడ్ల రమేష్**



పటాన్ చెరువు (భారత శక్తి న్యూస్) మార్చి 27:పటాన్చెరు నియోజకవర్గం బీరంగూడ ప్రాంతంలో శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని పలు దేవాలయాలలో కాలనీలలో సీతా- రామచంద్ర ప్రభు దంపతుల కళ్యాణమహోత్సవ కార్యక్రమాలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బి జె పి రాష్ట్ర నాయకులు ఎడ్ల రమేష్ మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ సంస్కృతి సాంప్రదాయాలకు లోక కళ్యాణ పురుషుడు ధర్మానికి స్ఫూర్తి హిందూ ప్రజలు ఆరాధించే ఆరాధ దైవం మన భగవంతుడు సీతారాముల కళ్యాణ మహోత్సవం దేశవ్యాప్తంగా నిర్వహించుకోవడం ఆనందం గా ఉందన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా బీరంగూడ లో అత్యంత కనుల పండుగగా అంబరాన్ని అంటే సంబరాల మధ్య సీతారాముల కళ్యాణం జరుపుకోవడం ఆ కళ్యాణానికి హాజరై భగవంతుని కృపకు పాత్రులు కావడం సంతోషంగా ఉందని అన్నారు. సీతారాముల కరుణాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, పాడి పంటలతో, ధన ధాన్య రాశులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా నాయకులు, ప్రజలు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మే 1న నాంచారమ్మ జాతర వేడుకలు




తెలుగు జిల్లా ప్రతినిధి, మార్చి 27 (భారత శక్తి):

ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ పౌర్ణమికి వైభవంగా నిర్వహించబడే ఎరుకల నాంచారమ్మ జాతర మే 1న వైభవంగా నిర్వహించనున్నామని ఉత్సవ కమిటీ చైర్మన్ లోకిని రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామానుజాపూర్ పరిధిలో నాంచారమ్మ జాతర నిర్వహించేందుకు ముందస్తుగా ఆలయాన్ని శుద్ధి చేశారు. పసుపు కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నాంచారమ్మ జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ లోకిని రాజు మాట్లాడారు. తెలుగుజాతిని ఏకం చేసి పరిపాలించిన కాకతీయుల కాలంలో రామప్ప దేవాలయం తో పాటు ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ గ్రామ సమీపంలోని పంట పొలాల్లో 8 వందల సంవత్సరాల క్రితం ఎరుకల నాంచారమ్మ (పంచకూటాలయం) దేవాలయం నిర్మించబడిందన్నారు. 2018 ఏప్రిల్ 29న మొదటిసారి నాంచారమ్మ జాతరను నిర్వహించామన్నారు. నాలుగు రాష్ట్రాల నుంచి జాతరకు భక్తులు తరలిస్తారని చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాదిగా వచ్చే భక్తుల కోసం అధికారుల సహకారంతో అన్ని రకాల సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. నాంచారమ్మ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉంటాయని అన్నారు. ఈసారి జాతరకు అధికారులు, ప్రజాప్రతినిధులను అన్ని జిల్లాల నాయకులు ఆహ్వానించాలని కోరారు. జాతర విజయవంతం కోసం అధికారులతో పాటు స్థానికులు సహకరించాలని లోకిని రాజు కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనేటి రాజు , కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కూతాటి శ్రీనివాస్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మానుపాటి రమేష్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లకొండ ఎల్లా స్వామి, వరంగల్ నాయకులు పోనీ సదానందం, స్వామి, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మేడ బంగారయ్య, ములుగు జిల్లా యూత్ నాయకులు సాగర్, ములుగు జిల్లా నాయకులు రాంబాబు, కింసారం రాజు, కేతిరి సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో రూ.200 కోట్ల స్కాం

**-పూజారి కొడుకు ప్రమాదానికి మంత్రి సీతక్కదే బాధ్యత**

**- రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి**





ములుగు జిల్లా ప్రతినిధి, మార్చి 27 (భారత శక్తి) : ములుగు జిల్లా తాడ్వాయి మండలం లోని మేడారం సమ్మక్క, సారలమ్మ అభివృద్ధి పనుల పేరుతోవనదేవతలను కూడా వదలలేదు మంత్రి సీతక్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్ల కుంభకోణం చేశారని రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి ఆరోపించారు. శతాబ్దాల పాటు నిలిచిపోయేలా పనులు చేస్తున్నామని సర్కారు గొప్పలు చెప్పుకున్నదని, కానీ జాతర పూర్తైన వారం రోజులకే అక్కడ రాతి కట్టడాలు కూలిపోయాయన్నారు. అయినా కూడా సర్కారు సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ఇప్పుడు ఏకంగా ఆలయ పూజారి రమేష్ కుమారుడు తన కాళ్లను కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. రూ.200 కోట్లు మింగేసి పూర్తిగా నాణ్యతాలోపంతో పనులు చేశారని మండిపడ్డారు.

సర్కారు అవినీతికి ఏకంగా ఆలయ పూజారి కుమారుడు ప్రాణాపాయంతో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. ఈ ఘటనకు మంత్రి సీతక్కే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బాలుడికి పూర్తిగా ప్రభుత్వ ఖర్చులతో మెరుగైన వైద్యం అందించాలని, వారి కుటుంబాన్ని కూడా ఆర్థిక ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కమిషన్లకు ఆశపడి, అత్యంత దారుణంగా నాణ్యతా లోపంతో పనులు చేసినందుకు వనదేవతలను అవమానించినందుకు గిరిజన బిడ్డలకు, యావత్ తెలంగాణ సమాజానికి మంత్రి సీతక్క క్షమాపణలు చెప్పాలన్నారు.

అయినదానికి కాని దానికి తాను గిరిజన బిడ్డనంటూ సింపథి ప్రయత్నాలు చేసే సీతక్క వనదేవతల గద్దెల నిర్మాణంలో మాత్రం ఆ విషయం మరిచిపోయారని కేవలం కమిషన్ల గురించే ఆలోచించినట్టుగా అక్కడి పనులు.. ప్రమాదాలను చూస్తే అర్థమవుతోందన్నారు.

నిర్మాణాలు నాణ్యతా లోపంతో ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ ముందే హెచ్చరించిందని సతీష్ రెడ్డి అన్నారు. స్వయంగా తమ పార్టీ నాయకులు అక్కడికి వెళ్లి మరీ ప్రపంచానికి చూపించారన్నారు. అయినా కూడా సర్కారు గానీ స్వయంగా ఆదివాసీ బిడ్డనని చెప్పుకునే సీతక్క కూడా స్పందించకపోవడం దారుణమన్నారు. హెచ్చరించిన తర్వాత కూడా నాణ్యతా లోపంపై, సదరు కాంట్రాక్టరుపై చర్యలు తీసుకోకపోవడంతోనే ఇప్పుడు బాలుడు కాళ్లు కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మేడారం అభివృద్ధి పనుల్లో జరిగిన అవినీతిపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రతీ దానికి ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ను నియమించే రేవంత్ రెడ్డి వెంటనే మేడారం పనులపై సిట్ దర్యాప్తునకు గానీ సిట్టింగ్ జడ్జితో గానీ దర్యాప్తునకు ఆదేశించాలన్నారు. లేకపోతే ఈ అవినీతిలో ముఖ్యమంత్రితో సహా కేబినెట్ మొత్తానికి భాగస్వామ్యం ఉందని భావించాల్సి వస్తుందన్నారు.

# వైభవంగా సీతారాముల కల్యాణం





ములుగు జిల్లా ప్రతినిధి, మార్చి 27(భారత శక్తి): శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారాముల కల్యాణ మహోత్సవాలు శుక్రవారం ములుగు జిల్లాలో గ్రామ గ్రామాన అంగరంగ వైభవంగా జరిగాయి. ములుగులోని రామాలయాలలో మధ్యాహ్నం జానకీ రాములకు వేదపండితులు వివాహం జరిపించారు. అధిక సంఖ్యలో భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. గొల్లవాడ రామాలయంలో ములుగు మున్సిపాలిటీ కౌన్సిలర్ గంద్రకోట వాణి కుమార్ దంపతులు సీతారాముల కల్యాణ మహోత్సవం అన్ నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతలపూడి భాస్కరెడ్డి హాజరయ్యారు కాపువాడలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం, హనుమాన్ బస్తీలోని హనుమాన్ ఆలయాల ఆధ్వర్యంలో వేరువేరుగా సీతారాముల విగ్రహాలను, చిత్రపటాలను ప్రత్యేకంగా అలకరించి ట్రాక్టర్లలో ఉంచి పట్టణంలో శోభయాత్ర నిర్వహించారు. ములుగు జిల్లా పది మండలాల్లోని గ్రామా గ్రామాన స్వామివారి కల్యాణ మహోత్స వాన్నినిర్వహించారు. అన్ని రామాలయాలలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆయా మండలాల్లోని, గ్రామాల్లోని నాయకులు యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్



పటాన్ చెరువు, (భారత శక్తి న్యూస్) మార్చి 27:

పవిత్రమైన శ్రీరామనవమి సందర్భంగా బీరంగూడ డివిజన్ పరిధిలోని స్పందనపురి కాలనీ, గీతా హోమ్స్, పటేల్ గూడా, విఆర్పి హోమ్స్, బి.ఎం.ఎస్ కాలనీ, రాఘవేంద్ర కాలనీ, ఓడిఎఫ్ కాలనీ, కృష్ణారెడ్డి పేట్ తదితర కాలనీలలో నిర్వహించిన శ్రీరామనవమి ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో బిఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా భక్తులతో కలిసి శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అమీన్పూర్ డివిజన్ పరిధిలోని ఐలాపూర్, అమీన్పూర్, వాణి నగర్, పీజేఆర్ నరేంద్ర నగర్ ఇతర కాలనీలలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలిసి శ్రీరాముని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాది బి ఆర్ ఎస్ పార్టీ పటాన్చెరువు నియోజకవర్గ సీనియర్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా అత్యంత పవిత్రంగా, సంస్కృతి, సంప్రదాయం, ధర్మాలకు ప్రతికైనటువంటి మహా పురుషుడైన సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు దేశవ్యాప్తంగా కన్నుల పండుగగా నిర్వహించుకోవడం భారత హిందూ మత పౌరుడిగా సంతోషంతో గర్వపడుతున్న అన్నారు, సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి సీతారాముల కరుణాకటాక్షాలకు పాత్రులవుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా పఠాన్ చెరువు నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో పచ్చని పాడి పంటలతో ధన రాశులతో గ్రామాలు సుభిక్షంగా ఉండాలని, ధర్మం కొనసాగాలని సీతారాముల ఆశీస్సులతో చల్లగా ఉండాలని కోరుకున్న అన్నారు.

ఈ కార్యక్రమానికి పటాన్చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో కడకం శివ, కార్తీక్, లక్ష్మణ్, రాకేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,వేణు ఇతర నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చండి గ్రామంలో అత్యంత వైభవంగా సీతారాముల కళ్యాణం మహోత్సవం

## -సీతారాముల కళ్యాణం మహోత్సవంలో పాల్గొన్న మెదక్ జిల్లా అధికార ప్రతినిధి బండారి గంగాధర్

మెదక్ జిల్లా (భారత శక్తి న్యూస్) మార్చి 27:

శ్రీరామ నవమి పురస్కరించుకొని మెదక్ జిల్లా శివంపేట మండల్ చండీ గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంతో కన్నుల పండుగగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ జిల్లా అధికార ప్రతినిధి ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ హాజరై శ్రీశ్రీశ్రీ సీతారాముల ఊరేగింపు మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీ సీతారామచంద్ర కళ్యాణానికి మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి,మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ చేతుల మీదుగా జిల్లా అధికార ప్రతినిధి ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ పుస్తె మెట్టెలు బహూకరించారు.

శివంపేట మండల్ శభాష్ పల్లి గ్రామంలో సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి బండారి గంగాధర్ పాల్గొన్నారు.

శివంపేట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస గౌడ్ కృష్ణవేణి వివాహ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్, శాలువతో సన్మానం చేసి పెళ్లిరోజు శు భాకాంక్షలు తెలియజేశారు. శివంపేట్ మండల్ చిన్న గొట్టిముక్కుల గ్రామ శివారిలో కొలువుదీరిన చాకరీమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణ



మహోత్సవాన్నికి హాజరైన మెదక్ జిల్లా అధికార ప్రతినిధి ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్, ప్రజా ప్రతినిధులు కళ్యాణాన్ని కన్నుల పండుగ గా వీక్షించి దర్శన భాగ్యం చేసుకోన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ మండలం సీతారాంపూర్ గ్రామంలో సీతా రామచంద్ర మూర్తి కళ్యాణానికి ముఖ్యఅతిథిగా హాజరైన మెదక్ జిల్లా అధికార ప్రతినిధి ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్,నర్సాపూర్ నియోజకవర్గ మండలం గ్రామం కొడిపల్లి లో సీతారామచంద్ర మూర్తి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, మెదక్ జిల్ల అధికార ప్రతినిధి సంఘ సేవకులు బండారి గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరై సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండుగగా వీక్షించారు. నర్సాపూర్ నియోజకవర్గ కిష్టాపూర్ గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ కార్యక్రమానికి హాజరై సీతారామచంద్రమూర్తి దర్శన భాగ్యం చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

ములుగు జిల్లా ప్రతినిధి, మార్చి 27 (భారత శక్తి) : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ములుగు మండలం ఇంచర్ల గ్రామం లో సర్పంచ్ ముస్నిపెల్లి కుమార్ గౌడ్ అధ్యక్షతన,శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉత్సవ కమిటీ" ఆధ్వర్యంలో గ్రామ యువకుల కోలాట నాట్యాలతో, మహిళల శ్రీ సీతారామ నామ స్మరణం తో ఆనందకరమైన ధూప దీప నైవేద్యాలతో బ్రాహ్మణోత్తముల వేదమంత్రోచ్చరణల మధ్య శ్రీ సీతారామ స్వామి గుట్ట ప్రాంగణం అంతా భక్తి పరవశంతో మునిగిపోయారు.

శ్రీ సీతారాముల

కళ్యాణ మహోత్సవం వేడుకలు వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతా రాముల కళ్యాణం మహోత్సవ ఘట్టం ముగిసిన అనంతరం సర్పంచ్ ముస్నిపెల్లి కుమార్ గౌడ్ మాట్లాడుతూ.

రామ రామ రామేతి రమా రామే మనోరమేవంటి శ్లోకాల శ్రవణం,శ్రీరామ భజన కీర్తనలు భక్తకోటి స్తోత్రారాధనల మధ్య చూపరులకు కనువిందు చేసే విధంగా శ్రీ సీతారామచంద్రమూర్తుల కళ్యాణ మహోత్సవం నిర్వహించడం అత్యంత సంతోషకరంగా ఉందని, శ్రీరాముడు నిజమైన గొప్ప ప్రజా పరిపాలకుడు, ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన చక్రవర్తి.., లోక కళ్యాణం కోసం ఎన్నో కష్టాలను భరించి త్యాగనిరతితో కూడిన శ్రీ సీతా రాముల పవిత్ర బంధం అందరికీ



ఆదర్శమని అన్నారు.

శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఇంత దిగ్విజయంగా నిర్వహించడానికి సహకరించిన ఉత్సవ కమిటీకి, గ్రామ పెద్దలకు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు, మహిళలకు గ్రామ (యూత్) యువకులకు కోరండ్ల యుగంధర్ రెడ్డి అన్నదాతకు, భక్తులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ , మామిడి అశోక్, వార్డు సభ్యులు శ్రీనివాస్, మనోహర్ ,లక్ష్మణ్, రవి, నరేందర్, రోజా రాణి ,లావణ్య, రజిత, విజయ తదితరులు పాల్గొన్నారు.

# మీసేవా కేంద్రాలను తనిఖీ చేసిన ఇ-జిల్లా మేనేజర్ నదీమ్, జిల్లా మేనేజర్ ప్రవీణ్ కుమార్.

నిర్మల్ జిల్లా ప్రతినిధి, మార్చి 27(భారత శక్తి) జిల్లాలో ప్రజలకు అందుతున్న మీసేవా సేవలు పారదర్శకంగా, సమర్థవంతంగా ఉండేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఇ-జిల్లా మేనేజర్ నదీమ్, జిల్లా మేనేజర్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి కుంటాల, భైంసా, కుబీర్ మండలాల్లోని మీసేవా కేంద్రాలను గురువారం తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కేంద్రాలలో అందిస్తున్న సేవలపై సమగ్రంగా పరిశీలించారు. పౌరుల నుండి ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు తప్ప ఎలాంటి అదనపు రుసుములు వసూలు చేయకూడదని స్పష్టంగా ఆదేశించారు. సేవల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం, ఆలస్యం జరగకుండా చూడాలని, ప్రతి దరఖాస్తును సమయానికి పరిష్కరించాలని సూచించారు.

అలాగే, ఈఎస్‌డీ కార్యాలయం నిర్దేశించిన మార్గదర్శకాలను





ఖచ్చితంగా పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని అధికారులకు తెలిపారు. కేంద్రాలలో పారదర్శకత ఉండేలా అవసరమైన సూచనలు ఇచ్చారు.

మీసేవా కేంద్రాలలో ప్రజలకు ఏవైనా ఉల్లంఘనలు కనుగొనబడిన పక్షంలో ఈఎస్‌డీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# కన్నులపండువగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

## -సిఎం రేవంత్ రెడ్డి సతీ సమేతంగా పాల్గొని పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పణ
## -భక్తులతో కిక్కిరిసిన భద్రాద్రి క్షేత్రం
## -రూ. 351 కోట్లతో ఆలయ విస్తరణ తొలిదశ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం
## -శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహణ

భద్రాచలం, మార్చి 27 (భారతశక్తి): భద్రాద్రిలోని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నులపండువగా నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సతీ సమేతంగా ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. భద్రాచలం మిథిలా స్టేడియంలో నిర్వహించిన శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం వేలాది భక్తుల మధ్య అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి దంపతులు స్వామి, అమ్మ వార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. మిథిలా స్టేడియంలో శ్రీ రామచంద్రస్వామి, సీతమ్మ వారికి పూజా కార్యక్రమం, అలంకరణ, తదితర కార్యక్రమాలు నిర్వహించి కళ్యాణ క్రతువు కొనసాగించారు. శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు, వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని తలపించింది. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా శాస్త్రోక్తంగా అన్ని కార్యక్రమాలను లయ బద్ధంగా నిర్వహించారు.



### సర్వాంగ సుందరంగా ఆలయ అలంకరణ

భద్రాచలం ఆలయం సర్వాంగ సుందరంగా అలంకరించబడగా, భక్తుల రాక పోకలతో క్షేత్రం కిక్కిరిసిపోయింది. తెలుగు రాష్ట్రాల ప్రజలు నలుమూలల నుంచి వేలాదిగా తరలి వచ్చిన భక్తులు శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దర్శనం కోసం భారీగా తరలివచ్చి దర్శనం చేసుకొని పుణ్యతులయ్యారు. భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. త్రాగునీరు, అన్న ప్రసాదం, వైద్య శిబిరాలు, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వామివారిని దర్శించుకున్నారు.

### కమనీయం రాములోరి కళ్యాణం

భద్రాచలం దివ్య క్షేత్రంలో మిథిలా ప్రాంగణంలో శుక్రవారం జరిగిన సీతారాముల పరిణయ వేడుక ఆబాల గోపాలాన్ని మరిపించింది. ఆద్యాంతం భక్తులను కనువిందు చేసింది. శుక్రవారం వేకువజామునే రామాలయంలో తొలుత అర్చక స్వాములు స్వామివారికి సుప్రభాత సేవ జరిపారు. అనంతరం నివేదన గావించారు. మూలవర్లకు అభిషేకం జరిపారు. తొలుత ఆలయంలో ఏకాంతంగా ధృవమూర్తుల కళ్యాణం నిర్వహించారు. తదుపరి ఉత్సవమూర్తులకు అలంకారం గావించారు. స్వామివారిని పల్లకిపై కూర్చుండబెట్టి వేదమంత్రాలు, బాజా భజంత్రీలు, కోలాట దృశ్యాలు నడుమ ఊరేగింపు నిర్వహించి స్వామివారిని మిథిలా ప్రాంగణం వద్దకు తీసుకువచ్చారు. శిల్పకళా శోభిత కళ్యాణ మండపంపై స్వామివారిని కూర్చుండబెట్టి అర్చక స్వాములు కళ్యాణ తంతును నిర్వహించారు. తొలుత తిరు కళ్యాణ సంకల్పం గావించారు. విశ్వక్సేన పూజ జరిపి, పుణ్యాహవాచనం గావించారు. 24 అంగుళాల పొడవు గల 12 దర్భలతో అల్లిన దర్భతాడును సీతమ్మ వారి నడుముకు బిగించారు. రామయ్య కుడి చేతికి సీతమ్మ వారి ఎడమ చేతికి రక్షా సూత్రాలు తొడిగారు. స్వామివారికి సువర్ణ యజ్ఞోపవీతాన్ని ధరింప చేశారు. అనంతరం కన్యాదానం చేశారు. మధ్యాహ్నం 12 గంటలు సమీపించగానే అభిజిత్ లగ్నాన సీతారాముల వారి శిరస్సుపై జీలకర్ర బెల్లం ఉంచారు. జనకమహారాజు, దశరథ మహారాజు తరపున చేయించిన రెండు మంగళ సూత్రాలు శ్రీ భక్త రామదాసు వారు చేయించిన మరొక మంగళసూత్రంతో కలిపి మొత్తం మూడు సూత్రాలతో మాంగల్యధారణ గావించారు. తదుపరి తలంబ్రాల తంతు జరిపారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం సందర్భంగా భక్తులు శ్రీరామ జయరామ అంటూ దిక్కులు పిక్కటిల్లెలా జయ జయ ద్వానాలు చేశారు. దేశ నలుమూలల నుంచి తరలివచ్చిన అశేష భక్తజనంతో భద్రాచలం పోటెత్తింది. రామాలయ పరిసరాలు కిక్కిరిశాయి. కళ్యాణం అనంతరం భక్తులు భద్రాచల రామున్ని బారులు తీరి మరి దర్శించుకున్నారు. భక్తులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. స్థానికులు భక్తులకు అన్నదానం, పులిహోర,మజ్జిగ, మంచినీళ్లు,పానకం అందజేసి తమ భక్తి భావాన్ని చాటారు

### రూ. 351 కోట్లతో ఆలయ అభివృద్ధి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సతీ సమేతంగా భద్రాచలంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలో పాల్గొన్నారు. ప్రత్యేక హెలికాప్టర్లో భద్రాచలం తరలివచ్చిన సీఎం తొలుత శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామి వారిని కుటుంబ సభ్యులతో దర్శించు కున్నారు. అనంతరం ఆలయం వద్ద రూ.351 కోట్లతో చేపట్టిన ఆలయ అభివృద్ధి తొలిదశ పనులకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం మిథులా ప్రాంగణంకు చేరుకొని కళ్యాణాన్ని తిలకించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కొండా సురేఖ, ఎంపీ పోరిక బలరాం నాయక్, న్యాయమూర్తులు, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా అయ్యర్, ఎండోమెంట్ కమీషనర్ హన్మంత రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీఓ బి. రాహుల్, అదనపు కలెక్టర్లు విద్యా చందన, వేణుగోపాల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, లక్షలాది మంది భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# గోదావరి పుష్కరాల నాటికి ఆలయ తొలి దశ అభివృద్ధి పనులు పూర్తి: రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

భద్రాచలం, మార్చి 27 (భారతశక్తి): గోదావరి పుష్కరాల నాటికి తొలి దశ ఆలయ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. శుక్రవారం భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అనంతరం మంత్రి కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ భద్రాచలంలోని శ్రీ సీతారాముల వారి కళ్యాణానికి ప్రాముఖ్యత ఉందని, దేశ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు శ్రీ సీత రామచంద్ర స్వామి కళ్యాణాన్ని వీక్షిస్తారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడవ సంవత్సరం మంత్రిగా తాను ఈ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొనడం




సంతోషంగా ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో డిప్యూటీ సీఎం, స్థానిక మంత్రుల సహకారంతో అవసరమైన భూ సేకరణ చేసిన తర్వాత, రాబోయే సంవత్సరం గోదావరి పుష్కరాలు జరుగుతున్న నేపథ్యంలో మొదటి విడత క్రింద భద్రాచలం ఆలయానికి రూ.351 కోట్ల రూపాయలతో చేపట్టే అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన చేశామన్నారు. గోదావరి పుష్కరాల సమయానికి ప్రస్తుతం చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు దేవాదాయ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం రెండవ విడత నిధులు విడుదల చేసుకొని కృష్ణ పుష్కరాల నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందని మంత్రి తెలియజేశారు. నేడు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన భక్తులందరికీ శ్రీ రామచంద్ర స్వామి ఆశీస్సులు ఉండాలని, ప్రజా ప్రభుత్వానికి శ్రీరామచంద్రమూర్తి శక్తిని కల్పించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆశీర్వదించాలని మంత్రి కోరారు.


# పెళ్లిపై నాకు మంచి అభిప్రాయం లేదు

**: సాయిపల్లవి**



టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక ఇమేజ్‌ను సంపాదించుకున్న సాయిపల్లవి... పెళ్లి గురించి, తన వ్యక్తిగత భావోద్వేగాల గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తనకు పెళ్లిపై పెద్దగా మంచి అభిప్రాయం లేదని ఆమె తెలిపింది. పెళ్లైన వారు కూడా పెళ్లి చేసుకోవద్దని తనకు సలహా ఇస్తున్నారని చెప్పింది. అందుకే తనకు పెళ్లి చేసుకోవాలనే ఆలోచన లేదని తెలిపింది. ఒంటరిగానే తాను చాలా ప్రశాంతంగా ఉన్నానని, ప్రస్తుతం తన దృష్టంతా సినిమాలపైనే ఉందని స్పష్టం చేసింది. అయితే, అర్ధరాత్రి పూట ఏమీ తినకుండా ఏడుస్తూ కూర్చునే అలవాటు ఉందని తెలిపింది. ఆ సమయంలో కేవలం తన తల్లి మాత్రమే తనకు తోడుగా ఉంటుందని చెబుతూ ఆమె ఎమోషనల్ అయ్యారు. దీంతో, బయటకు ఎంతో నవ్వుతూ కనిపించే సాయి పల్లవి మనసులో ఇంతటి సున్నితత్వం, ఏదో తెలియని బాధ ఉన్నాయా? అని నెటిజన్లు చర్చించుకుంటున్నారు.

# తిరుమలలో సింపుల్ గా బెల్లంకొండ శ్రీనివాస్ పెళ్లి



టాలీవుడ్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ హీరో బెల్లంకొండ శ్రీనివాస్ పెళ్లి వార్తలు ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. డెస్టినేషన్ వెడ్డింగ్స్ హడావుడిలో ఉన్న నేటి కాలంలో, ఈ యువ హీరో మాత్రం ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమలలో అత్యంత నిరాడంబరంగా వివాహం చేసుకోవాలని నిర్ణయించుకోవడం విశేషం. బెల్లంకొండ శ్రీనివాస్ తన మనసు గెలిచిన అమ్మాయి కావ్యను మనువాడబోతున్నారు. ఈ నెల మొదట్లో జరిగిన ఒక ఫ్యామిలీ ఫంక్షన్‌లో ఆమెను పరిచయం చేసినప్పుడే అందరూ అది నిశ్చితార్థం అనుకున్నారు, కానీ అది కేవలం ఇరు కుటుంబాలు కలుసుకున్న సందర్భం మాత్రమేనని ఆయన క్లారిటీ ఇచ్చారు. ఇక ఇప్పుడు పెళ్లికి సంబంధించిన కీలక తేదీలు బయటకు వచ్చాయి. ఏప్రిల్ 5న హైదరాబాద్‌లో బెల్లంకొండ శ్రీనివాస్ కావ్యల నిశ్చితార్థం ఘనంగా జరగనుంది. ఏప్రిల్ 29న కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి సాక్షిగా తిరుమలలో వీరిద్దరి వివాహం చాలా సింపుల్‌గా, కేవలం సన్నిహితుల సమక్షంలో జరగబోతోంది. మే 1న హైదరాబాద్‌లో టాలీవుడ్ ప్రముఖులు, రాజకీయ నాయకుల కోసం భారీ రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నారు.

# నాకు తీవ్రమైన యాంగ్జయిటీ సమస్య ఉంది

**: అడివి శేష్**

విలక్షణ నటుడు, రచయిత అడివి శేష్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక ఆసక్తికరమైన విషయాన్ని బయటపెట్టారు. తాను తీవ్రమైన యాంగ్జయిటీ (ఆందోళన) సమస్యలతో బాధపడుతున్నానని, కెరీర్‌లో మంచి విజయాలు సాధించినప్పటికీ ఇప్పటికీ కొన్ని భయాలు తనను వెంటాడుతుంటాయని అన్నారు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'డెకాయిట్' సినిమా ప్రమోషన్లలో భాగంగా ఐఏఎన్ఎస్‌తో మాట్లాడిన శేష్, తన వృత్తిపరమైన, వ్యక్తిగత విషయాలను పంచుకున్నారు. "నాకు తీవ్రమైన యాంగ్జయిటీ సమస్యలున్నాయి. ముఖ్యంగా ఉదయాన్నే షూటింగ్ మొదలయ్యే ముందు చాలా భయంగా ఉంటుంది. ఆ సమయం నాకు చాలా గందరగోళంగా గడుస్తుంది. దీని నుంచి బయటపడటానికి అరోమాథెరపీ, కళ్లపై ఐస్ పెట్టుకోవడం వంటి చిన్న చిన్న పనులు చేస్తుంటాను. ఇవి నాకు అలవాట్లుగా మారిపోయాయి" అని శేష్ వివరించారు. నటనకు ముందు మానసికంగా ఎలా సిద్ధమవుతారో కూడా ఆయన తెలిపారు. "ఏదైనా భావోద్వేగమైన సన్నివేశంలో నటించాల్సి వస్తే, ముందు రోజు రాత్రి నుంచే నా ఎమోషన్స్‌ను ఆ మూడ్‌కు తగ్గట్టుగా మార్చుకుంటాను. ఉదాహరణకు, కోపంగా నటించాల్సిన సన్నివేశం ఉంటే, ఆ రోజు ఉదయం ఎవరితోనూ మాట్లాడకుండా ఒంటరిగా ఉంటాను. తద్వారా పాత్రకు అవసరమైన నిజమైన భావోద్వేగాన్ని తెరపైకి తీసుకురాగలుగుతాను" అని శేష్ తన నటనలోని రహస్యాన్ని పంచుకున్నారు.

# సోదరుణ్ణి కోల్పోయా.. ఆ గడ్డి మందును బ్యాన్ చేయండి

*** నటుడు రాహుల్ రామకృష్ణ**

ప్రముఖ సినీ నటుడు రాహుల్ రామకృష్ణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కీలక విజ్ఞప్తి చేశారు. అత్యంత ప్రమాదకరమైన 'పారాక్వాట్' అనే కలుపు (గడ్డి) మందును తక్షణమే నిషేధించాలని ఆయన కోరారు. మార్కెట్లో సులభంగా దొరుకుతున్న ఈ విష రసాయనం కారణంగా తాను తన సోదరుణ్ని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఆత్మహత్యలకు సులభమైన మార్గంగా మారిందని, ఎందరో ప్రాణాలను బలిగొంటోందని చెబుతూ తెలంగాణ సీఎంవో, ప్రధానమంత్రి కార్యాలయాలను ట్యాగ్ చేస్తూ 'ఎక్స్'లో ఒక పోస్ట్ పెట్టారు. పారాక్వాట్ అనేది పొలాల్లో కలుపు మొక్కలను నాశనం చేయడానికి రైతులు విరివిగా ఉపయోగించే ఒక రసాయనం. ముఖ్యంగా పత్తి వంటి మెట్ట పంటలు, వరి పొలాల గట్ల మీద పెరిగే గడ్డిని తొలగించడానికి దీనిని వాడతారు. తక్కువ ధరకే లభించడంతో దాదాపు ప్రతి రైతు ఇంట్లోనూ ఇది అందుబాటులో ఉంటోంది. అయితే, ఇదే అనేక కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని



నింపుతోంది. క్షణికావేశంలో ఇంట్లో గొడవలు పడినవారు లేదా ఇతర సమస్యలతో బాధపడేవారు దీనిని తాగి ప్రాణాలు తీసుకుంటున్నారు. ఈ కలుపు మందు అత్యంత విషపూరితమైనది కావడంతో కొద్ది మోతాదులో తాగినా ప్రాణాలు కాపాడటం దాదాపు అసాధ్యమని వైద్యులు చెబుతున్నారు. ఆవేశం తగ్గాక బతకాలని వేడుకున్నా, వైద్యులు ఎంత ప్రయత్నించినా ఫలితం ఉండటం లేదని, శరీరంలోని కీలక అవయవాలు పూర్తిగా దెబ్బతింటున్నాయని వారు వివరిస్తున్నారు. ఈ విషం చర్మంపై పడినా, వాసన పీల్చినా ప్రమాదకరమే.

*** ఈ మందు తాగి తెలంగాణలో ఏటా 6 వేల మంది వరకు చనిపోతున్నారని అంచనా**

తెలంగాణలో పారాక్వాట్ తాగి ఏటా సుమారు 5,500 నుంచి 6,000 మంది చనిపోతున్నారని అంచనా. దేశవ్యాప్తంగా ప్రతి నెలా దాదాపు 1000 కేసులు నమోదవుతున్నాయని ఇండియన్ మెడికల్ అసోసియేషన్, 'డాక్టర్స్ ఎగైనెస్ట్ పారాక్వాట్ పాయిజన్' వంటి సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో దీనిని పూర్తిగా నిషేధించాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. కనీసం మండల వ్యవసాయ అధికారి సిఫార్సుతో, ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించి విక్రయించేలా నిబంధనలు కఠినతరం చేయాలని పలువురు సూచిస్తున్నారు.

## సినిమా




## 'పెద్ది' పహిల్వాన్ గ్లింప్స్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న సినిమా 'పెద్ది'. ఏప్రిల్ 30న ఈ చిత్రం విడుదలవనుంది. తాజాగా చరణ్ బర్త్ డే సందర్భంగా మూవీ టీం అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చింది. 'పెద్ది పహిల్వాన్ గ్లింప్స్' పేరుతో స్పెషల్ వీడియోను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇందులో మల్లయోధుడిలా రామ్ చరణ్ గెటప్, అతను కుస్తీ కోసం తీసుకుంటున్న శిక్షణ, పోటీలో తలపడే తీరు అదుర్స్ అనిపిస్తోంది. 'పెద్ది అంటే చావుకు ఎదురెళ్లే ఆట', ఆటే నా పొగరు' అంటూ చెర్రీ యాసలో డైలాగులు చెప్పడం విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఇక విలేజ్ బ్యాక్‌డ్రాప్‌తో మాస్ ఎమోషన్, యాక్షన్ ఎలిమెంట్స్ తో రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ మూవీని మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో, వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు, ఇషాన్ సక్సేనా నిర్మిస్తున్నారు.ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తుండగా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. జగపతి బాబు, శివ రాజ్‌కుమార్, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.


# లాజిక్స్ పట్టించుకోను



పవన్ కల్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. ఉగాది పండగ సందర్భంగా థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర ఆశించిన స్థాయిలో వసూళ్లు రాబట్టడం లేదు. ఇందుకు దర్శకుడిని బాధ్యుడిని చేస్తూ సోషల్ మీడియాలో నెటిజన్లు విమర్శిస్తున్నారు. కొన్ని సన్నివేశాలను ప్రస్తావిస్తూ దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. పవన్ ఎంట్రీ సీన్‌పై వస్తున్న ట్రోల్స్‌పై హరీష్ శంకర్ తాజాగా స్పందించారు. ఆయన రెండు సార్లు జీప్‌లో నుంచి దిగినట్లు చూపించారు. రౌడీని కొట్టి ఆల్రెడీ జీపు దిగిన హీరో.. మళ్లీ లోపల నుంచి జంప్ చేసినట్లు చూపించారు. ఒకే సీన్‌లో ఇలా చూపించడంపై.. ఇలాంటి లాజిక్స్ ఎలా మిస్అయ్యారని విమర్శిస్తున్నారు. దీనిపై హరీష్ శంకర్ స్పందిస్తూ.. తనకు రెండు ఎంట్రీలు నచ్చాయని, అందుకే ఆ సీన్ అలా పెట్టినట్టు చెప్పాడు. లాజిక్స్ పట్టించుకోనని అన్నాడు.

# ఎప్పటికీ మర్చిపోలేను

'భీమ్లానాయక్'తో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ సంయుక్త మీనన్. ఆ తర్వాత బింబిసార, సార్, విరూపాక్ష, డేవిల్, అఖండ 2, నారీ నారీ నడుమ మురారీ మూవీల్లో నటించి లక్కీ హీరోయిన్ గా మారింది. ప్రస్తుతం ఈ భామ తెలుగులో క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉంది. నిఖిల్ పౌరాణిక సినిమా 'స్వయంభు', బెల్లంకొండ సాయి శ్రీనివాస్ 'హైందవ' సినిమాలలోనూ సంయుక్త కీలక పాత్రల్లో నటిస్తుంది. ఇక పూరీ జగన్నాథ్, విజయ్ సేతుపతి కాంబోలో రాబోతున్న 'స్లమ్‌డాగ్: 33 టెంపుల్ రోడ్' మూవీలోనూ ఈ ముద్దుగుమ్మ అలరించనుంది. ఈ సినిమాలో విజయ్‌కు జోడీగా సంయుక్త నటించనుంది. సీనియర్ నటి టబు కీలక పాత్రలో కనిపించనుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది సంయుక్త. 'స్లమ్ డాగ్ ఎప్పటికీ మర్చిపోలేను. విజయ్‌తో వర్క్ చేయడం చాలా ప్రశాంతంగా ఉంటుంది. ఆయన చాలా తక్కువగా మాట్లాడుతారు. చాలా రోజుల తర్వాత మేము పూరి సార్ సినిమా సెట్స్‌లో మళ్లీ కలిశాం. మేమిద్దరం మా పాత్రల గెటప్స్‌లో ఉన్నాం. ఆయన ఒక చెట్టు కింద కూర్చుని ఉన్నారు. నేను కూడా వెళ్లి అక్కడే కూర్చున్నాను. మేమిద్దరం మాట్లాడుకోవడం మొదలుపెట్టాం' అంటూ చెప్పుకొచ్చింది.



హెల్త్

# వేడి నీళ్లతో ఎన్నో లాభాలు



ప్రతిరోజూ వేడి నీళ్లు తాగితే ఆరోగ్యానికి చాలామంచిది అంటున్నారు ఎక్స్‌పర్ట్స్ . ఇప్పటికే చాలామందికి ఈ అలవాటు ఉండే ఉంటుంది. ఒకవేళ అలవాటు లేకపోతే ఇప్పటి నుంచి అలవర్చుకోండి. ఎందుకంటే ఇలా రోజూ పరగడుపున వేడినీళ్లు తాగడం వల్ల బోలెడన్ని లాభాలున్నాయి.

**జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది**
వేడి నీరు ఆహార కణాల విచ్ఛిన్నం చేసి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కడుపు కండరాలకు విశ్రాంతి, ఉపశమనాన్ని కలిగిస్తుంది. ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది.

**గొంతు నొప్పిని తగ్గిస్తుంది**
వేడి నీళ్లలో తేనె, నిమ్మకాయ కలిపి తాగితే గొంతులో మంట, చికాకును తగ్గిస్తుంది. తద్వారా గొంతు నొప్పిని తగ్గిస్తుంది. గొంతును తేమగా ఉంచుతుంది.

**రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది**
వేడి నీరు రక్త నాళాలను విస్తరించడంలో సాయపడుతుంది. శరీరం అంతటా రక్త ప్రసరణను మెరుగుపరిచేలా చేస్తుంది. కణాలకు మెరుగైన ఆక్సిజన్, పోషకాలని అందిస్తుంది.

**బరువు తగ్గొచ్చు**
బరువు తగ్గించడంలో వేడి నీరు సాయపడుతుంది. శరీరంలో కొవ్వు నిల్వలను విచ్ఛిన్నం చేయడంలో సాయపడుతుంది.


**కండరాల నొప్పికి ఉపశమనం**
వేడి నీరు తాగితే.. కండరాలు రిలీఫ్ అవుతాయి. ఆర్థరైటిస్, కండరాల ఒత్తిడితో సంబంధం ఉన్న నొప్పిని తగ్గించడంలో సాయపడుతుంది. వాపును తగ్గిస్తుంది.అయితే... వేడి నీరు తాగేంత ఉష్ణోగ్రతలో ఉండాలి. విపరీతమైన వేడి నీరు తాగకూడదు. అలా ఉంటే నోరు, అన్నవాహికలలోని సున్నితమైన కణజాలాలకు నష్టాన్ని కలిగిస్తుంది.

## సరికొత్త ప్రయోగం..

# మీటీ రైస్!

ఆవిష్కరణ





**మనం తినే అన్నంలో కార్బోహైడ్రేట్లు ఎక్కువ, ప్రోటీన్లు తక్కువ. దీంతో డయాబెటీస్ లాంటి సమస్యలు ఉన్నవారు అన్నం తినడం మానేస్తున్నారు. ఒక్క పూట అన్నం తిని మిగతా రెండు పూటలా చపాతీలు, రొట్టెలు లాంటివి తీసుకుంటున్నారు. అయితే చాలా మందికి అన్నం తినకపోతే.. కడుపు నిండినట్టుగా ఉండదు. ఇలాంటి వారి కోసమే దక్షిణ కొరియా సైంటిస్టులు కొత్త రకం బియాన్ని అభివృద్ధి చేస్తున్నారు. ప్రోటీన్లను ఎక్కువగా అందించేలా 'మీటీ రైస్'ను కొరియన్ శాస్త్రవేత్తలు రూపొందిస్తున్నారు. గులాబీ రంగులో ఉండే ఈ మీటీ రైస్.. పేరుకు తగ్గట్టుగానే ఈ బియ్యంలోకి జంతువుల మాంసాన్ని జొప్పిస్తారు. అయితే ఇందుకోసం నిజమైన జంతువుల మాంసం కాకుండా.. ల్యాబ్‌ల్లో తయారు చేసిన బీఫ్ మాంసం, కొవ్వు కణజాలాలను వాడతారు.**

**ఎందుకు తయారుచేశారంటే...**
ఈ కల్చర్డ్ మీట్ ద్వారా శరీరానికి అవసరమైన ప్రోటీన్లను పొందొచ్చని సియోల్‌లోని యోన్సెయ్ యూనివర్సిటీకి చెందిన హంగ్ అనే పరిశోధకుడు తెలిపారు. ఆసియా దేశాల్లో ఎక్కువ మంది ఆహారంగా వరి అన్నం తింటారు. కాబట్టి ఆర్గనాయిడ్స్, బయోమెడికల్ సైన్సెస్‌లో నిపుణుడైన హంగ్.. తన పరిశోధన కోసం బియ్యాన్ని ఎంచుకున్నారు.ఈ మీటీ రైస్ తయారీ ప్రక్రియకు సాధారణ బియ్యాన్నే తీసుకొని.. దానికి చేపల నుంచి సేకరించిన గెలటిన్ (ప్రొటీన్) కోటింగ్ వేస్తారు. ఆ తర్వాత ఒక్కో గింజలోకి ల్యాబ్‌ల్లో తయారు చేసిన బీఫ్ కణాలను ఇంజెక్ట్ చేస్తారు. ఇలా బియ్యపు గింజల్లోకి మాంసపు కణాలను ఎక్కించిన తర్వాత అవి ఆ గింజల లోపల అంతటా సమంగా పెరుగుతాయి. సాధారణ బియ్యంతో పోలిస్తే ఈ పింక్ రైస్‌లో 8 శాతం ప్రొటీన్, ఏడు శాతం ఫ్యాట్ అదనంగా ఉంటాయి. ఈ బియ్యాన్ని ఎమర్జెన్సీ రిలీఫ్ ఫుడ్ కింద రెండు ఆఫ్రికా దేశాలకు అందించేందుకు అనుమతులు లభిస్తాయని కొరియా శాస్త్రవేత్తల బృందం ఆశిస్తోంది.

**పేద ప్రజల కోసం..**
కొన్ని దేశాల్లో ప్రజలు పేదరికం రోజుకు ఒక పూట మాత్రమే భోజనం చేయగలుగుతున్నారు. అలాంటి వారిలో ప్రొటీన్ కొంత శాతం పెరిగినా.. అది చాలా మంచిదేనని హంగ్ చెప్పారు. అయితే దక్షిణ కొరియా ప్రభుత్వం మాత్రం ఇంకా ఈ మీటీ రైస్ వాడకానికి ఆమోదం తెలుపలేదు. కానీ ఇలా కణ మార్పిడి చేసిన (మాంసం) ఆహారంపై పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలని.. ఫుడ్‌టెక్ ఫండ్‌లో భారీగా పెట్టుబడులు పెట్టబోతున్నట్టు 2022లో కొరియా ప్రకటించింది.

**ఇటలీ బ్యాన్ చేసింది**
ఇప్పటికే సింగపూర్, అమెరికా మార్కెట్లలో కల్టివేటెడ్ మీట్ అందుబాటులో ఉంది. దీని ప్రభావం మాంసాన్ని ఉత్పత్తి చేసే జంతువులను పెంచే వారిపై ఉండే అవకాశం ఉంటుంది అనే భావనతో కల్టివేటెడ్ మీట్‌ను ఇటలీ గత ఏడాది నిషేధించింది.
కార్బన్ డయాక్సైడ్ తగ్గుతుంది!
ఈ హైబ్రిడ్ రైస్ పట్ల రకరకాల అనుమానాలు వ్యక్తం అవుతున్నప్పటికీ.. దీని వల్ల కార్బన్ డయాక్సైడ్ ఉత్పత్తి గణనీయంగా తగ్గుతుందని, జంతువులను వధించాల్సిన అవసరం ఉండదని హంగ్ బృందం చెప్తోంది. సంప్రదాయ పద్ధతిలో మాంసాన్ని ఉత్పత్తి చేసే దానికంటే.. ఈ విధానం వల్ల కార్బన్ డయాక్సైడ్ ఉత్పత్తి 8 రెట్లు తగ్గుతుందని హంగ్ తెలిపారు.

**2040 నాటికి...**
2040 నాటికి ప్రపంచవ్యాప్తంగా వినియోగించే మాంసంలో 40 శాతం మాత్రమే సంప్రదాయ విధానంలో ఉత్పత్తి అవుతుందని.. మిగతా 60 శాతం కల్చర్డ్ మీట్ ఉంటుందని ఏటీ కియర్నీ అనే గ్లోబల్ కన్సల్టెన్సీ అంచనా వేసింది. ఈ టెక్నాలజీతో పాలు, గుడ్డు తెల్లసొన, చేప మాంసాన్ని కూడా ఇలాంటి టెక్నాలజీతో రూపొందించొచ్చని 2019లోనే ఏటీ కియర్నీ తన నివేదికలో పేర్కొంది.
'మరి కొన్నేళ్లు పోతే.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మన కిచెన్లలోకి కూడా వచ్చేస్తుంది. రక్త నమూనాను విశ్లేషించడం ద్వారా సదరు వ్యక్తికి బాగా నప్పే ఆహారాన్ని తయారు చేయాలని రోబోకు ఏఐ సూచనలు చేస్తుంది. ఇలా మన శరీర అవసరాలకు సరిపడే ఆహారాన్ని రోబో వండి మన ముందు ఉంచుతుంది' అని హంగ్ చెబుతున్నారు.



# యువతలో డయాబెటిస్!

మారుతున్న జీవనశైలి కారణంగా నేటి యువత అనారోగ్యం పాలవుతున్నారు. ముఖ్యంగా యువకుల్లో డయాబెటిస్ కేసులు రావడం ఆందోళన కలిస్తోంది. అసలు యువతలో డయాబెటిస్ రావడానికి కారణాలేంటి? పరిష్కార మార్గాలేంటో తెలుసుకుందాం.





**జీవనశైలి :**
శారీరక శ్రమ లేకపోవడం, స్క్రీన్ ఎక్కువ సమయం చూడడం వల్ల రావొచ్చు. కాబట్టి .. ఆరోగ్యకరమైన, చురుకైన జీవనశైలిని కలిగి ఉండాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఒకేచోట కదలకుండా ఉండకూడదు. రోజూ వాకింగ్ చేయాలి.

**జంక్ ఫుడ్ :**
అధిక క్యాలరీలు, ప్రాసెస్ చేసిన ఆహారాలు తీసుకోవడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువ. అందుకే ఆహారపు అలవాట్లు, ఆహార ఎంపికల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లు, పండ్లు, కూరగాయలతో కూడిన పోషకమైన ఆహారాన్ని తీసుకోవాలి. అదే సమయంలో ప్రాసెస్ చేసిన ఆహారాలను పూర్తిగా తగ్గించాలి.

**ఊబకాయం :**
అధిక శరీర బరువు మధుమేహానికి దారితీస్తుంది. కాబట్టి బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) ఎంత స్థాయిలో ఉందో తెలుసుకోవాలి. సమతుల్య ఆహారంతో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. హెల్దీ వెయిట్ ఉండేలా చూసుకోవాలి.


**జెనెటిక్స్ :**
మధుమేహం అనేది కుటుంబంలో ఎవరికైనా ఉంటే అది వారసత్వంగా వస్తోంది. దీన్ని ముందుగానే గుర్తించాలి. జన్యుపరమైన కారకాలను మార్చలేనప్పటికీ, ఆరోగ్యకరమైన జీవనశైలి ఇప్పటికీ మధుమేహం ప్రమాదాన్ని తగ్గించడంలో సాయపడుతుంది.

**తగినంత నిద్ర:**
తగినంత నిద్ర లేకపోవడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అందుకే నిద్రకు అధిక ప్రాధాన్యత ఇవ్వండి.

**ఒత్తిడి :**
ఈ రోజుల్లో ఒత్తిడి చాలా ఎక్కువైపోతోంది. అయితే, దీర్ఘకాలిక ఒత్తిడి యువతలో మధుమేహం వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి సమతుల్య జీవనశైలిని కలిగి ఉండటంతో పాటు ఒత్తిడిని కంట్రోల్ చేసుకోవాలి.

**అధిక రక్తపోటు :**
హైపర్ టెన్షన్ అని పిలిచే అధిక రక్తపోటు వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువ. కాబట్టి ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం, రక్తపోటును కంట్రోల్ చేసుకోవడం వల్ల డయాబెటిస్ రాకుండా ఉంటుంది.





# జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషనర పరిధిలో చలివేంద్రం ఏర్పాటు

జవహర్ నగర్, మార్చి 27, (భారత్ శక్తి)చంద్రపురి కాలనీ 2 వ డివిజన్ పరిధి లోని మదర్ థెరిస్సా వికలాంగుల కాలనీ చౌరస్తాలో శుక్రవారం రోజున శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని బూడిద శ్రీకాంత్ జ్ఞాపకార్థం మథర్ థెరిస్సా కాలనీ అధ్యక్షులు బూడిద ఆధ్వర్యంలో చలివేంద్రం నిర్వహించడం జరిగింది ఈ చలివెంధ్రాన్ని మాజీ కార్పొరేటర్ కారింగుల నిహారిక వెంకట్ గౌడ్ మాజీ సర్పంచ్ కారింగుల జ్యోతి శంకర్ గౌడులు కాంగ్రెస్ అధ్యక్షులు మల్లె పువ్వుల శ్రీకాంత్ యాదవ్ విశ్వ మేడ్చల్ విశ్వ కర్మ సంఘం అధ్యక్షులు భాషపల్లి రమేష్ చారీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు స్థానిక ప్రజలకు మొదటి రోజు కావడంతో మజ్జిగా అందజేశారు అనంతరం నిహారిక శంకర్ గౌడులు మాట్లాడుతూ వేసవి కాలంలో దారిన వెళ్లే ప్రజల దాహార్తిని తీర్చేందుకు బూడిద వెంకటేష్ తో పాటు ఇంకా కొందరు పుణ్యత్ములు మరియు స్వచంద సంస్థలు ముందుకు వచ్చి అవసరం ఉన్నదగ్గర చలివేంద్రాలు ఏర్పాటు చేయాలనీ కోరారు వికలాంగులు హృద్దులు దారిన వెళ్లే వారు ఎండాకాలంలో మంచినీటి కోసం ఎవ్వరు ఇబ్బంది పకూడదు నా కుమారుడు బూడిద శ్రీకాంత్ జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నాం వారానికి ఒక రోజు మజ్జిగా మిగతా రోజులు చల్లని నీటిని అందిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమం లో కార్మిక సంగం అధ్యక్షులు చెన్నాపురం యాదయ్య మహేందర్ యాదవ్ మాట్ల వినయ్ భస్కర్ గౌడ్ కిషోర్ దివాకర్ m. మంజుల. రవి k శ్రీను k వెంకటేష్ కిరణ్ భరత్ మీనాక్షి k. వెంకటేష్ బాల మురళి B శ్రీను B బాబు సంతోష్ గౌడ్ కాలనీ వాసులు పాల్గొన్నారు*

చంద్రపురి కాలనీ 2 వ డివిజన్ పరిధి లోని మదర్ థెరిస్సా వికలాంగుల కాలనీ చౌరస్తాలో శుక్రవారం రోజున శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని బూడిద శ్రీకాంత్ జ్ఞాపకార్థం మథర్ థెరిస్సా కాలనీ అధ్యక్షులు బూడిద ఆధ్వర్యంలో చలివేంద్రం నిర్వహించడం జరిగింది ఈ చలివెంధ్రాన్ని మాజీ కార్పొరేటర్ కారింగుల నిహారిక వెంకట్ గౌడ్ మాజీ సర్పంచ్ కారింగుల జ్యోతి శంకర్ గౌడులు కాంగ్రెస్ అధ్యక్షులు మల్లె పువ్వుల శ్రీకాంత్ యాదవ్ విశ్వ మేడ్చల్ విశ్వ కర్మ సంఘం అధ్యక్షులు భాషపల్లి రమేష్ చారీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు స్థానిక ప్రజలకు మొదటి రోజు కావడంతో మజ్జిగా అందజేశారు అనంతరం నిహారిక శంకర్ గౌడులు మాట్లాడుతూ వేసవి కాలంలో దారిన వెళ్లే ప్రజల దాహార్తిని తీర్చేందుకు బూడిద వెంకటేష్ తో పాటు ఇంకా కొందరు పుణ్యత్ములు మరియు స్వచంద సంస్థలు ముందుకు వచ్చి అవసరం ఉన్నదగ్గర చలివేంద్రాలు ఏర్పాటు చేయాలనీ కోరారు వికలాంగులు హృద్దులు దారిన వెళ్లే వారు ఎండాకాలంలో మంచినీటి కోసం ఎవ్వరు ఇబ్బంది పకూడదు నా కుమారుడు బూడిద శ్రీకాంత్ జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నాం వారానికి ఒక రోజు మజ్జిగా మిగతా రోజులు చల్లని నీటిని అందిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమం లో కార్మిక సంగం అధ్యక్షులు చెన్నాపురం యాదయ్య మహేందర్ యాదవ్ మాట్ల వినయ్ భస్కర్ గౌడ్ కిషోర్ దివాకర్ m. మంజుల. రవి k శ్రీను k వెంకటేష్ కిరణ్ భరత్ మీనాక్షి k. వెంకటేష్ బాల మురళి B శ్రీను B బాబు సంతోష్ గౌడ్ కాలనీ వాసులు పాల్గొన్నారు*



# గోనెపల్లిలో ఘనంగా సీత రాముల కళ్యాణం



సిద్దిపేట, మార్చి27 (భారత శక్తి) : సిద్దిపేట జిల్లా చిన్నకోదూరు మండలం గోనెపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ ఉత్సవంలో మహిళలు, గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి దివ్య కళ్యాణాన్ని భక్తి శ్రద్ధలతో తిలకించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వహకులు, భక్తులు మాట్లాడారు. సీతారాముల కళ్యాణం దైవికతకు, ధర్మానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. శ్రీరాముడు, సీతమ్మ వారి వివాహం మనకు సత్యం, న్యాయం, పరస్పర గౌరవం వంటి విలువలను నేర్పుతుందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఈ కళ్యాణాన్ని భక్తి భావంతో నిర్వహించడం వల్ల గ్రామానికి శాంతి, సౌభాగ్యం కలుగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇలాంటి పుణ్య కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని, యువత కూడా ఈ సంప్రదాయాలను కొనసాగించాలని కోరారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు కార్యక్రమంలో హనుమాన్ దేవాలయ కమిటీ అధ్యక్షులు శ్రీకాంత్ ,హరి, అశోక్,శ్రీను,శేఖర్, మధుసూదన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు .

# రాక్‌టౌన్ 'రామమయం'

- అట్టహాసంగా సీతారాముల కల్యాణం.. కిక్కిరిసిన భక్తులు
- మార్మోగిన 'జై శ్రీరామ్' నినాదాలు.. ఘనంగా అన్నదానం





ఎల్బీనగర్, మార్చి 27 (భారత శక్తి): రాక్‌టౌన్ కాలనీలో శ్రీరామనవమి వేడుకలు అంబరాన్నంటాయి. శుక్రవారం పరాభవ నామ సంవత్సర చైత్ర శుద్ధ నవమిని పురస్కరించుకుని రాక్‌టౌన్ రెసిడెంట్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. కాలనీ వాసులంతా తరలిరావడంతో ఆ ప్రాంతమంతా భక్తిపారవశ్యంలో మునిగిపోయింది.

**శాస్త్రోక్తంగా కల్యాణ క్రతువు**

వేకువజామున 7 గంటల నుంచే వేడుకలు మొదలయ్యాయి. స్వామివారికి విశేష అభిషేకంతో ఉత్సవాలు ప్రారంభించగా.. ఉదయం 10:30 గంటలకు అభిజిత్ లగ్నంలో వేద మంత్రాల సాక్షిగా సీతమ్మ, రామయ్యల కల్యాణం జరిపించారు. త్రిగుళ్ల రఘు వీర్ శర్మ, బ్రహ్మశ్రీ కాసుల రాధాకృష్ణ శర్మల పర్యవేక్షణలో జరిగిన ఈ క్రతువులో దంపతులు భారీ సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

**మురిపించిన మువ్వల ఊరేగింపు**

కల్యాణం అనంతరం మంత్రపుష్పం, మహా మంగళ హారతి ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం భారీ స్థాయిలో అన్నప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం 5 గంటలకు నిర్వహించిన స్వామివారి శోభాయాత్ర భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మంగళవాయిద్యాలు, భజనల మధ్య పురవీధుల్లో సాగిన ఈ ఊరేగింపును చూసేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వేడుకలు విజయవంతమయ్యేలా సొసైటీ ప్రెసిడెంట్ ఎర్ర వినోద్ రెడ్డి, సెక్రటరీ నాగవెల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు అన్నీ తానై వ్యవహరించారు. భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. కాలనీ అంతా విద్యుత్ దీపాలు, తోరణాలతో శోభాయమానంగా వెలిగిపోయింది. కార్యక్రమంలో స్థానిక నేతలు, కాలనీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఒకే ఇంట్లో ఒకేరోజు 80 పాములు

- భయాందోళనకు గురై అదురు జ్వరం వచ్చి భయపడుతున్న ఇంట్లో చిన్న పిల్లలు
- పాములకు ఆశ్రయమైన కాళీ ప్లాట్లు
- ప్రభుత్వం స్థలాలు ఇచ్చి 25 సంవత్సరాలు దాటిన ఇంకా ఇంటి నిర్మాణాలు చేసుకొనని లబ్ధిదారులు
- పాములు వచ్చిన ఇంటిని సందర్శించి ఇంటి వాళ్లకు ధైర్యం చెప్పిన - స్థానిక వార్డు కౌన్సిలర్ - బండారు మంగమ్మ వెంకన్న
- కాలనీలలో ఉన్న కాళీ ప్లాట్ లను కంపచెట్లను తొలగించి,వీధులు బాగు చేసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్న కాలనీ వాసులు

ప్రత్యేక కథనం (భారత శక్తి సూర్యాపేట జిల్లా ప్రతినిధి కందుకూరి యాదగిరి) : సూర్యాపేట మున్సిపాలిటీ 9వ వార్డు లో గల బుద్ధుని పార్కు క్రింది ఏరియా వీధులు పరిశీలిస్తే తెలుస్తుంది అక్కడి ప్రజల దయనీయమైన జీవన విధానం. ఒక్కరోజు ఒకే ఇంట్లో 80 పాములు ఉన్నాయంటే అక్కడి పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచన చేయాలి.అక్కడ కాళీ ప్లాట్లు ఎక్కువ కంపచెట్లు అంతకంటే ఇంకా ఎక్కువ చెట్లు చీదారం వెరసి అది మనసులు జీవించేదా? లేక అడవి ప్రాంతమా??ఏమిటి అని చూస్తే అచ్చంగా అది మనుషులు నివసించే కాలనీ,కాకపోతే అక్కడ ఖాళీ ప్లాట్లు ఎక్కువ ఉండడం వల్ల అందులో చెట్లు చీదారం ఎక్కువగా పేరుకుపోయి పాములకు నిలయంగా మారింది.ఆ పాములు కాస్త ఇండ్లలోకి రావడం అలవాటుగా మారి అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు భయాందోళనకు గురయ్యే పరిస్థితి చివరికి చిన్న పిల్లలు సైతం అదురు జ్వరం వచ్చి ప్రాణాల మీదికి వచ్చే వాతావరణం అక్కడ మనకు దర్శనమిస్తుంది. కాలనీలో గత 15 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న యాతాకుల మధుసూదన్ ఇంట్లో నిన్న బుధవారం ఉదయం మొదలుకొని రాత్రి పడుకునే వరకు మొత్తం 70 నుండి 80 పాములు,పిల్ల పాములు, తల్లి పాములు,కలిపి బుసలు కొడుతూ బాత్రూంలో నుండి బయటకు వచ్చాయి.చివరికి ఆ బాత్రూమ్ పూర్తిగా పూడిపే స్థితిని తీసుకొచ్చాయి.ఇంతే కాదు చాలా ఇండ్లలో ఇలాంటి వాతావరణమే ఆ ఏరియాలో కనిపిస్తుంది.ఎప్పుడు ఏ సమయంలో ఏ మూలకు ఏ పాము బయటికి వెళ్తుందో తెలియదు ఇండ్లలోకి ప్రజలు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. జంకుతున్నారు.సూర్యాపేట మున్సిపాలిటీలో అత్యంత నిరుపేదలు అధిక సంఖ్యలో ఉన్న కాలనీ ఇదే కాలనీ కావడంతో ఈ కాలనీ ఎవరు సరిగా పట్టించుకోవట్లేదని అక్కడి ప్రజలు బాధపడుతున్నారు.ఎవరు వచ్చినా పై బజార్లు మాత్రమే అలా తిరిగి వెళ్తారు కానీ మా కింది బజారులను ఎవరు పట్టించుకోక పోవడంతో మా బతుకు ఇలా తయారయింది ఏం చేయాలో ఎవరికీ చెప్పుకోవాలో మా బతుకులకు మంచి రోజులు ఎప్పుడు వస్తాయో అని అక్కడి ప్రజలు ఆవేదన చెందుతున్నారు.ముఖ్యంగా కాలనీలో కాలీ ప్లాట్లు తీసివేసి కంపచెట్లు తొలగించి రోడ్లు వేయించి పెద్ద కాల్వపైన కల్వర్టులు నిర్మిస్తేనే ఈ సమస్య 80% పరిష్కారం అవుతుందని అక్కడి ప్రజలు అంటున్నారు.

- ఆ ఇంటిని సందర్శించి ధైర్యం చెప్పిన - స్థానిక కౌన్సిలర్ బండారు మంగమ్మ వెంకన్న

ఈ విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ బండారు మంగమ్మ వెంకన్న కాలనీ నాయకులతో కలిసి మధుసూదన్ గృహాన్ని సందర్శించి ఈ ప్రాంతాలలో ఉన్న సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అధికార పార్టీ పెద్దలతో సంబంధిత అధికారులతో మున్సిపల్ చైర్మన్ తో ఇంకా వీలైతే కలెక్టర్ గారితో కూడా మాట్లాడి ఇక్కడ ప్రధాన సమస్యలు పరిష్కరిస్తానని ఆ ప్రాంతంలో ఉన్న వారికి హామీ ఇచ్చారు.ఏది ఏమైనా ఈ కాలనీలో ప్రభుత్వం నిరుపేదలకు ఖాళీ స్థలాలు కేటాయించి 27 సంవత్సరాలు కావస్తుంది అయినప్పటికిని ఇంకా గృహాలు నిర్మించుకోక ఉండడంతో ఖాళీ స్థలాలు అలాగే ఉండటంతో ప్రస్తుతం నివాసం ఉంటున్న వారికి నానా రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ కాలనీ సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# రామ్ చరణ్ పుట్టినరోజు: వృద్ధాశ్రమానికి చిరంజీవి ఆర్థిక సాయం

- రూ. 2 లక్షల విరాళం అందజేత
- వృద్ధులకు అన్నదానం, వస్త్ర పంపిణీ
- సొంత భవన నిర్మాణానికి నిధులు వినియోగిస్తామన్న నిర్వాహకులు



హైదరాబాద్, మార్చి 27 (భారత శక్తి): నటుడు రామ్ చరణ్ పుట్టినరోజును పురస్కరించుకుని జుబ్లీహిల్స్‌లోని బ్లడ్ బ్యాంక్‌లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా 'రెడీ టు సెర్వ్' వృద్ధాశ్రమానికి చిరంజీవి రూ. 2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ఇందుకు సంబంధించిన చెక్కును ఆశ్రమ నిర్వాహకుడు పెద్ది శంకర్‌కు అందజేశారు.

**వృద్ధులతో కలిసి..**

పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఆశ్రమంలోని వృద్ధులకు చిరంజీవి కొత్త బట్టలు పంపిణీ చేశారు. అనంతరం వారికి స్వయంగా భోజనం వడ్డించారు. వృద్ధుల సంరక్షణలో 'రెడీ టు సెర్వ్' సంస్థ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. నిర్వాహకులు చేస్తున్న సేవలు ఇతరులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

**శాశ్వత భవనానికి విరాళం..**

చిరంజీవి అందించిన విరాళంపై నిర్వాహకుడు పెద్ది శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఆశ్రమానికి శాశ్వత ప్రాతిపదికన సొంత స్థలం, భవనం ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఈ నిధులను ఆ పనులకే వినియోగిస్తామని వెల్లడించారు. నిరాశ్రయులైన మరికొందరు వృద్ధులకు ఆసరా కల్పించేందుకు దాతలు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## స్వయంభూ శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయంలో

# వైభవంగా సీతారాముల కళ్యాణం



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)మార్చి27: హనుమకొండ జిల్లా, కాజీపేట మండల కేంద్రం లోని స్వయంభూ శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ క్షేత్రంలో శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. చైత్ర శుద్ధ నవమి, పునర్వసు నక్షత్ర యుక్త ముహూర్తాన వేద మంత్రోచ్చారణల మధ్య ఈ వేడుక కన్నుల పండువగా సాగింది.

**ముఖ్య విశేషాలు:**

వంశపారంపర్య ఉత్సవం: గత 300 ఏళ్లకు పైగా అడ్లూరి వంశస్థులు ఆరాధిస్తున్న పురాతన పంచలోహ విగ్రహాలకు ఈ దేవాలయ ప్రాంగణంలో కళ్యాణం జరిపించడం విశేషం. అడ్లూరి శ్రీకాంత్ శర్మ రజిత దంపతులు ఈ కళ్యాణోత్సవ నిర్వాహకులుగా వ్యవహరించారు.

అర్చక బృందం: ప్రముఖ పురోహితులు అయినవోలు వెంకటేశ్వర శర్మ నేతృత్వంలో రాధాకృష్ణ సిద్ధాంతి, సాయికృష్ణ సిద్ధాంతి, టంటం దయాకర్ స్వామి తదితర వైష్ణవ ఆలయ ప్రధానార్చకులు శాస్త్రోక్తంగా కళ్యాణ క్రతువును జరిపించారు.

**ముఖ్య అతిథులు:**

ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, అభయ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వైద్యం రాజగోపాల్ సవిత దంపతులు, ప్రముఖ సైకాలజిస్ట్ శివప్రసాద్, ఆలయ ఉత్సవాల ఇన్‌చార్జ్ తుమ్మ శ్రీనివాస్ పాల్గొన్నారు.

**దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర శర్మ సందేశం:**

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "శ్రీరామ చంద్రుని వలె ప్రతి ఒక్కరూ ధర్మాన్ని ఆచరించాలని, ధర్మబద్ధమైన జీవనమే మోక్షానికి మార్గమని" పేర్కొన్నారు. పురాతన పంచలోహ విగ్రహాలకు కళ్యాణం జరగడం భక్తులకు కల్గించే శుభప్రదమని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్వేతార్క గోపికా టీమ్ సభ్యులు అరుణ, ఉమారాణి, రమాదేవి,రమా ఆనంద్,విజయ, కోటి, కవిత, సాయి తేజ,రాజేష్ ఖన్నా, రాజేష్ జక్కు రమేష్, తుమ్మ శ్రీనివాస్, అమర్నాథ్,దేవాలయ కార్యకర్తలు పాల్గొన్నారు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం జరిగింది.

# డ్రోన్లు, క్రూయిజ్ క్షిపణులను వేటాడే 'తుంగుస్కా'... రష్యాతో భారత్ కీలక ఒప్పందం

ఢిల్లీ, మార్చి 27: భారత సైనిక సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా రక్షణ మంత్రిత్వ శాఖ శుక్రవారం రెండు కీలక ఒప్పందాలను ఖరారు చేసింది. మొత్తం ₹858 కోట్ల విలువైన ఈ కాంట్రాక్టులపై రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ సమక్షంలో సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందాల ద్వారా ఆర్మీకి అత్యాధునిక క్షిపణి వ్యవస్థలు, నేవీ విమానాలకు స్వదేశీ నిర్వహణ సేవలు అందనున్నాయి. వివరాల్లోకి వెళితే, భారత సైన్యం కోసం రష్యాకు చెందిన 'జేఎస్‌సీ రోసోబోరోన్‌ఎక్స్‌పోర్ట్' సంస్థ నుంచి రూ.445 కోట్లతో తుంగుస్కా ఎయిర్ డిఫెన్స్ క్షిపణి వ్యవస్థలను కొనుగోలు చేయనున్నారు. విమానాలు, డ్రోన్లు, క్రూయిజ్ క్షిపణుల వంటి గగనతల ముప్పుల నుంచి దేశానికి బహుళస్థాయి రక్షణ కల్పించేందుకు ఈ వ్యవస్థలు ఉపయోగపడతాయి. ఈ ఒప్పందం ఇండోరష్యా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని రక్షణ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. రెండో ఒప్పందాన్ని బోయింగ్ ఇండియా డిఫెన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కుదుర్చుకున్నారు. దీని విలువ రూ.413 కోట్లు. భారత నౌకాదళానికి చెందిన పీ8ఐ లాంగ్‌రేంజ్ సముద్ర నిఘా విమానాల నిర్వహణ, మరమ్మతుల కోసం ఈ కాంట్రాక్ట్ కుదిరింది. 'బై ఇండియన్' కేటగిరీ కింద, 100 శాతం స్వదేశీ కంటెంట్‌తో ఈ ఒప్పందం కుదరడం విశేషం. ఇది 'ఆత్మనిర్భర్ భారత్', 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యాలకు అనుగుణంగా ఉందని ప్రభుత్వం పేర్కొంది. 'హిందూ మహాసముద్రానికి కాపలాదారు'గా పిలిచే పీ8ఐ విమానాలు సముద్ర గస్తీ, జలాంతర్గాములను గుర్తించడంలో భారత నౌకాదళంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రస్తుతం 12 విమానాలు సేవలందిస్తుండగా, భవిష్యత్తులో మరో 6 విమానాలను సమకూర్చుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది.

**ఏమిటీ తుంగుస్కా సిస్టమ్...?**

ఆధునిక యుద్ధ తంత్రంలో పెరిగిపోతున్న డ్రోన్లు, తక్కువ ఎత్తులో ప్రయాణించే విమానాలు, హెలికాప్టర్లు, క్రూయిజ్ క్షిపణుల ముప్పును సమర్థంగా ఎదుర్కొనేందుకు తుంగుస్కా వ్యవస్థలు భారత సైన్యానికి అదనపు బలాన్ని చేకూర్చనున్నాయి. తుంగుస్కా అనేది ఒకే ప్లాట్‌ఫామ్‌పై క్షిపణులు, ఆటోకెనాన్లు (అత్యంత వేగంగా బుల్లెట్లను ప్రయోగించే భారీ తుపాకులు) రెండింటినీ కలిగిన ఒక హైబ్రిడ్ వ్యవస్థ. ఇది భూతల దళాలకు సమీప గగనతలంలో పటిష్టమైన రక్షణ కవచంగా పనిచేస్తుంది. ఈ కొత్త కొనుగోలుతో దేశంలోని బహుళస్థాయి వాయు రక్షణ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టం చేయాలన్నది భారత ప్రభుత్వ వ్యూహాత్మక లక్ష్యం. సోవియట్ యూనియన్ హయాంలో రూపుదిద్దుకున్న ఈ తుంగుస్కా వ్యవస్థలు అనేక ప్రత్యేకతలను కలిగి ఉన్నాయి. 1982లో పాతతరం 'షిల్కా' వ్యవస్థల స్థానంలో ఇవి సైన్యంలోకి ప్రవేశించాయి. ఈ వ్యవస్థలో 8 నుంచి 10 కిలోమీటర్ల పరిధి గల 9ఎం311 క్షిపణులు ఎనిమిది ఉంటాయి. వీటితో పాటు, సమీపంలోని లక్ష్యాల కోసం 4 కిలోమీటర్ల పరిధి కలిగిన రెండు 30 ఎంఎం ఆటోకెనాన్లు అమర్చి ఉంటాయి. ఈ కెనాన్లు నిమిషానికి 3,900 నుంచి 5,000 రౌండ్ల వరకు కాల్పులు జరపగలవు. దీనికి అమర్చిన రాడార్ వ్యవస్థ 18 కిలోమీటర్ల దూరంలోని శత్రు లక్ష్యాలను గుర్తించి, 16 కిలోమీటర్ల దూరం నుంచే వాటిని ట్రాక్ చేయగలదు. నలుగురు సిబ్బందితో పనిచేసే ఈ వ్యవస్థ, ట్యాంకుల తరహా ట్రాక్డ్ ఛాసిస్‌పై గంటకు 65 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. రష్యా-జార్జియా, రష్యా-ఉక్రెయిన్ యుద్ధాల్లో ఈ వ్యవస్థలను విస్తృతంగా ఉపయోగించారు. కాలక్రమేణా తుంగుస్కా-ఎం, తుంగుస్కా-ఎం1 వంటి ఆధునిక వేరియంట్లు అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం రష్యా సైన్యం దీని స్థానంలో మరింత అధునాతనమైన 'పాంట్‌సిర్-ఎస్' వ్యవస్థలను ప్రవేశపెడుతోంది.

## చమురు కంపెనీలకు చెక్ పెట్టిన కేంద్రం..

ఢిల్లీ, మార్చి 27 (భారత శక్తి): పశ్చిమాసియా యుద్ధం కారణంగా గ్లోబల్ మార్కెట్‌లో ముడిచమురు ధరలు మండిపోతున్న తరుణంలో, కేంద్ర ప్రభుత్వం తన 'ఇండియా ఫస్ట్' పాలసీని మరోసారి చాటుకుంది. భారతీయ ఆయిల్ రిఫైనరీ కంపెనీలు అంతర్జాతీయంగా ఉన్న అధిక ధరల ఆశతో డీజిల్, విమాన ఇంధనాన్ని విదేశాలకు తరలించకుండా కేంద్రం అడ్డుకట్ట వేసింది. ఇందులో భాగంగా లీటర్ డీజిల్‌పై రూ. 21.5కి, విమాన ఇంధనం (ATF)పై రూ. 29.5కి ఎగుమతి పన్నును పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీనివల్ల రిఫైనరీ కంపెనీలకు విదేశాలకు ఎగుమతి చేయడం కంటే దేశీయ మార్కెట్‌కు సరఫరా చేయడమే లాభదాయకంగా మారుతుంది. తద్వారా మన దేశంలోని పెట్రోల్ బంకుల వద్ద ఏర్పడుతున్న కృత్రిమ కొరతకు చెక్ పడనుంది. ఈ నిర్ణయం ముఖ్యంగా రిలయన్స్, నయారా వంటి ప్రైవేట్ రిఫైనరీలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఎందుకంటే వారు అంతర్జాతీయ మార్కెట్‌లో వచ్చే భారీ లాభాల కోసం ఎగుమతులకు ప్రాధాన్యత ఇస్తుంటారు. ఇప్పుడు ప్రభుత్వం విధించిన ఈ పన్ను వల్ల, వారు తప్పనిసరిగా దేశీయ అవసరాలకే మొగ్గు చూపాల్సి ఉంటుంది. యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా చమురు సంక్షోభం ఉన్నప్పటికీ, భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్యుడికి అందుబాటులో ఉంచడమే లక్ష్యంగా కేంద్రం ఈ సాహసోపేతమైన అడుగు వేసింది.

## కఠిన సమయాల్లోనే నాయకత్వ పటిమ తెలుస్తుంది

అమరావతి, మార్చి 27 (భారత శక్తి): పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతించారు. ఇది ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్న బలమైన నిర్ణయమని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన ట్వీట్‌ను చంద్రబాబు తన సోషల్ మీడియా ఖాతాలో రీపోస్ట్ చేస్తూ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. "కఠినమైన, సవాలుతో కూడిన సమయాల్లోనే నిజమైన నాయకత్వ పటిమ బయటపడుతుంది. నేను ఎప్పుడూ చెప్పే మాట ఇదే. ప్రపంచవ్యాప్తంగా క్లిష్ట పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో భారతదేశం స్థిరంగా ముందుకు సాగుతోంది. అలాంటి నాయకుడు మనకు ఉండటం దేశ ప్రజల అదృష్టం. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం అత్యంత బలమైన, ప్రజా కేంద్రకమైన చర్య. ఆంధ్రప్రదేశ్ తరఫున మేం ఈ నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం. అంతర్జాతీయంగా పెరుగుతున్న ధరల ప్రభావం నుంచి సామాన్యుడిని రక్షించడానికి ఈ నిర్ణయం ఎంతగానో సహాయపడుతుంది. నేడు అనేక దేశాలు తమ పౌరులపై ఇంధన ధరల భారాన్ని మోపుతుంటే, భారతదేశం మాత్రం తన ప్రజలకే ప్రథమ స్థానం ఇస్తూ ప్రత్యేకంగా నిలుస్తోంది. ప్రజల పట్ల ఎన్డీయే ప్రభుత్వానికి ఉన్న తిరుగులేని నిబద్ధతకు ఇదే నిదర్శనం" అంటూ చంద్రబాబు పేర్కొన్నారు.

## సీఎంలతో ప్రధాని మోదీ కీలక సమావేశం...
## టీమిండియా స్ఫూర్తితో పనిచేయాలని దిశానిర్దేశం

ఢిల్లీ, మార్చి 27 (భారత శక్తి): పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఇంధన భద్రత, నిత్యావసరాల సరఫరా, రాష్ట్రాల సన్నద్ధతపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులతో వర్చువల్ విధానంలో జరిగిన ఈ సమావేశంలో... చమురు, గ్యాస్ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'టీమ్ ఇండియా' స్ఫూర్తితో సమన్వయంతో పనిచేయాలని ప్రధాని పిలుపునిచ్చారు. అమెరికా, ఇజ్రాయెల్ దళాలు ఫిబ్రవరి 28న ఇరాన్‌పై దాడులు ప్రారంభించిన నాటి నుంచి పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ సంఘర్షణ ప్రభావం భారత్ ఇంధన దిగుమతులు, ఎరువుల సరఫరా, ఇతర వాణిజ్య కార్యకలాపాలపై పడే అవకాశం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీ ఈ సమీక్ష చేపట్టారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ సరఫరాలో అంతరాయాలు కలగకుండా చూడటం, సరఫరా గొలుసును పటిష్ఠపరచడం, నల్లబజారు, కృత్రిమ కొరతను నివారించడం వంటి అంశాలపై ముఖ్యమంత్రులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తర్‌ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ సహా పలువురు ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. అయితే, ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమలులో ఉన్నందున తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అసోం, కేరళ, పుదుచ్చేరి ముఖ్యమంత్రులు ఈ భేటీకి హాజరుకాలేదు. ఆయా రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో క్యాబినెట్ సెక్రటేరియట్ విడిగా సమావేశమవుతుందని కేంద్రం తెలిపింది.

## అయోధ్యలో అద్భుతం
## బాలరాముడి నుదుటిపై 'సూర్య తిలకం'

అయోధ్య, మార్చి 27 (భారత శక్తి): అయోధ్య రామమందిరంలో శ్రీరామనవమి వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. నూతన ఆలయ ప్రతిష్ఠాపన తర్వాత ఇది రెండవ శ్రీరామనవమి కాగా, ఈ ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా 'సూర్య తిలకం' నిలిచింది. సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్యకిరణాలు నేరుగా ప్రసరించి, అద్భుతమైన తిలకంగా మారాయి. దాదాపు 4 నిమిషాల పాటు ఈ దివ్యమైన దృశ్యం ఆవిష్కృతమవ్వడంతో గర్భగుడి మొత్తం దేదీప్యమానంగా వెలిగిపోయింది. ఈ అద్భుత ఘట్టం వెనుక ఆధునిక విజ్ఞానశాస్త్రం ఉంది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ (ఐఐఏ) శాస్త్రవేత్తలు రూపొందించిన ప్రత్యేకమైన అద్దాలు, కటకాల వ్యవస్థ ద్వారా సూర్యకిరణాలను ఆలయం పై అంతస్తు నుంచి నేరుగా గర్భగుడిలోని విగ్రహంపైకి మళ్లించారు. శ్రీరాముడు సూర్యవంశస్థుడు కావడంతో, ఆయన జన్మదినాన సాక్షాత్తు సూర్యభగవానుడే తిలకం దిద్దినట్లుగా భక్తులు ఈ ఘట్టాన్ని భావిస్తారు. ఈ అద్భుతాన్ని కనులారా వీక్షించేందుకు లక్షలాది మంది భక్తులు అయోధ్యకు తరలివచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఆలయ అధికారులు నగరం అంతటా పెద్ద ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఈ సందర్భంగా బాలరాముడికి 56 రకాల నైవేద్యాలు సమర్పించారు. ఈ ఏడాది వీఐపీ దర్శనాలను రద్దు చేసి, సామాన్య భక్తులకే ప్రాధాన్యం ఇవ్వడం విశేషం. ఈ సూర్య తిలకం వేడుక కేవలం ఆధ్యాత్మిక ఘట్టంగానే కాకుండా, భారత శాస్త్రవేత్తల సాంకేతిక ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది.

## పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ వ్యాఖ్యలపై భారత్ మండిపాటు

ఢిల్లీ, మార్చి 27 (భారత శక్తి): పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ దేశంలోని షియా మత పెద్దలతో మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఇరాన్ పట్ల సానుభూతి ఉన్నవారు అక్కడికే వెళ్లిపోవాలని మునీర్ అన్నట్లు వచ్చిన వార్తలను తీవ్రంగా ఖండించింది. పాకిస్థాన్‌లో మైనారిటీలపై, ముఖ్యంగా షియా వర్గంపై జరుగుతున్న వ్యవస్థాగత అణచివేతకు ఈ వ్యాఖ్యలు నిదర్శనమని పేర్కొంది. శుక్రవారం నాడు న్యూఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మాట్లాడుతూ ఈ విషయంపై స్పందించారు. "ఇవి విడివిడిగా జరిగిన ఘటనలు కావు. పాకిస్థాన్‌లో మైనారిటీలను బాధితులుగా మార్చే సుదీర్ఘకాలపు కుట్రలో భాగమే ఈ వ్యాఖ్యలు. గడిచిన కొన్నేళ్లుగా పాక్‌లో మైనారిటీల సంఖ్య దారుణంగా తగ్గిపోవడమే వారు ఎదుర్కొంటున్న భయానికి, అణచివేతకు నిదర్శనం. మైనారిటీల మానవ హక్కుల పరిరక్షణలో పాకిస్థాన్ రికార్డు ఎంత దారుణంగా ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు" అని జైస్వాల్ వివరించారు. ఓవైపు ప్రపంచ వేదికలపై 'ఇస్లామోఫోబియా' అంటూ గగ్గోలు పెట్టే పాకిస్థాన్, సొంత దేశంలో మాత్రం ముస్లిం మైనారిటీలపై దాడులు చేయడంపై ఇటీవలి నివేదికలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. యూరోపియన్ టైమ్స్ కథనం ప్రకారం, తన దేశంలో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనల నుంచి ప్రపంచ దృష్టిని మళ్లించేందుకే పాకిస్థాన్ బాధితురాలిగా నటిస్తూ దౌత్య ఎత్తుగడలకు పాల్పడుతోంది. పాకిస్థాన్‌లో షియా వర్గంపై దాడులు దశాబ్దాలుగా కొనసాగుతున్నాయని, వారి మసీదులు, ఊరేగింపులపై దాడులు జరిగినా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆ నివేదిక పేర్కొంది. ఇక అహ్మదియా వర్గం పరిస్థితి మరింత దారుణంగా ఉంది. వారిని రాజ్యాంగబద్ధంగానే ముస్లిమేతరులుగా ప్రకటించి చట్టపరమైన వివక్ష, సామాజిక బహిష్కరణ, హింసకు పాల్పడుతున్నారు. పొరుగున ఉన్న ముస్లిం దేశమైన అఫ్గానిస్థాన్‌లో రంజాన్ మాసంలో కూడా సైనిక చర్యలు జరిపి పౌరుల మరణాలకు కారణమవడం కూడా పాక్ ద్వంద్వ వైఖరిని స్పష్టం చేస్తోంది.

## భద్రాచలంలో ఘనంగా సీతారాముల కళ్యాణం..

భద్రాచలం, మార్చి 27 (భారత శక్తి): శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచలంలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ వేడుకకు సీఎం రేవంత్ రెడ్డి సతీసమేతంగా హాజరయ్యారు. సంప్రదాయం ప్రకారం స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఇదే సందర్భంగా ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. శ్రీరామనవమి నాడు పాలకులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించడం గోల్కొండ నవాబుల కాలం నుంచి వస్తున్న ఆనవాయితీ. ఈ సంప్రదాయాన్ని గౌరవిస్తూ సీఎం రేవంత్ రెడ్డి తన అర్ధాంగితో కలిసి స్వామివారికి వస్త్రాలు అందజేశారు. తెలంగాణ సీఎంగా బాధ్యతలు చేపట్టాక, భద్రాద్రి రాముడిపై తన భక్తిని చాటుకుంటూ ఆలయ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారు. భద్రాచలం ఆలయాన్ని మూడు దశల్లో విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం మొత్తం రూ.586 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా తొలి దశలో రూ.351 కోట్లతో చేపట్టనున్న పనులకు ముఖ్యమంత్రి శ్రీరామనవమి రోజునే భూమిపూజ చేసి శ్రీకారం చుట్టారు.

## లఢఖ్‌లో భారీగా మంచు తుపాను... ఆరుగురి మృతి

లఢఖ్, మార్చి 27: లఢఖ్‌లోని జోజిలా పాస్ సమీపంలో శుక్రవారం ఘోర ప్రమాదం జరిగింది. శ్రీనగర్-లేహ్ జాతీయ రహదారిపై భారీగా మంచు చరియలు విరిగిపడటంతో పలు వాహనాలు వాటి కింద చిక్కుకుపోయాయి. ఈ దుర్ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలు చేపట్టిన అధికారులు, తొలుత ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని భావించారు. అయితే, గాలింపు చర్యలు కొనసాగిస్తుండగా, మంచు కింద కొన్ని వాహనాలు పూర్తిగా కూరుకుపోయినట్లు గుర్తించారు. వాటిని వెలికితీయగా ఆరు మృతదేహాలు లభ్యమయ్యాయి. గాయపడిన ఐదుగురిని రక్షించి చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో శ్రీనగర్-లేహ్ జాతీయ రహదారిపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. శిథిలాలను తొలగించి, మార్గాన్ని పునరుద్ధరించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. శ్రీనగర్ నుంచి లేహ్ వరకు ఉన్న ఈ 434 కిలోమీటర్ల పొడవైన రహదారి వ్యూహాత్మకంగా చాలా కీలకమైనది. సుమారు 11,575 అడుగుల ఎత్తులో ఉండే జోజిలా పాస్ మీదుగా ఇది వెళుతుంది. ఈ మార్గంలో తరచూ హిమపాతాలు సంభవిస్తుండటంతో, ఏడాది పొడవునా సురక్షిత ప్రయాణం కోసం జోజిలా పాస్ కింద భారీ సొరంగం నిర్మాణంలో ఉంది. ఈ టన్నెల్ పూర్తయితే ఇలాంటి ప్రమాదాలను నివారించవచ్చని, పర్యాటక రంగంతో పాటు సైనిక దళాల తరలింపునకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నారు.

ఈ యుద్ధ నేరానికి ఇరాన్ భారీ మూల్యం

## ఇరాన్‌పై దాడులు తీవ్రతరం చేస్తాం: ఇజ్రాయెల్ మంత్రి హెచ్చరిక

ఇరాన్, మార్చి 27: ఇరాన్‌పై దాడులను మరింత తీవ్రతరం చేస్తామని ఇజ్రాయెల్ మంత్రి కాట్జ్ తెలిపారు. ఈరోజు ఆయన మాట్లాడుతూ, గల్ఫ్, ఇజ్రాయెల్ దేశాల్లో పౌర ప్రాంతాలపై క్షిపణి దాడులు చేయవద్దని తాను, ప్రధాని బెంజామిన్ నెతన్యాహూ ఇరాన్‌ను హెచ్చరించినట్లు తెలిపారు. కానీ ఇరాన్ మాత్రం పౌర ప్రాంతాలపై దాడులు ఆపడం లేదని మండిపడ్డారు. పదేపదే హెచ్చరించినప్పటికీ ఇరాన్ దాడులు ఆపడం లేదని, ఈ నేపథ్యంలో ఆ దేశంపై దాడులను తీవ్రతరం చేస్తామని కాట్జ్ హెచ్చరించారు. ఇరాన్‌లోని మరిన్ని ప్రాంతాలు లక్ష్యంగా దాడులు చేస్తామని పేర్కొన్నారు. చెల్లించుకోకతప్పదని వ్యాఖ్యానించారు.

* **క్షిపణి తయారీ స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నాం**

టెహ్రాన్‌లోని బాలిస్టిక్ క్షిపణులు, ఇతర ఆయుధాల తయారీ స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు ఇజ్రాయెల్ సైన్యం ఈరోజు తెలిపింది. పశ్చిమ ఇరాన్ ప్రాంతంలోని క్షిపణి ప్రయోగ, నిల్వ కేంద్రాలపై దాడులు చేసినట్లు వెల్లడించింది. కాగా, ఇరాన్, ఇజ్రాయెల్ అమెరికా యుద్ధం ప్రారంభమై నాలుగు వారాలవుతోంది. ఈ కాలంలో ఇరాన్‌పై 850కి పైగా తోమహక్ క్షిపణులను అమెరికా ప్రయోగించింది.

## సైబర్ మోసాలపై ఉక్కుపాదం.. 12 మందిని అరెస్టు చేసిన పోలీసులు..!

హైదరాబాద్, మార్చి 27 (భారత శక్తి): మ్యూల్ బ్యాంక్ ఖాతాల ద్వారా సైబర్ మోసాలకు సహకరిస్తున్న నెట్‌వర్క్‌పై కరీంనగర్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. "ఆపరేషన్ క్రాక్‌డౌన్ 1.0" పేరుతో జరిపిన దాడుల్లో సంచలన విషయాలు వెలుగుచూశాయి. మొత్తం 24 మంది నిందితులను గుర్తించగా, అందులో 13 మందిని శనివారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ముఠా ద్వారా సుమారు రూ.138 కోట్లకు పైగా అక్రమ లావాదేవీలు జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. రత్నాకర్ బ్యాంక్ (RBL)తో పాటు వర్చువల్ ఖాతాల ద్వారా జరిగిన మోసాలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. భారత న్యాయ సంహిత సెక్షన్ 112, 318(4)తో పాటు ఐటీ చట్టంలోని 66డీ సెక్షన్ కింద నిందితులపై చర్యలు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ఈ ముఠాకు సంబంధించి విషయాలు వెలుగులోకి వచ్చాయి. కొందరు సమన్వయకర్తలు మొత్తం వ్యవహారాన్ని నడిపిస్తుండగా, మధ్యవర్తులు అమాయకులకు డబ్బు ఆశ చూపించి వారి పేర్లపై బ్యాంక్ ఖాతాలు తెరిపించారు. ఖాతాదారులు తమ ఖాతాలను నేరగాళ్లకు అప్పగించగా, ఆ ఖాతాల ద్వారా సైబర్ మోసాల సొమ్మును విదేశాలకు మళ్లించినట్లు పోలీసులు గుర్తించారు. అరెస్ట్ అయిన వారిలో బండారి సాయిరాం, అనుమాండ్ల రంజిత్, అలిగేటి మల్లేశం, బోగ రాకేష్, బండి ప్రణయ్ ఉన్నారు. అలాగే, ఆర్‌బీఎల్ బ్యాంక్ మేనేజర్ భువనగిరి కళ్యాణ్, అయేషా బేగం కూడా అరెస్ట్ అయ్యారు. మరికొందరు ఖాతాదారులు కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. లావాదేవీల వివరాల ప్రకారం.. వర్చువల్ ఖాతాల ద్వారా రూ.12.25 కోట్లు, ఆర్‌బీఎల్ బ్యాంక్ మ్యూల్ ఖాతాల ద్వారా రూ.125.80 కోట్లు చలామణి అయినట్లు గుర్తించారు.

# జలమండలిలో జలగలు... రూల్స్ కు వ్యతిరేకంగా పైరవీలు

* స్థాన చలనమే తప్ప...లంచాలు మాత్రం ఎక్కడైనా అంతే..
* లంచాలు ఇస్తే ఒక తీరు.. ఇవ్వకుంటే ఇంకొక తీరు..
* ఈ స్థాయిలోనే ఇంత దోచుకుంటే భవిష్యత్ లో ఇంకెంత దోపిడీ..?
* అధికారులకు మడుగులొత్తే రిటైర్డ్ ఉద్యోగులు...
* డీజీఎం కార్యాలయం బయటే తిష్ట... చేపల కోసం వేట...
* నిబంధనలకు విరుద్ధంగా 2026-2-2764 అప్లికేషన్ లో కూడా వీరి మొబైల్ నంబరే...
* పని చేసేది జలమండలిలో బైక్ మీద స్టిక్కర్ జీహెచ్ఎంసీది

ఎల్బీనగర్, మార్చి 27 (భారత శక్తి): ఎల్బీనగర్ నియోజకవర్గంలో జలమండలి శాఖలో కొత్త ఇంటికి నల్లా కనెక్షన్ అప్లై చేసుకుంటే అప్లికేషన్ ఫైలు ఒకరిది, మొబైల్ ఫోన్ నెంబర్ మాత్రం సర్కిల్ 6 మన్సురాబాద్ సివరేజ్ సూపర్వైజర్ ఉప్పరి హుస్సేన్ ది. నిబంధనలకు విరుద్ధంగా నల్లా కనెక్షన్, డ్రైనేజీ కనెక్షన్లు అప్లై చేసి తన మొబైల్ నెంబర్ పెట్టుకుని తదుపరి జరిగే ఎలాంటి అప్ డేట్ కూడా దరఖాస్తుదారుడికి తెలియకుండా మోసాలు చేస్తున్నారు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు.సక్రు నాయక్ పని చేసేది జలమండలి శాఖలో, కానీ ఆయన నడిపే ద్విచక్ర వాహనంపై జిహెచ్ఎంసి ఉద్యోగులు వేసుకునే స్టిక్కర్ తగిలించుకొని స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తుంటాడు.గతంలో డివిజన్ 11 లో ఎల్బీనగర్ సెక్షన్ లో పని చేస్తూ కస్టమర్ల దగ్గర అధిక డబ్బులు డిమాండ్ చేస్తూ వాళ్ళని దుర్భాషలాడుతూ, అనేక ఆరోపణలు ఎదుర్కొని డివిజన్ 5 లో కొత్తగా ఏర్పడ్డ సర్కిల్ లింగోజిగూడ సెక్షన్ కి బదిలీ అయిన కేతావత్ సక్రూ నాయక్ సివరేజ్ సూపర్వైజర్ తో కలిసి ఇలా మురుగు నీళ్ల కనెక్షన్లు, మంచినీటి నల్లా కనెక్షన్లను ఇద్దరు మరో జోడెద్దుల మాదిరిలాగా జలమండలిని తిమింగలాలుగా పీక్కుతింటూ కొత్తగా అప్లై చేసే నల్ల మరియు మురుగు నీళ్ళ






కనెక్షన్లకు సైతం వాళ్ళ సొంత నెంబర్లను పెట్టి ఎవరికి అప్లికేషన్ అప్ డేట్ తెలియకుండా అధిక డబ్బులు డిమాండ్ చేస్తూ కస్టమర్లని తారుమారు చేసే ప్రయత్నంలో భాగంగా వాళ్ళ నెంబర్ ని పెట్టుకొని ఇలాంటి లావాదేవీలు అనధికారిక పనులు చేస్తున్న ఇద్దరి సివరేజ్ సూపర్వైజర్లపైన నిఘా పెట్టి వాళ్ళు చేస్తున్న ఈ అక్రమ దందాలని అరికట్టాలని, వారి బ్యాంకు లావాదేవీలు, ఆర్థిక లావాదేవీలను క్షుణ్ణంగా పరిశీలించాలని డివిజన్ల ప్రజలు, సామాజిక వేత్తలు కోరుకుంటున్నారు. కేతావత్ సక్రు నాయక్ డివిజన్ 5 లింగోజిగూడ సెక్షన్ కి మార్చినా కూడా ఇతని ఆగడాలు ఇంకా కొత్తగా ఏర్పడ్డ సర్కిల్ 6 లో పాత వాసన పోకుండా ఉండాలని ఆ లంచగొండి అవతారాన్ని కాపాడుకోవాలని పదేపదే సర్కిల్ 6 హయత్ నగర్ జనరల్ మేనేజర్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ, అక్కడ కార్యాలయంలో కొత్తగా కనెక్షన్ కోసం దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చే వారిని భయాందోళనకు గురిచేస్తూ ఇబ్బందులకు గురి చేస్తూ వాళ్లనే కన్ఫ్యూజ్ చేస్తూ ఉన్నాడు..ఆ ఫైల్ నేను చేస్తా అని వాళ్ళని అధిక మొత్తంలో డిమాండ్ చేస్తూ డబ్బులు అడగడం జరుగుతుంది. అందుకు నిదర్శనమే ఈ ఫోటోలు సర్కిల్ 6 హయత్ నగర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో తిష్ట వేస్తూ జనరల్ మేనేజర్ మా బావ అంటూ అక్కడికి వచ్చిన వారిని పరిచయం చేసుకుంటూ ఇలాంటి పనులు పునరావృతం చేస్తున్నాడు కేతావత్ సక్రు నాయక్. కొత్తగా ఏర్పడ్డ సర్కిల్ 5 లో లింగోజిగూడ సెక్షన్ సేవరేజ్ సూపర్వైజర్.జలమండలిలో పనిచేసి రిటైర్డ్ అయిన కొంతమంది పెన్షన్లు తీసుకుంటూ కూడా డీజీఎం, జీఎం ఆఫీసులలో తిష్ట వేసి వచ్చే వారిని, పాత పరిచయం ఉన్నవారిని బుట్టలో వేసుకొని, పైరవీలు చేస్తూ,కనెక్షన్ కు గింత అని లంచం తీసుకుంటూ,అందులో అధికారులకు వాటాలు పంచుతూ, దరఖాస్తుదారులను ముప్పు తిప్పలు పెడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మేల్కొని వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని, దరఖాస్తుదారులకు న్యాయం చేయాలని సామాజిక వేత్తలు కోరుతున్నారు.



## వీధి వీధిలో మారుమోగిన శ్రీ రామ నామం

ఎల్బీనగర్, మార్చి 27 (భారత శక్తి): శ్రీ రామనవమి సందర్భంగా కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో దేవాలయంలో సంప్రదాయంగా కొనసాగుతున్న ఆనవాయితీ ప్రకారం ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, కమలా రెడ్డి దంపతులు కలిసి తలంబ్రాలు,పట్టు వస్త్రాలు సమర్పించారు. అదే విధంగా మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ డివిజన్ జింకలబావి కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, కమిటీ సభ్యులు మాధవ రెడ్డి, వెంకటేష్ యాదవ్, హనుమాన్ ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో సీతా రాములవారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపి, కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు అన్న వితరణ గావించారు.



## చెల్లాపూర్ లక్ష్మి నర్సింహ స్వామి ఆలయానికి రూ. లక్ష విరాళం

* భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు
* సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి

సిద్దిపేట ,మార్చి 27(భారత శక్తి) : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్ వార్డులోని శ్రీ రాజ వేణుగోపాల స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, భక్తిశ్రద్ధలతో కళ్యాణ క్రతువును వీక్షించారు. వేద మంత్రోచ్చారణల మధ్య అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ వేడుక భక్తులను ఆధ్యాత్మికంగా ఆకట్టుకుంది. అనంతరం లక్ష్మి నర్సింహ స్వామి దేవాలయాన్ని దర్శించుకుని లక్ష రూపాయలు విరాళం అందజేశారు.ఈ సందర్భంగా రఘువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, లోకకల్యాణం కోసం శ్రీరామచంద్రుడు చూపిన ధర్మమార్గం నేటి సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రాముని ఆచరణీయమైన ఆదర్శాలను అనుసరిస్తూ క్రమశిక్షణ, సత్యం, ధర్మబద్ధమైన జీవనం గడపాలని ఆకాంక్షించారు. అలాగే ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు.కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రఘువర్ధన్ రెడ్డిని ఆలయకమిటీ సభ్యులు సన్మానించారు.ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీతారాముల ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు కనకరాజు, ఎల్లవ్వ, బాలకిషన్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందీప్ రెడ్డి,నగరం రాజి రెడ్డి, పద్మయ్య,ఆలయ కమిటీ సభ్యులు దేవరాజు, సంతోష్, మహేష్, దేవయ్య, నవీన్, గ్రామ పెద్దలు జీవన్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, సోమయ్య, లక్ష్మీపతి, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.









## కాప్రా M R O ఆఫీస్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

కాప్రా మార్చి 27 (భారత్ శక్తి ) ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించిన ప్రశాంత్ కార్తి పీపుల్స్ ఫౌండేషన్ చైర్మన్, వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయం. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దుర్గ ప్రసాద్, నరేష్ రెడ్డి, మధు గౌడ్, చందురెడ్డి, అవినాష్ రెడ్డి, కిరణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవము

ఎల్బీనగర్, మార్చి 27 (భారత శక్తి): శ్రీరామనవమి సందర్భంగా సరూర్ నగర్ డివిజన్ పరిధిలోని వేంకటేశ్వర కాలనీలో గల శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితులు వంశీధరాచార్యులు, రామక్రిష్ణామా చార్యులు, శ్యాంసుందర్ వేదోచ్చరణల మధ్య జరిగిన సీతారాముల కళ్యాణాన్ని తిలకించడానికి రెండుకనులు సరిపోలేదు. ఉదయం నుండే భక్తులు ఆలయానికి పోటెత్తడంతో ఆలయ పరిసరాలన్ని భగవన్నామస్మరణతో మారుమ్రోగాయి. కళ్యాణం అనంతరం నిర్వహించిన అన్నసంతర్పణలో భక్తులు అందరు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కమిటీ భక్తులను ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ



చైర్మన్ దర్పల్లి అశోక్, కాలనీ అధ్యక్షుడు గండు ధనంరెడ్డి, ఆలయ వైస్ చైర్మన్ ఎం.శాంతిప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎం. నాగభూషన్రావు, కోశాధికారి ఆర్.శ్రీమన్నారాయణ, జాయింట్ సెక్రెటరీ తులసీ క్రిష్ణమూర్తి, సభ్యులు మారోజు శ్రీనివాస్ రావు, కనకారావు, భోగేశ్వర్రావు, సుబ్బారావు, టి.శ్రీనివాసరావు, ఎం.సుధాకర వారి,ఎం. నరేశ్, నప్పిడి గోవర్ధన్ రెడ్డి, కిరణ్ యాదవ్, సురేంద్రరాజులతో పాటు కాలనీ వాసులు, మహిళామండలి సభ్యులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వెనుకలో గుర్తుతెలియని శవం

జవహర్ నగర్,మార్చి,27 ( భారత్ శక్తి ) సుమారు ఉదయము, 10.00 గంటల సమయంలో చిన్నాపురం కు చెందిన స్థానికులు స్థానిక ఏరియా పెట్రోల్ కార్ కి ఫోన్ చేసి చెన్నాపురం వద్ద గల గ్రేవ్ యార్డ్ లో ఒక మగ మనిషి సుమారు 50 నుంచి 55 సంవత్సరాల గల వ్యక్తి గ్రేవ్ యార్డ్ లోపల పడి ఉన్నాడని ఎటు కదలలేని స్థితిలో ఉన్నాడని అతనికి తెల్ల గడ్డం మాచిపోయి న జుట్టు ,మాసిపోయిన బట్టలు తో ఉన్నాడని వైట్ కలర్ షర్ట్ , బ్లూ కలర్ ప్యాంటు వేసుకుని ఉన్నాడు అని తెలుపగా వెంటనే అక్కడికి ఏరియా పెట్రోల్ కార్ అక్కడికి వెళ్లి 108 అంబులెన్స్ పిలవగా వారు వచ్చి చెక్ చేయగా అట్టి వ్యక్తి చనిపోయినట్లు తెలిపినారు. చుట్టుపక్కల విచారించగా చనిపోయిన వ్యక్తి గత కొంతకాలంగా చెన్నాపురం ప్రాంతంలో భిక్షాటన చేసుకుంటూ రోడ్డు పక్కనే పడుకుంటున్నాడని తెలిపినారు. కావున మృతదేహంను గాంధీ హాస్పిటల్కు పంపించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయబడుతుంది.






## భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణోత్సవం

* పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

బడంగ్‌పేట, మార్చి 27 (భారత శక్తి) : మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బాలాపూర్, బడంగ్‌పేట, నాదర్‌గుల్ డివిజన్లలో శ్రీ సీతారామ చంద్రస్వామి కల్యాణ మహోత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. దేవతల గుట్ట హనుమాన్ దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ





కార్యక్రమంలో పాల్గొన్న వారు:

* ప్రజాప్రతినిధులు: మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి.
* కాంగ్రెస్ నాయకులు: రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిగిరింత దయాసాగర్ రెడ్డి, నాయకులు బాలింగని జంగయ్య, నిరుడు శ్రీరాములు, తుళ్ళ నరహరి గౌడ్.

ఇతర ముఖ్యులు: టేకుల సుధాకర్ రెడ్డి, టేకుల శశిధర్ రెడ్డి, ఉమేష్, భాస్కర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.